The Orissa Engineers also agreed that a sluice may be provided on the left flood bank at a Place to be indicated by them and of the size to be indicated by them for any future irrigation to be proposed in their territory and the cost of the sluice would be borne by them. If and when, in future irrigation is decided in Orissa State the cost of the proposed anicut will be borne on ayacut basis.

The Neeradi irrigation proposes to provide on the Andhra side for first crop only. It was agreed that the existing irrigation interests both under Orissa and Andhra Pradesh area in the Vamsadhara river basin will be a first charge on the waters. It was also agreed that the water requirement of the Neeradi project will be met out of what was agreed to under Gotta reservoir scheme previously. Orissa Engineers has no objection to the Neeradi Project subject to the above.

The Andhra Engineers stated that there is no proposal for additional irrigation beyond what is now proposed for under the Neeradi barrage and Gotta reservoir. The Andhra Engineers therefore had no objection to the utilsation by Orissa State of the balance of waters nnder Vamsadhara subject to the protection of the existing irrigation interest in Andhra area which

is roughly estimated at 10 Tmc ft. The Orissa Engineers raquested Andhra Engineers to send the working tables for the Neeradi Barrage and Gotta reservoir so that they may examine them and give their requirements for abstraction of water from Vamsadhara river and thereafter the two Chief Engineer will meet and provide the necessary bais for final allocation of waters in Vamsadhara basin.

Sd/-L. Venkatakrishnan, 4-9-62.

Sd. M. C. Pani, 4-9-62 Sd/-A. R. Venkataraman, 4-9-62.

MINUTES OF THE DISCUSSIONS AT BHUBANESWAR ON 30th September, 1962, between Sri M. C. Pani. Additional Chief Engineer Irrigation, Government of Orissa; and Sri L. Venkatakrishna, Irrigation Adviser & Consulting Engineeer to Government Andhra Pradesh and Addi, Secretary to Government, P. W. D., Andhra Pradesh; Hyderabad.

From the date available it has been estimated that the yield of Vamsadhara River at Gotta Reservoir is 115.00 RMC. The requirements of Andhra Pradesh for Gotta Irrigation project and Neradi anicut is 47.4 TMC. The total quantity of water for the existing irrigation in Andhra Pradesh is about 7 TMC. So the total requirements of water of Andhra Pradesh for the existing irrigation and Projects which are now being taken up is 54.5 TMC. The requirements of water for the projects in Orissa State has been roughly estimated to be 55 TMC.

Thus the yield of Vamsadhara Basin is just sufficient to meet the requirements of both the States. The water of Vamsadhara Basin may consequently be utilised by both Andhra Pradesh and Orissa States on a fifty-fifty basis.

It is agreed that the Projects in Andhra Pradesh can be taken up inmediatly on this basis.

Sd/-	Sd/-
N. C. Pani, 30-9-62	L. Venkatakrishna 30-9-64.
Additional Chief Engineer,	Irrigation Adviser & Consulting
Irrigation, Government of	Engineer & Additional Secretary,
Orissa, Bhubaneswar.	P. W. D. Andhra Pradesh, Hyd.

శ్రీ పి. గున్నయ్య: అధ్యక్షా. ఇదివరలో పూజ్యులైన ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు గొట్టదగ్గర రిజర్వాయర్ లేదు: రెగ్యులేటర్ కడతామని మా జిల్లా పర్యటనలో చెప్పారు. అది నిజమా ? లేక రిజర్వాయర్ యే కడతారా ?

Sri A. C. Subba Reddy : Finally, the site is selected at Gotta.

శ్రీ పి. గున్నయ్య: ఈ సంవత్సరం ఏప్రియల్, మే నెలలలో పూజ్యులైన ముఖ్యమంత్రిగారి ద్వారా ఫౌండేషన్ వేస్తారా ? అనికూడ అడిగాము. ముఖ్యమంత్రిగారు అప్పుడు ఒప్పుకొన్నారు. పూజ్యులైన సుబ్బారెడ్డిగారు మా జిల్లా ప్రజలయందు మా యందు దయయుంచి ఫౌండేషన్ ఏప్రియల్ నెలలోనో, మే నెలలోనో సంజీవరెడ్డిగారిద్వారా వేయించటానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : వేయటానికి వీలు లేదు.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) : గొట్టదగ్గర కట్టేది రెగ్యులేటరా, రిజర్వాయరా అన్నది వారు స్పష్టంగా చెబుతారా ? దానిక్రింద ఆయకట్టు ఎంత ?

Sri A. C. Subba Reddy : Finally the site is selected at Gotta.

శ్రీ కె. గోవిందరావు : అది కడితే దానిక్రింద ఎంత ఆయకట్టు సాగవుతుంది ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : This is a big question. ఆయకట్టు పర్టిక్యులర్స్ లేవండి.

శ్రీ పి. గున్నయ్య: అధ్యక్షా, గొట్టదగ్గర రెగ్యులేటర్ కడితే రెండున్నర లక్షల ఎకరాలు అదనంగా ఆయకట్టులో కలుస్తుంది. పైగా దానివల్ల నా ఏరియాలో 60 గ్రామాలు మునగవు, 25 వేల ఎకరాల భూమి పోదు. ఈ 25 వేల ఎకరాల భూమికి, 60 గ్రామాదులకు నష్టపరిహారంక్రింద 6 కోట్ల రు. ఇవ్వవలసి వస్తుందని అప్పుడు పూజ్యులైన వెంకటకృష్ణయ్యగారు చెప్పారు. ఈ రెగ్యులేటర్ కడితే ఆ 6 కోట్లు మిగులుతాయి. రెండున్నర లక్షల ఎకరాలలో రెండు పంటలు పండుతాయి. రెగ్యులేటర్ నిర్మాణం నాలుగైదు కోట్ల రు. లతో అయిపోతుంది. కాబట్టి తప్పకుండా రెగ్యులేటర్ కట్టినా ఏరియాలో 60 గ్రామాల ప్రజలను, 30 వేల ఎకరాల భూమిని రక్షించే ఏర్పాటు చేసే బాధ్యత యీ ప్రభుత్వంపై ఉన్నది కాబట్టి తప్పకుండా అలా చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : బాధ్యత ప్రభుత్వానిదేకాని-దీనివల్ల జాస్తి మందికి ఎంత లాభం వస్తుందో అది చూసుకొని కడతారుకాని, ఒక్క గున్నయ్య గారి కాన్‌స్టిట్యుయన్సీకే లాభం వచ్చేటట్టు కట్టటానికి వీలులేదు.

శ్రీ కె. గోవిందరావు : రెగ్యులేటర్ కడితే రెండున్నర లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందని గున్నయ్యగారు అంటున్నారు. అంత వస్తుందేమో చెప్పగలరా ?

Sri A. C. Subba Reddy: I said I have no idea.

శ్రీ కె. గోవిందరావు : రెగ్యులేటర్ కడితే రెండున్నర లక్షల ఎకరాలు కాకపోతే, ఎన్ని ఎకరాలు అదనంగా సాగులోకి వస్తుందో అంచనాగా చెప్పండి. లక్ష ఎకరాలు వస్తుందా ? లేక, 50 వేల ఎకరాలు వస్తుందా ? అంచనాగా చెప్పండి.

Sri A. C. Subba Reddy: I must be definite. I cannot give an answer like that.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : గొట్టదగ్గర రిజర్వాయర్, మధునాపురం దగ్గర చిన్న బేరేజీ అని నిర్ణయించుకొన్నప్పుడు-ఎత్తు అరంగుళాలు తగ్గించినట్లయితే సబ్‌మర్షన్‌లో పెద్ద నష్టం లేకుండా ఉంటుందని, రిజర్వాయర్‌లో నీరు ఎల్లకాలం ఉంటుందని ఇదివరకు ఒక స్కీము ఆలోచించటం జరిగింది. అది ఏ స్టేజ్‌లో ఉందో చెప్పగలరా ? 25 వేల ఎకరాలు సబ్‌మర్షన్ అవుతుంది. అది తప్పించడం ఎలా అన్న సమస్య వచ్చినపుడు ఇంజనీర్స్ ఆలోచించి కొద్ది ఎత్తు తగ్గించినట్లయితే 10 వేల ఎకరాల వరకు రక్షించటానికి వీలవుతుందని, తోటలు నష్టపడకుండ ఉంటాయని, క్రిందివారికికూడ నీరు ఇవ్వటానికి వీలవుతుందని, అందుచేత ఇక్కడ బేరేజ్, అక్కడ డామ్ కట్టాలని నిర్ణయించుకొన్నారు. అది ఏ స్థితిలో ఉన్నది ?

Sri A. C. Subba Reddy: The compromise I have placed on the Table of the House. According to the latest scheme, the submersion in Orissa is about 350 acres. The water level at Gotta is fixed at 157 R. L. The compromise is that we have to lay a bund so that much land would not be submerged. 350 ఎకరాల తోపీ సబ్‌మర్జ్ అయ్యేట్లు ఒరిస్సాకు మనకు ఎగ్రిమెంటు కుదిరింది. దాని ప్రకారం మనం పి. డబ్ల్యు. పి. సి. వ యీ స్కీము తయారుచేసి పంపించటం జరిగింది.

శ్రీ ఎల్. లక్ష్మణ దాస్ (పాతపట్నం) : వంశధార స్కీము విషయంలో శ్రీకాకుళం జిల్లాలో ఉన్న శాసన సభ్యులు పార్లమెంటు మెంబర్సు అందరము

కలిపి, 15, 20 కోట్ల రూపాయలు యిప్పుడు ఖర్చు పెట్టడం సాధ్యం కాదు. వెంటనే దీని results రావు కాబట్టి ఒక బరాజ్ కట్టవలసిందని ఆ బరాజ్ వల్ల 2½ లక్షల ఎకరాలు మొదటి పంట సక్రమంగా పండుతుందని represent చేసినప్పుడు సంజీవ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా మా జిల్లాలో పర్యటన చేసినప్పుడు ఆ కార్యక్రమం ఈ సంవత్సరమే ఆరంభిస్తాము అన్నారు. అందుచేత ఆ విషయంలో పునః పరిశీలన చేసి ప్రభుత్వం ఏదైనా ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బా రెడ్డి : నేరడి దగ్గర barrage కొరకు యిప్పటికి కొన్ని శావులు త్రవ్వడం అయింది ఈ సంవత్సరం కూడ ఆ బావులు continue చేయమని order వేశాము. నేరేడు దగ్గర బరాజ్ కడతారు దాని ద్వారా కొంతవరకు లాభం అవుతుంది.

శ్రీ ఎల్. లక్ష్మణ దాస్ : నేరడి దగ్గర barrage ప్రారంభం అయి జరుగుతూనే ఉన్నది. గొట్ట దగ్గర కూడ యింకో barrage కట్టినట్లయితే 2½ లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందని మొదటి పంటకు ఏమి అభ్యంతరం ఉండదని చీఫ్ ఇంజనీర్ గారు శాసన సభ్యుల పార్లమెంటు సభ్యుల ఎదుట జిల్లాలో చెప్పారు. దాని ప్రకారం ఖర్చు పెట్టుకోడానికి అవకాశాలు లేవు. 15, 20 కోట్ల రూపాయలు ప్రస్తుతం లేవు కాబట్టి బారేజి కడితే వెంటనే రెండు మూడు ఏండ్లలోనే దాని ఫలితాలు రావడానికి అవకాశం ఉంటుందని నిర్ణయం చేసి ముఖ్య మంత్రిగారు అక్కడ హామీ యిచ్చారు కాబట్టి ఆ హామీ ప్రకారం ఈ సంవత్సరమే ఆ కార్యక్రమం ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బా రెడ్డి: ముఖ్య మంత్రిగారు ఏమి హామీ యిచ్చారో నాకు తెలియదు. ఇక్కడ records లో లేవు. చీఫ్ ఇంజనీర్ గారు జిల్లాలో చెప్పారు అంటారు అది కూడ records లో లేదు. ప్రస్తుతం నేరడి దగ్గర barrage ఉన్నది. దానిని fulfil చేస్తున్నాము. గొట్ట దగ్గర బరాజ్ ఒక reservoir కట్టాలనా లేదా అనేది యిప్పుడు కాదు. తరువాత ఆలోచించుకోవచ్చు.

శ్రీ కె. గోవిందరావు : ఇప్పుడు ఈ ప్రాజెక్టు వల్ల ఏ ఏ తాలూకాలు benefit అవుతాయో చెప్పగలరా ?

Sri A. C. Subba Reddy : "I said I have no idea. How-many acres" అంటే ఏమిటి ? తాలూకాలు అంటే ఏమి ?

శ్రీ కె. గోవిందరావు: Acreage కాదు ఏఏ తాలూకాలకు benefit వస్తుంది ? టెక్కలి తాలూకాకు ఏమైనా benefit వస్తుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: శ్రీకాకుళం అని చెబుతానే గాని తాలూకాలు నాకు తెలియవు.

శ్రీ పి. గున్నయ్య: నేరడి బారేజ్ విషయంలో పూజ్యులు మంత్రిగారు చెప్పారు. నేరడి బరాజ్ రు. 10 లక్షలు, 20 లక్షలు ఖర్చు అయినమాట వాస్తవమే. ఈమధ్య భారత ప్రభుత్వం వారి sanction లేక ఈ ప్రభుత్వం డబ్బు యివ్వలేదని చెప్పి ఆపేసినట్లు నాకు 5, 6 ఉత్తరాలు వచ్చాయి. ఆ విషయం పూజ్యులు ముఖ్య మంత్రి గారికి చెప్పాను. ఫైనాన్సు మినిస్టర్ గారికి చెప్పాను. అది భారత ప్రభుత్వం వల్ల sanction చేయించి, కోటి రూపాయిల లోపలే, 20, 25 లక్షల రూపాయలు ఈ సంవత్సరమే యిచ్చి ఆ పనిని నడిపించి, 50, 60 వేల ఎకరాల భూమికి నీరు యిప్పించే ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: నేరడి దగ్గర barrage కట్టడానికి ఏర్పాటు చేస్తున్నాము అని చెప్పాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల): ఈ scheme వల్ల ఏ ఏ గ్రామాలకు benefit వస్తుంది. ఏ గ్రామాలలో existing cultivation ఎంత? Fresh cultivation ఎంత? ఈ సెషన్ అయ్యే లోపల ఒక statement మాకు supply చేయగలరా? Table పై పెట్టగలరా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: త్వరగా supply చేయడానికి ప్రయత్నం చేస్తాను. సెషన్ అయ్యే లోపల చేయగలనో చేయలేనో చెప్పలేను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: చీఫ్ ఇంజనీరుగారు, Advisoary Board ఆ area అంతా చూసినప్పుడు వారితోపాటు మేము కూడ చూడడం తటస్థించింది. మంత్రిగారు ఒరిస్సాలో 350 ఏకరాలు submersion సంగతి చెబుతున్నారు ఒరిస్సా submersion సంగతి కాకుండా ఆంధ్ర ప్రదేశ్‌లో మంచి garden areas అన్నిటికి submersion వస్తుంది. దానిని avoid చేయాలని compromise formula ఒకటి ఆలోచించారు. నేరడి దగ్గర ఒక బారేజి, గొట్ట దగ్గర బారేజి కట్టేటట్లయితే మధునాపురం avoid చేసినా; అక్కడ ఊరికే ఆనకట్ట వలె చేసినా water reserve చేసుకోడానికి వీలు అవుతుంది. ఆ విధంగా six inches, four inches తగ్గించాలని ఆలోచించారు. అది ఏ స్థితిలో ఉన్నది details లేవు అంటున్నారు. వెంకటకృష్ణయ్యగారు మొత్తం details report ద్వారా వ్రాశారు. కమిటీ ద్వారా మాకు కూడ చూపించారు. గవర్నమెంటులో విధిగా ఉంటుంది. అది చూపి జవాబు చెప్పాలని కోరుతున్నాను. అట్లాంటిది ఉందా లేదా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : అటువంటివన్నీ నా information లో లేవు.

శ్రీ పి. గున్నయ్య : నేరడి దగ్గర విషయంలో భారత ప్రభుత్వం వారి sanction చేయిస్తారా అని అడిగినాను. పని చేస్తున్నామని మంత్రిగారు చెబుతున్నారు. అది సరైన సమాధానం కాదని నేను ప్రార్థిస్తున్నాను. బారాజ్ విషయంలో భారత ప్రభుత్వం వారి sanction వచ్చేటట్లు చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : మొదలుపెట్టి పని చేస్తుంటే తప్పకుండా వచ్చేటట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది.

శ్రీ కె. గోవిందరావు : వంశధార ప్రాజెక్టు చాలముఖ్యమైనది. శ్రీకాకుళం జిల్లా అంతటికి మొట్టమొదట మధునాపురం దగ్గర కడతాము 3 లక్షల ఎకరాలో ఎంతో అనుకొని పంచపాండవులు మంచం కోళ్ళమాదిరిగా చివరకు ఎన్నివేల ఎకరాలకు తగ్గిందో తెలియడంలేదు. ఇప్పుడు కడుతున్నటువంటి reservoir ఏఏ తాలూకాలకు ఉపయోగపడుతుందో స్పష్టమైన భోగట్టా తెప్పించడం పెద్దకష్టం అనుకోవడం లేదు. కాబట్టి Session అయ్యేలోపల అది చెప్పించేందుకు ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : చెప్పాను. తప్పకుండా పెట్టడానికి ప్రయత్నం చేస్తాను. సెషన్ అయ్యేలోపలనే అంటే సందేహం వస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Session అయిన తరువాత post లో అందరికి పంపిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : Table మీద పెడతాను. వచ్చేదఫా చూచుకోవచ్చు.

GOTTA RESERVOIR SCHEME

1186—

* 162 (2827) Q.— *Sri T. Papa Rao* (*Put by Sri Vavilala Gopalakrishnayya*) : Will the hon. Minister for Public Works be pleased to state :

(a) whether the Government propose to take up the work of Gottari Reservoir Scheme together with Neradi Barrage Scheme in Srikakulam District; and

(b) if so, when the said work will be taken up ?

Sri A. C. Subba Reddy : (a) There is no scheme by name Gottari Reservoir but there is a scheme of Gotta Reservoir which is contemplated to be the second phase of Vamsadhara Project with the Neradi Barrage Scheme as the first phase.

(b) The comments of the Central Water and Power Commission on the Project report are under the scrutiny of the Chief Engineer (Minor Irrigation and Cheief Engineer (General) It is too early to say when the said work can be taken up, as the clearance of the Central Water and Power Commission has not yet been received.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : 'మైనర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ గారు దానిని పరిశీలన చేస్తున్నారు' అన్నారు ఇది. చివరకు minor irrigation క్రిందికి వెళ్ళిందా ?

Sri A. C. Subba Reddy : They are both investigating.

REGULATOR AT GOTTA

1187—

* 3049 Q.—*Sri R. Satyanarayana (Tekkali) :* Will the hon. Minister for Public Works be pleased to state ·

(a) whether there is any proposal to construct a regulator at Gotta for Vamsadhara river ;

(b) if so, whether the work will be taken up in the year 1964-65 ; and

(c) what is the estimated amount ?

Sri A. C. Subba Reddy :

(a) Yes, Sir.

(b) The technical clearance for the Vamsadhara Project which includes the Neradi Barrage and Gotta Reservoir is still under correspondenee with the Central Water and Power Commission. Work on Gotta Reservoir will be taken up only after

the clearance from the Central Water and Power Commission, is received.

(c) The estimated cost of the Gotta Reservoir Scheme is Rs. 12.06 crores and Neradi Barrage Scheme Rs. 1.76 crores.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: 'ఈ సంవత్సరం ఒకలక్ష రూపాయల ఖర్చుపెడుతున్నాము' అన్నారు. 12 కోట్ల రూపాయలది ఎన్నాళ్ళకు అవుతుంది?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: ఇప్పుడు answer లో చదివాను. This will be taken up. But the estimated cost of Reservoir is ...... Unless we get sanction from C. W. P. C.. we are not taking it up. But Neradi Barrage, we are taking up. It costs nearly 1.79 crores of rupees. We will do it by the end of the Fourth Plan.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: దానికి యిబ్బంది ఏమిటి? ఒరిస్సా గవర్నమెంటు అడ్డం రావడమా? C. W. P. C. వారు అంటున్నారు. ఇబ్బంది ఏమిటి? ఒరిస్సాకు మనకు agreement అయిపోయింది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: ఒరిస్సాకు మనకు agreement అయిపోయింది. ఇంతకు ముందు agreement కాకనే యింత అవస్థ వచ్చింది. లేకపోతే C. P. W. C. ఎప్పుడో sanction చేయవలసిందే. ఒరిస్సా గవర్నమెంటుకు మనకు ఉండే భేదాలవల్ల యింత ఆలస్యం అయింది. C. P. W. C. where is the funds అంటున్నారు. Fourth plan లో అయినా where is the funds for the medium irrigation with regard to Provincial Government అని question వేస్తున్నారు. ముందు funds satisfy చేయాలి. ఎంత డబ్బు fourth plan లో ఖర్చు పెట్టగలం? Fourth plan లో schemes అన్నీ 4th plan లోనే complete చేయాలి. Don't make them spillover schemes to the 5th plan అని వాళ్ళు ఆదేశిస్తున్నారు. దానిని గురించి తర్జన భర్జన జరుగుతున్నది.

శ్రీ జి. బాపనయ్య (నిడుమోలు): Barrages రెండు, మూడు కడతారు అంటున్నారు. దానికి ఈ reservoir కు సంబంధం ఏమిటి? ఈ barrages తోనే ముగించి ఊరుకుంటారా? యిదమిద్ధంగా చెప్పగలరా?

Sri A. C. Subba Reddy: There are two phases, first phase is barrage, second phase is reservoir. First stage ముందర ఎత్తుకుంటున్నాము.

శ్రీ కె. గోవిందరావు ; First phase పూర్తి అయిన తరువాత reservoir తప్పని సరిగా ఉంటుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఉండవలె. జిల్లా improve చేసుకోవా లంటే reservoir తప్పకుండా ఉండితీరాలి.

శ్రీ కె. గోవిందరావు : జిల్లా అభివృద్ధి కావడానికి reservoir ఉండాలి అనుకోండి కాని చేయాలనే నిశ్చయానికి ప్రభుత్వం వచ్చిందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : చేయవలెనని అనుకోకపోతే ఈ స్కీముకు యింత డబ్బు waste చేసి estimates తయారు చేయము.

Electricity Board

1188—

* 224-A (3507) Q.—*Sri P. Koteswara Rao [Put by Sri V. Sri Krishna (Mangalagiri)]* : Will the hon. Minister for Public Works be pleased to state :

(a) the No. of members of the Electricity Board;

(b) the particulars of the representation given to each cotegory;

(c) whether any proposal is under consideration of the Government to give the representation to any other category;

(d) whether there is any full time Chairman for it ;

(e) if not, the reasons therefor ; and

(f) the function of the Chairman ?

Sri A. C. Subba Reddy :

(a) 7 (Seven)

(b) Category. Represented by

Experience of Administration; 1) Sri J. V. Narsing-Rao, Chairman.

2) Secretary to Government, Public Works Department.

Experience in Electrical Engineering	3) Chief Engineer for Electricity(Projects and Board)
	4) Chief Engineer for Electricity (Board)
Experience in Financial & Accounting matters	5) Secretary, Finance

A part from these members who fulfil qualifications laid down under section 5 (4) of the Electricity Supply Act 1948 (which are required for three Members only), there are two other Members on the Board, one Non-Official Sri T. N. Viswanatha Reddy and one Official Member, *viz.*, Chief Engineer (Civil) thus making Seven Members in all.

c) No, Sir.

d) A whole time Chairman has since been appointed to the State Electricity Board.

e) Does not arise;

f) The answer to this clause is placed on the Table of the House.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE.

(f) The functions of the Chairman, State Electricity Board are :

1) To properly carry out the directions and decisions of the Board ;

2) To function as a Liason between the Government and the Board ;

3) To bring to the notice of the Government matters of policy as well as any difference of opinion. in such matters arising between him and the other Members of the Board and to place the directions received from the Government for consideration and action by the Board ;

4) To exercise these powers regarding meetings and affairs of the Board or the Consultative Council ;

(i) To fix the period of notice of any particular meeting of the Council and also fix date, time and place for meeting of Board and Council.

(ii) To bring up any new matter which in his opinion is urgent before any meeting of the Council with or without giving notice and decide what shall be discussed based on public interests involved ;

(iii) To approve the agenda for Meeting of the Board as also of the Council ·

(iv) To decide any point of order in the meeting of the Council ;

(v) To exercise casting Vote in the event of equality of Votes ;

(vi) To invite any Officer of the Board, not being a Member thereof to attend any Meeting of the Council, such Officer not being entitled to Vote ;

5) To distribute the duties and functions between Members, Secretaries and other Officers of the Board and matters pertaining to the disposal of the case work in the Secretariat of the Board on such subjects as are not to be included in the regular Agenda of the Board's meeting ;

6) To exercise any of the powers of the Board in an emergency and place the matter before the Board for ratification ;

7) (i) To be the controlling Officer in respect of travelling Allowance and Medical Bills of Members of the Board including himself ; and

(ii) To sanction the T. A. for tours of the Board's Secretariat staff in connection with the work of the Board ;

(iii) To allow the officers of the Board to undertake journeys for the performance of the duties of the Board outside the jurisdiction of the Board and also to make arrangements for carrying out the functions and duties of such officers in their absence ;

(iv) To receive intimation from Chief Engineer for Electricity (Board) of availing of casual leave and to sanction Casual Leave and Earned Leave to the Secretary ;

8) To accord initial sanction of temporary staff proposed by the Chief Engineer, where the estimated cost does not exceed Rs. 10,000/- per annum recurring and to sanction the proposals of the Chief Engineer for continuance of temporary staff where the recurring expenditure involved is Rs. 3,000/- per annum or more upto Rs. 10,000/- beyond which proposals should go before the Board.

i) To approve the proposals involving sanction of leave, transfer and posting of the Officers of the rank of superintending Engineer and above, pending ratification by the Board, and to order completion of probation of Officers corresponding to Gazetted Officers.

ii) To make appointments of the posts of Superintendents, Upper Division Clerks, Lower Division Clerks and Typists (including Steno Typists) in the Board's Secretariat pending a decision by the Board on the policy to be pursued in regard to the recruitment of staff to the Board's Secretariat.

9) (i) To sanction schemes for extension of supply of Electricity each costing above Rs. one lakh and

not exceeding Rs. two lakhs provided there is provision in the Budget.

(ii) To approve proposals for placing orders on single tender system, if the cost involved does not exceed Rs. two lakhs in each case.

(iii) To issue orders in respect of proposals for renting of buildings exceeding Rs. 200/- per mensum in the case of each building.

(iv) To sanction proposals regarding Electrical installation and provision of fans, if the cost does not exceed Rs. 5,000/- in each case.

(v) To purchase furniture, bicycles, Typewriters and other items of Stationery and to sanction permanent advance for contingencies required for the Board's Secretariat and to purchase the above mentionep items and equipment required for Officers under the Board other than Board's Secretariat upto Rs. 5,000/- in each case ; and

10) (i) To sanction rough estimates of compensation payable for acquired Electrical undertakings ;

(ii) To sanction generally the final compensation payable for acquired electrical undertakings and to obtain orders of Board in special cases.

శ్రీ జి. మల్లారెడ్డి (సుల్తానాబాద్) : ఈ టి. ఎ. బిల్సుకు సంబంధించి నంతవరకు కంట్రోలింగ్ ఆఫీసర్‌గా చైర్మన్‌గారే వుంటున్నారు. వారి టి ఎ. బిల్సుకు సంబంధించివారే ఆవిధంగా కంట్రోలింగు ఆఫీసరుగా వుండడంమంచిదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : దానికి సంబంధించిన రూల్సు వున్నాయి. రూల్సుకు వ్యతిరేకంగా ఎవరుచేయడానికి వీలులేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇప్పుడువున్న చైర్మన్‌గారికి యిదివరకువున్న అడ్మినిస్ట్రేటివ్ కెపాసిటీ యేమిటీ ?

Sri A. C. Subba Reddy : He is ex-Minister of Electricity, Sir. That is why I cannot expect a better administrator than him.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అంటే మాజీ పబ్లిక్‌వర్క్సు మంత్రులంతా ఎలక్ట్రిసిటీబోర్డు చైర్మన్సు అవుతుంటారా ?

Sri A. C. Subba Reddy : That is not a question to be answered, Sir.

శ్రీ ఎస్. వేమయ్య : ఇప్పుడు Table పై పెట్టినసమాచారంలో బోర్డు లేకపోయినప్పటికి, చైర్మన్‌గారే వుత్తర్వులు pass చేసి రాటిఫై చేయవచ్చునని వున్నది. చైర్మన్‌గారు టూర్‌లో వుంటారు కాబట్టి, ఐ. ఎ. ఎస్. ఆఫీసర్సు సెక్రటరీలుగా వున్నారుకాబట్టివారు వుత్తర్వులు పాస్‌చేసి బోర్డులో రాటిఫైచేయటానికి అవకాశం కల్పిస్తే పని మరింత సౌలభ్యమవుతుంది. అది పరిశీలన చేయిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : టూర్ చేసినా, ఒకటి, రెండు రోజులు మాత్రమే టూర్‌లో వుంటారు, రాటిఫికేషన్ అధికారం చైర్మన్‌గారికేవుంటే బాగుంటుంది.

శ్రీ జి. సి. వెంకన్న : ఈబోర్డు సంవత్సరానికి ఎన్నిసార్లు సమావేశ మవుతుంది, అసలు ఎన్నిసార్లు జరగాలని వున్నది ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఎంతపనివుంటే, దానిప్రకారం అన్నిదఫాలు జరుగుతూ వుంటుంది.

శ్రీ డి. శీతారామయ్య : ఈ బోర్డులో ఒక నానఫిషియల్ మాత్రమే వున్నారన్నారు. పి. విశ్వనాధరెడ్డిగారు. ఇదివరకు పార్లమెంటు బై ఎలక్షన్‌లో ఓడిపోయినవారు ఓడిపోయినవారికి పదవులు కల్పించటానికి యిదొక పద్ధతా ? ఇతర పార్టీలకు సంబంధించిన నానఫిషియల్స్‌నుకూడా యీబోర్డులో వేసుకొనడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఓడిపోయినవారు తెలివితక్కువవాళ్లని అనుకొనడానికి వీల్లేదు. సాధారణంగా ఓడిపోయినవారిలో గెలిచినవారికంటే తెలివితేటలు గలవారు వుండవచ్చును. అక్కడ అనుకూలమైనవారిని వేశాము. ఏపార్టీనుండి అయినా వేయడానికి ఆక్షేపణలేదని మనవి జేస్తున్నాను.

శ్రీ డి. సీతారామయ్య : నా ప్రశ్నకు సమాధానం రాలేదు. తక్కిన నానఫిషియల్ మెంబర్సుయొక్క సంఖ్యను పెంచుతూ యితర పార్టీలకుకూడా ప్రాతినిధ్యం యివ్వడానికి యోచనచేస్తారా ? ఆ ప్రశ్నకు ఆన్సర్ కావాలి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : నానఫిషియల్స్‌ను పెట్టడం అనేది- యిక్కడ కొంత, టెక్నికల్‌గా యింజనీర్సువున్నారు. ఫైనాన్షియల్ ఆఫీసర్స్‌వున్నారు. అందువల్ల, నానఫిషియల్స్‌గా రిటైర్డ్ యింజనీర్స్‌ను తీసుకోడానికి ప్రయత్నంచేయడానికి వీలువుంటుందిగాని, నానఫిషియల్స్ అంటేమన అభిప్రాయంలో వున్నవారిని వేయడానికి వీలులేదు. అందువల్ల ఈ ఆఫీసర్సును వేశాము. దీనిని సరిగా నడపాలనే ఉద్దేశంతో వేశాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇందులో ఒకమాట చెప్పారు. "9 (iii) to issue orders in respect of proposals for renting of buildings exceeding Rs. 200/- per mensem in the case of each building." ఇది not exceeding ? exceeding ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : రెండువందల రూపాయిలు వుండవు. దీనిని ఛీఫ్‌యింజనీయరుగారే చూస్తున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Not exceeding అనేదానికి చెప్పారు: ఇందులో ఒకటిమాత్రం exceeding అన్నారు. "To approve proposals for placing orders on single tender system, if the cost involved does not exceed Rs. two lakhs in each case" అని వున్నది. ఆపైన దీనికికూడా does not exceed అనీ, third clause లో exceeding అని వున్నది. అది అచ్చుపొరబాటా, లేకవారికి సర్వాధికారం యివ్వడమా ; దానిని స్క్రూటినీ చేస్తారా, లేకవారు యిచ్చివేయడానికి అధికారంవున్నదా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : Exceeding, not exceeding రెండులక్షల వరకు అవకాశం దానిలోఉన్నది. ఇప్పుడు ఈరెండువందలు అనేది బోర్డుకుకూడ వస్తుంది. అక్కడ cocerned district officers చూస్తారు రెంటుకు తీసుకున్న, they will come to the Board and Board will ratify.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇక్కడ not exceeding లేదు. వాడుచెప్పింది కరెక్ట్. Exceeding విలువుంది తప్ప not exceeding అనేది ఎందుకులేదిక్కడ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : Exceeding Rs. 200 అయినదగ్గరకు వచ్చి తీరాలి. Others have no right to do it. ఈ exceeding [illegible]

in anticipation చేయడానికి వీలున్నది. And it will be placed before the Board for ratification.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఇందులో in anticipation అనేమీ లేదు. 200 రూపాయలకుపైన ఎంతయినా; అయిదువేల రూపాయల పరకైనా వారే యిచ్చుకోడానికి అధికారం వున్నదని అర్థమవుతున్నది. రూల్సులో ఏమైనా పొరపాటు వున్నదేమో చూస్తారా, లేక సర్వాధికారం యిచ్చారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: వారు pass చేసే ప్రతి ఆర్డరూ in anticipation యే they must go to the Board and get it ratified.

శ్రీ పి. రాజగోపాలనాయుడు: అనధికార సభ్యులుగా రిటైర్డ్ యింజనీర్సును వేస్తే మంచిదని అన్నారు. ఇప్పుడున్నవారు రిటైర్డు యింజనీర్సా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: కాదండి. ఇప్పుడుండే అనధికార సభ్యుల సంఖ్యను జాస్తి చేయమనేదానికి చెప్పిన సమాధానం అది. ఇప్పుడు ఒక అనధికార సభ్యులే వున్నారు. తక్కినవారిలో ముగ్గురు యింజనీర్సు వున్నారు. Another man is Finance Secretary. వీరు వున్నారు. వీరిలో ఎవరినైనా తగ్గించి, యింకా నానఫిషియల్సును వేయాలంటే తప్పకుండా వారు టెక్నికల్‌గా యూజ్‌ఫుల్‌గా వుండాలి.

శ్రీ తెన్నేటి విశ్వనాధం: ఇప్పుడున్నవారిని తగ్గించమనే ప్రయోజనమేమీలేదు. గవర్నమెంటు ఫండ్సు అన్నీ—గవర్నమెంటు వర్కు అన్నీ, ఎలక్ట్రిసిటీ బోర్డుకు ట్రాన్స్‌ఫర్ చేశాము కాబట్టి, మిగిలిన లెజిస్లేచర్ కమిటీలలో అపోజిషన్ పార్టీలకు రిప్రజెంటేషన్ వున్నట్లుగా, యిందులోకూడా అపోజిషన్ పార్టీస్‌కు రిప్రజెంటేషన్ యివ్వాలని చెప్పడమేతప్ప వున్నవారిని తీసివేయమని కాదు. కావాలంటే ఎన్‌లార్జి చేయవచ్చునుగదా!

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: According to the Act ఎన్‌లార్జ్ చేయడానికి వీలులేదు. MLAS. గాని MPS. గాని, జిల్లాపరిషత్తు మెంబర్సుగాని వారి టర్మ్ అయిపోయినతర్వాత ఒక సంవత్సరం తీరిపోయినతర్వాత, వారిని నానఫిషియల్‌గా appoint చేయవచ్చును. అటువంటిరూల్ కూడా వున్నది.

శ్రీ తెన్నేటి విశ్వనాధం: కెపాసిటీ పెట్టి వేయవలసిందే. కాని, పబ్లిక్ ఫండ్సుతో deal చేస్తున్నటువంటిది కాబట్టి, కొంతవరకు అపోజిషన్ పార్టీలకు కూడా రిప్రజెంటేషన్ యిచ్చినట్లయితే యిక్కడ కొంచెం ప్రశ్నలు తగ్గుతాయి. ఎందుకంటే—వారి voice అక్కడ represent అవుతుంది కాబట్టి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: మన ఆఫీసర్స్ అందరికీ చెందినవారు. అయిదుగురు అక్కడ ఉన్నారు. వారు ప్రజలకు ప్రయోజనకరంగా వుండేవిధంగా చేస్తారు.

శ్రీ కె. వూరారెడ్డి (రాజంపేట): చైర్మనుకు జీతం ఎంత?

Sri A. C. Subba Reddy : The Chairman's salary is Rs. 1000/-, Sir.

శ్రీ డి. సీతారామయ్య: 5 మంది వున్నారు. ఆ ఆఫీసరులందరూ మన భావాలు గలవారేనని తెలియజేశారు. మరి, వారు ప్రతిపక్షమును ప్రతిబింబించుట లేదుకదా. అటువంటప్పుడు ప్రతిబంధకంగా వున్న ఆక్టును కూడ సవరించి వారికి స్థానం యివ్వడానికి ఎందుకు యోచన చేయకూడదు?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: స్వపక్షం, ప్రతిపక్షం అని చెప్పడానికి లేదు.

(PAUSE)

Mr. Speaker. (Finding Sri J. Malla Reddy rising in his seat)

You could have got up early and put the question, Mr. Malla Reddy. There is no question of my calling today. Atleast on one day I want to give full freedom to the hon. Members. That is why I was not calling any hon. Member by name. I wanted to give full freedom. I am glad that all of them have been doing very well without any difficulty whatsoever, one after another. I expect them to do like that in future also.

APPOINTMENT OF THE CHAIRMAN TO THE STATE ELECTRICTY BOARD

1189—

* 430 (4697) Q.—*Sri Mohammed Ismail (Put by Sri S. Vemayya)* :—Will the hon. Minister for Public Works be pleased to state :

(a) the rules governing the appointment of the Chairman to the State Electricity Board; and

(b) whether the present Chairman was appointed accordingly ?

Sri A. C. Subba Reddy :-

(a) The appointment of Chairman to the State Electricity Board is governed by the provisions of section 5 (5) of the Electricity Supply Act, 1948.

(b) Yes, Sir.

శ్రీ జి. బాపనయ్య: 1189, 1190 కూడ ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించినవే. రెండూ ఒకసారి ఆన్సరు చేస్తే సరిపోతుందనుకుంటాను.

మిస్టర్ స్పీకర్: నాకు అబ్జక్షనులేదు.

A. P. STATE ELECTRICITY BOARD

1190—

* 1999 Q.-*Sri Pillalamarri Venkateswarlu* (*Put by Sri S. Vemayya*) :-Will the hon. Minister for Public Works be pleased to state :

(a) names of persons who were appointed as members and Chairman of the Andhra Pradesh State Electricity Bord ;

(b) whether any salary or remuneration is paid to the Chairman and if so, how much ; and

(c) the D.A. paid to the members of the Board ?

Sri A. C. Subba Reddy :-

(a) The mames of persons who have been appointed as Chairman and members of Andhra Pradesh State Electricity Board are :

(1)	Sri J. V. Narsing Rao,	Member-Chairman.
(2)	Sri T. N. Viswanatha Reddy	Members.
(3)	The Secretary to Govt.. Public Works Department.	
(4)	The Secretary to Government Finance Department,	
(5)	The Chief Engineer for Electricity (Board)	
(6)	The Chief Engineer (Civil) Electricity Department.	
(7)	The Chief Engineer for Electricity (Projects).	

(b) The Chairman, State Etectricity Board, is paid emoluments at the rate of Rs, 1000/- p.m. without any allowances.

(c) Out of the 7 members of the State Electricity Board, two are non officials. They are:

(1) Sri J. V. Narsing Rao

(2) Sri T. N. Viswanatha Reddy

Sri J. V. Narsing Rao is eligible to draw *daily* allowanee as follows:

(1) Within the State: Rs. 12-50 nP. yer-day.

(2) Outside the State. Rs. 30.00 per day if the journey both ways is by air and Rs. 20 per day in other cases.

Sri. T. N. Viswanatha Reddy is, however, treated as a member of Ist Class Committee and he is eligible to draw daily allowance accordingly.

The drawal of daily allowance by the *official* members is governed by the Andhra Pradesh Travelling Allowance Rules and it shall be at the rates admissible to the officers of the respective grades as laid down in the rules.

శ్రీ జె. మల్లారెడ్డి: బోర్డు చైర్మనుగా చేరేముందు పొలిటికల్ పార్టీ మెంబర్‌షిప్‌కు రాజీనామా పెట్టవలసివుంటుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: రూల్సులో అదేమీలేదు.

AYACUT UNDER APPALARAJUPURAM CHANNEL

1191—

* 30 (1581) Q.—*Sri Tenneti Viswanatham*:- Will the hon. Minister for Public Works be pleased to state:

(a) the extent of the registered ayacut under the channel commonly known as Appalarajupuram taking off the diversion dam on the Boddem in Chodavaram Taluk, Visakhapatnam District;

(b) the number of villages it serves :

(c) whether any money has been spent for the maintenance and repairs of (i) the dam (ii) the channel head and (iii) the channel, between 1949 and 1962 and if so, how much under the various head ; and

(d) the amount of land revenue realised on the ayacut showing the cesses and surcharges separately from the assessment on the land ?

Sri A. C. Subba Reddy :-

(a) 600 acres.

(b) 1. Appalarajapuram. (2) Singavaram.

(c)	i) Dam	Rs.	3,050/-
	ii) Channel head		1,200/-
	iii) Channel		70,020/-

(d) The amount realised by Government by :

i) Wet and Dry Assessment	Rs.	3,834-54 nP.
ii) Cesses and Surcharges		1,917-26 nP.

శ్రీ తెన్నేటి విశ్వనాధం : ఆ ఎస్టేటు తీసుకున్నప్పటినుంచి కూడ కాలవకు రిపేర్సు చేయలేదని యీ ప్రశ్నవేయడం జరిగింది. ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. యిప్పుడైనా ఆపని చేయించుతారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : రిపేర్సు చేశారు. నేను డిటెయిల్స్ యిస్తాను. I don't know. I have put in a question there already. 600 ఎకరాలు ఏమిటి, పన్ను మూడు వేలు ఏమిటి, విచిత్రంగా వుందే. దీనికి ప్రోపర్ అన్సర్ రావలసిందేనని నోట్ వ్రాశాను. ఇంతవరకు రిప్లయిరాలేదు. నేనే query వేశాను. I do not know how this has come in here. దీనిమీద ఫర్దర్ ఇన్ఫరమేషను తెప్పించి టేబిల్ మీద వుంచతాను. ఇక రిపేర్సు గురించి 61లో డైవర్షను డాము కన్స్ట్రక్షనుకు 3 వేల రూపాయలు ఖర్చుచేశాము. 56-57లో స్పెషలు రిపేర్సులు అయకట్టు ఛానలుకు 28 వేల రు. లు ఖర్చుచేశాము. Fixing shutters to the head sluices కు రు. 1200 లు ఖర్చు చేశాము. ఈ మాదిరిగా 61 వరకు చేస్తూనేవున్నాము. ఏదో ఒక ఐటమ్ మీద. అది సద్వినియోగం కాలేదంటే అది వేరేప్రశ్న. ఖర్చుచేస్తూనేవున్నాము. I want to probe into the matter as there is some suspicion for me also.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ; వారు చెప్పినదానికి చాల కృతజ్ఞత. ఆ ఖర్చు కాగితంమీదే వున్నది. ఆగ్రామం నాకాన్‌స్టిట్యూయన్సీలో వున్నది. హెడ్ ఛానలు దగ్గరకు నేను ఎప్పుడూ వెడుతుంటాను. 1200 యిచ్చి హెడ్ స్లూయిసెస్‌కు షట్టర్స్ వేశామన్నారు. కాని ఎప్పుడుకూడ వేయలేదు. ప్రతి సంవత్సరం ఖర్చు చేస్తున్నారు తప్ప పనికావడంలేదు. చివరకు మొన్న అడిగితే కాంట్రాక్టర్సు దొరక లేదని అక్కడ సూపరింటెండింగ్ ఇంజనిరో, ఎవరో చెప్పారు. మంత్రిగారు స్పెషలు ఇంటరెస్ట్ తీసుకుంటారా?

Sri A. C. Subba Reddy : I will look into the matter because I have got my own suspicion in this matter.

శ్రీ జి. సి. వెంకన్న ; ఎంత ఖర్చుచేశారు ? ఎస్టిమేటు ఎంత? వివరాలు తెలుపుతారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఎస్టిమేటు ఎంత, ఖర్చు ఎంత అయింది అనేది చాల పెద్దగావుంది. సెలవివ్వడానికి అభ్యంతరం లేదు.

Total amount spent for channels excluding expenditure on dam channel head is Rs. 70, 020

And channel head fixing of shutters is Rs. 1,200

Construction of diversion dam is Rs. 3,040

MUKTHIPAD ANICUT

1192—

*288 (3915-A) Q.—*Sri Rukma Reddy* (*Kodangal*) :—Will the hon. Minister for Public Works be pleased to state.

(a) are the Government aware that the bund on Mungimala river in Mukthipad. Kodangal taluq. Mahbubnagar District had been wahsed out long back and until now no action has been taken for the construction of the bund except the surveying which is being done every year ; and

(b) if so. the reasons for the delay ?

Sri A. C. Subba Reddy :

(a) & (b) It is presumed that the Member refers to Mukthipad anicut. If so, an estimate for

Rs. 29,300/- was sanctioned by the Superintendenting Engineer, M. I. P. Circle, Hyderabad in October, 1963 for its restoration and also its feeder channel.

శ్రీ దామోదరరెడ్డి (షాద్‌నగర్) : పని ఎప్పుడు ప్రారంభిస్తారు?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ; ఈ సీసనులో కంప్లీషను కూడ చేస్తాము.

SUBSIDY TO GRAPE-VINE GROWERS

1193—

* 3076 Q.—*Sri C. Bali Reddy (Pulivendala)*: Will the hon. Minister for Agriculture be pleased to state :

what is the amount allotted towards subsidy to Grape-vine Growers in House compounds in Hyderabad City during 1963-64?

Sri A. C. Subba Reddy : Rs. 12,000/- has been provided as subsidy to Grape vine growers in House compounds in Hyderabad city in the Budget for 1962-64.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ఎంత మందికి సబ్సిడీ ఇచ్చారు ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: Up to the end of January 1962 రు. 1,76,000లు ఖర్చు చేశారు. రెండు vines కు కలిసి రు 20 లు సబ్సిడీ, The maximum for any individual is Rs. 100/- ఇంత మంది అని ఇక్కడ number లేదు. The usual practice is Rs. 20/- for two vines and the maximum for any individual is Rs. 100/-

శ్రీ సి. బాలిరెడ్డి : vines కు సబ్సిడీ ఇచ్చారు. దాని ఉద్దేశం అధికంగా ఉత్పత్తి చేయాలనేనా ?

Sri A. C. Subba Reddy: Anab-E-Shahi is one of the rarest varieties which gets much price, వీటిని improve చే యా ల ని, encourage చేయాలని ఉద్దేశంతోనే.

శ్రీ సి. బాలిరెడ్డి: ఇతర జిల్లాలలో కూడా ఈ సబ్సిడి ఇస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: Climatic condition లో Hyderabad is the most suitable అనుకుంటున్నారు. జిల్లాలలో బాగా వస్తే ప్రయత్నం చేయడానికి ఆక్షేపణలేదు.

శ్రీ సి. బాలిరెడ్డి: హైదరాబాదులోకంటె ఎక్కువ బాగా పండే జిల్లాలు రాయలసీమలో ఉన్నాయి. అక్కడకూడా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: బాగా పండుతుందని prove అయితే అట్లా ఆఫీసర్లు రికమెండు చేస్తే ఆలోచిస్తాము.

ALLEGATIONS AGAINST THE ENGINEER OF SOIL CONSERVATION DEPT., CHINTAPLLI

1194—

* 3340 Q-*Sri Ch. Mallikharjuna (Yellavaram)* :- Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact that the M.L.A. of Chintapalli Constituency has sent a petition alleging that the Engineer of Soil Conservation Department in Chintapalli area Visakhapatnam District (agency) is indulging in corrupt practices ;

(b) if so, the action taken thereon ; and

(c) if not the reasons therefor ?

The Minister for Agriculture (Sri. A. Balarami Reddy) :-

(a) Yes, Sir;

(b) The matter is under investigation ;

(c) Does not arise.

SOCIAL WELFARE OFFICERS IN THE FACTORIES

1195—

2963 Q.-*Sri P. Satyanarayana (Palavancha)* :-Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(a) the number of factories that have appointed Social Welfare Officers in the State ; and

(b) what are the factories that failed to appoint Social Welfare Officers ?

The Minister for Labour and Transport (Sri B. V. Guru Murthy) :

(a) 78 factories have appointed Labour Welfare Officers.

(b) 1) Ramakrishna Cements Macherla.

2) Amadalavalasa Co-operative Agricultural & Industrial Society, Amadalavalasa.

3) Nava Bharat Enterprises (P) Ltd. Guntur

4) Public Works Department Workshops, Seethanagaram.

5) Chodavaram Co-operative Agricultural and Industrial Ltd. Chodavaram.

6) Andhra Co-operative Spinning Mills Limited Guntakal

7) National Tobacco Co. Guntur.

శ్రీ పి. సత్యనారాయణ : లేబర్ వెల్ఫేరు ఆఫీసర్లను అప్పాయింట్ చేయని ఫాక్టరీలు ఎంతకాలంలోగా అప్పాయింట్ చేస్తాయి ? వారు అప్పాయింట్ చేయడానికి ప్రభుత్వం వారు ఏమి చర్యలు తీసుకుంటారు ?

శ్రీ బి. వి. గురుమూర్తి : 500 పనివారికంటె ఎక్కువ ఉన్న ప్రతి ఫాక్టరీ వారు తప్పనిసరిగా లేబరు వెల్ఫేరు ఆఫీసరును నియమించే obligation ఉంది. దానిని అనుసరించి వారు చేస్తారు. కావలసిన క్వాలిఫికేషన్ వారికి ఉండాలి. Graduate, social services లో డిప్లమా ఉండవలసిన అవసరం ఉంది.

శ్రీ పి. సత్యనారాయణ : మంత్రిగారు చెప్పిన క్వాలిఫికేషన్లు ఉన్న వ్యక్తులు మన రాష్ట్రంలో అందుబాటులో లేరా ?

శ్రీ బి. వి. గురుమూర్తి : ఉన్నారు.

శ్రీ పి. సత్యనారాయణ : ఉన్నప్పుడు ఎందుకు అప్పాయింట్ చేసుకోవడంలేదు, అటువంటివా రున్నారని వారిని అప్పాయింట్ చేసుకోవాలని ప్రభుత్వం మానేజిమెంటుపై వత్తిడి తీసుకురావడం లేదా ?

(శ్రీ) బి. వి. గురుమూర్తి : అదేవిధంగా వత్తిడి తీసుకురావడం జరుగుతోంది సామాన్యంగా కొందరు exemption అడుగుతారు. జనరల్‌గా ఇవ్వడం లేదు. Exceptional circumstances ఉంటే ఇవ్వడం జరుగుతుంది. అయినప్పటికి ఇటువంటి క్వాలిఫికేషన్లు ఉన్నవారినే లేబర్ వెల్ఫేరు ఆఫీసర్లుగా నియమించాలని ప్రభుత్వం మేనేజిమెంట్సుపై వత్తిడి తీసుకు వస్తున్నది.

(శ్రీ) కె. గోవిందరావు : కొన్ని ఫాక్టరీలకు exemption ఇవ్వవలసి వస్తుందని అన్నారు, ఏ ఏ కారణాలవల్ల exemption ఇవ్వాలని ఆలోచన చేయవలసి వస్తుంది ?

(శ్రీ) బి. వి. గురుమూర్తి : Exemptions ఇవ్వాలనేది జనరల్ రూల్ కాదు. సామాన్యంగా అడుగుతారు. మా వద్ద అనుభవం ఉన్నవా రున్నారు. వారికి exemption ఇవ్వాలని అడుగుతారు. జనరల్‌గా ప్రభుత్వం ఇవ్వదు. కొందరిపై ప్రాసిక్యూషన్ చేయడం కూడా జరుగుతుంది. కొందరు writs వగైరాలకు వెళ్ళి stays తెచ్చిన ఉదాహరణ లున్నాయి. ఏడు ఫాక్టరీలు తప్ప అందరు క్వాలిఫికేషన్లు ఉన్న వారినే వెల్ఫేరు ఆఫీసర్లుగా నియమించారు.

(శ్రీ) కె గోవిందరావు : ఏడు ఫాక్టరీలలో stays లేని ఫాక్టరీలు ఎన్ని ? వారు ఏ కారణం చేత వేయడంలేదు ?

(శ్రీ) బి. వి. గురుమూర్తి . రామకృష్ణ సిమెంట్సు మాచెర్ల వారు ఒక క్వాలిఫికేషన్ లేని వారిని నియమించడం జరిగింది. To enable him to be trained కలకత్తాకు పంపుతాము కనుక అంతవరకు exemption ఇవ్వాలని అన్నారు. Chief Inspector of Factories దీనిని examine చేస్తాము. నిజంగా అదే క్వాలిఫికేషన్ అయితే ప్రభుత్వానికి వ్రాస్తాము అన్నారు. ఇంకా వ్రాయలేదు. The prosecution launched against the management of Amadalavalasa Cooperative Agricultural & Industrial Society has been dismissed and that after the receipt of the judgment he would take further action in the matter. అని - Chief Inspector of Factories నుంచి information వచ్చింది. అదేవిధంగా నవభారత్ enterprises వారు కూడా exemption కోరారు. మేము నిరాకరించాము. Regional Inspector of Factories కు penal action తీసుకోవాలని ఉత్తరువులు జారీ చేశాము. Labour Welfare Officer in Public Works Department సీతానగరం - ఇటువంటి క్వాలిఫికేషన్లు ఉన్న వారినే పెట్టవలసిందిగా వారికి వ్రాయడం జరిగింది. వారుకూడా కొందరిని చేసేటట్లు ఆశ ఉంది.

Chodavaram Cooperative Agricultural & Industrial Ltd. Chodavaram, is a seasonal factory. Seasonal factory కనుక మాకు relaxation ఇవ్వాలని కోరారు. అయినా ఇవ్వడానికి వీలులేదు. తొందరగా season start కాగానే వెంబడే వేయాలని అన్నాము.

Prosecution was launched against the management of Andhra Cooperative Spinning Mills. The High Court of Andhra Pradesh allowed the revision petition of the management and quashed the proceedings started by the Judicial I class Magistrate on the ground that the General Manager is a Government servant and permission of Government is necessary to prosecute him. Management of National Tobaco Company, Guntur exemption అడిగారు. దానిని ఇవ్వలేదు. వారు advertise చేసి తొందరలోనే qualified welfare officer ను నియమిస్తామని చెప్పారు.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు (వరంగల్) : అజంజాహి మిల్సులో లేబర్ వెల్ఫేరు ఆఫీసరు ఉన్నాడా? ఉంటే మానేజ్‌మెంటు పెట్టుకున్న లేబర్ ఆఫీసరా, లేక వెల్ఫేరు ఆఫీసరో చెప్పగలుగుతారా?

శ్రీ బి వి గురుమూర్తి : సామాన్యంగా లేబర్ వెల్ఫేరు ఆఫీసర్లను మానేజిమెంట్ వారే పెడతారు; జీతం వారే భరిస్తారు?

శ్రీ పి. రాజగోపాల నాయుడు (తవనంపల్లె) : హెచ్చు స్త్రీ కార్మికులున్న చోట Women Welfare Officers వేయించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ బి. వి. గురుమూర్తి : Women Welfare Officers గురించి ప్రత్యేకంగా ప్రశ్నిస్తే సమాధానం చెబుతాను.

శ్రీ వి. కె. ఆదినారాయణ రెడ్డి (గూటి) : లేబర్ వెల్ఫేరు ఆఫీసర్లు లేబర్ రక్షణ కోసం ఉద్దేశించబడిన వారే అయినా మానేజిమెంట్ pay చేస్తూండడం వలన లేబరుకు వ్యతిరేకంగా పని చేయడం సాంప్రదాయంగా ఉంది. లేబర్ వెల్ఫేరు ఆఫీసర్లు గవర్నమెంటు క్రిందనే ఉండి వారిచేత జీతం ఇప్పించే ఏర్పాటు చేయిస్తే వారు లేబరు తరఫు పని చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ రకమైన ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ బి. వి. గురుమూర్తి : లేబర్ వెల్ఫేరు ఆఫీసర్లను ప్రభుత్వం వారు నియమిస్తే ఆ జీతాలు వారే ఇవ్వవలసి ఉంటుంది, ఖర్చుతో కూడుకున్న కార్యక్రమం.

క్వాలిఫికేషన్లు. డ్యూటీ prescribe చేస్తారు. అజమాయిషీ Chief Inspector of Factories చేస్తూంటాడు. ప్రభుత్వం వారిని నియమించాలనే నిర్ణయానికి రాలేదు.

GRADUATES APPEARED BEFORE EMPLOYMENT EXCHANGES

1196—

* 3300 Q.—*Sri P. Snbbaiah (Put by Sri Vemaya)* :—Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(a) how many under-graduates, graduates and Post-Graduates appeared before Employment Exchanges in the State during October, 1963 to December 1963 ; and

(b) how many were employed ?

Sri B. V. Gurumurthy :

(a)	Under-graduates.	5,518
	Graduates .	1,090
	Post-gruadutes .	197
(b)	Under-Graduates	1,306
	Graduates	421
	Post-graduates	15

SATTENAPALLI JINNING FACTORY NO. 1

1197—

3666 Q.— *Sri Vavilala Gopalakrishnayya* :— Will the hon. Minister for Labour and Transport be pleased to state :

at what stage implementation of the award of Labour Tribunal, Guntur regarding the dispute between the Sattenapalli Town Factory Workers' Union Sattenapalli and the No. 1 Jinning Factory, Sattenapalli stands ?

Sri B. V. Gurumurthy :

The Sattenapalli Jinning Factory No. 1 still remains closed. The question of implementation of the award of the Labour Court Guntur which was based on a Compromise does not therefore, arise.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య : Award ఇస్తే implementation ఎందుకు arise కాదు ?

(శ్రీ) బి. వి. గురుమూర్తి : In terms of a compromise ఒక award ఇవ్వడం జరిగింది. అందులో ఫాక్టరీ మరల తెరచినపుడు వారిలోనికి తీసుకోడానికి preference ఇవ్వాలని ఉంది. ఇంతవరకు ఫాక్టరీ తెరువలేదు. కేవలం ఈ award implement చేయడానికై మానేజిమెంటు ఫాక్టరీ తెరవాలని ఏవిధమైన చర్యలు తీసుకోడానికి ప్రభుత్వానికి వీలులేదు.

(శ్రీ) పి. రాజగోపాల నాయుడు : ఇంతకుముందు ఇవ్వవలసిన వేతనాలు ఏమైనా బాకీ ఉన్నాయా ?

(శ్రీ) బి. వి. గురుమూర్తి : Reternchment Compensation మామూలుగా ఇవ్వవలసి ఉంటుంది. ఇంతవరకు ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ Commission of Labour కు ఇటువంటి Compensation కు prescribed form లో claim చేయవలసిన పద్ధతి ఉంది. అటువంటిది genuine గా వుంటే Commissioner of Labour award మాదిరిగా ఇచ్చి arrears of land revenue మాదిరి వసూలు చేసి వారికి ఇచ్చే procedure ఉంది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య : Award ఇచ్చారు. అమలు చేయలేదు. ఒక పిటిషన్ పెట్టారు. ఫాక్టరీవారు మరొకరికి కంట్రాక్టు ఇచ్చేముందు లేబర్ డిపార్టుమెంటుకు చెప్పాము. అమలు జరుపకుండా ఇప్పుడు arise కాదంటే ఆ establishment ఏమి అవుతుంది ?

(శ్రీ) బి. వి. గురుమూర్తి : బలవంతంగా మానేజిమెంటు తెరవాలనే పద్ధతి లేదు. ప్రభుత్వం ఆవిధంగా వత్తిడి తీసుకురావడానికి లేదు.

OBITUARY
CONDOLENCE RESOLUTION

re: THE DEMISE OF SRI RAO VENKATA KUMAR MAHIPATHI SURYARAO BAHADUR, MAHARAJAH OF PITHAPURAM AND FORMER MEMBER OF THE MADRAS LEGISLATIVE ASSEMBLY

Mr. Speaker : I regret to announce to the House the demise of Sri Rao Venkata Kumar Mahipathi Suryarao Bahadur, former

member of the Madras Legislative Assembly, Maharajah of Pithapuram on 6-3-1964. I request the Leader of the House to move the condolence resolution.

Sri K. Brahmananda Reddy: Sir, I beg to move .

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Rao Venkata Kumar Mahipati Suryarao Bahadur, Maharajah of Pithapuram former member of Madras Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker: Resolution moved.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి: అధ్యక్షా, పిఠాపురం మహారాజాగారు ఆంధ్ర జీవితంలో విశిష్టమైన పాత్రను తీసుకున్నారు. వారు స్త్రీ విద్యకు సంబంధించి, సాంఘిక సంస్కరణ ఉద్యమంలోను, కళాశాల విద్యలోను, అస్పృశ్యతా నిర్మూలన కార్యక్రమం లోను అనేకమైన కార్యక్రమాలను నిర్వహించి మార్గదర్శకులైనారు. వారు 1885 సంవత్సరంలో జన్మించినారు. సుమారు 78 సంవత్సరాల నిండు జీవితాన్ని గడిపి పరమపదించడం జరిగింది. వారు పిఠాపురం కళాశాలను 1950 వరకు కడు సమర్థతతో నిర్వహించారు. ఎంతో ధనాన్ని భూరి విరాళాలను విశేషముగా ఇచ్చారు. ముఖ్యంగా ప్రప్రథమంగా కళాశాలలో స్త్రీలకు ఉచిత విద్య అనేటటువంటి సౌకర్యం ఏర్పరచినది వారే. అప్పట్లో ఆచరణలో లేనటువంటి - లేకపోతే అప్పటి సంఘంలో అభిప్రాయాలకు వ్యతిరేకం అనుకోండి - పురుషుల కళాశాలలో స్త్రీలను చేర్చే కార్య క్రమాన్ని కూడా వారు ప్రప్రథమంగా మొదలుపెట్టడం జరిగింది. వారికి ఆంధ్ర విశ్వ విద్యాలయం D. Litt (Hons) అనేటటువంటి డిగ్రీని యివ్వడం కూడా జరిగింది. వీరిపైన కీర్తిశేషులైన సర్ రఘుపతి వెంకటరత్నం నాయుడుగారి ప్రభావం ఎక్కువగా ఉండేది. అనాథ శరణాలయాలు కూడా చాలా ఏర్పరచినారు. వారు ఔదార్యముతో, మత సామరస్యంతో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో ఎక్కువగా పాల్గొన్నారు. ఇంకొక విషయం ప్రత్యేకంగా చెప్పుకోవలసి ఉన్నది. దేవదాసీలు అనే పద్ధతి యిదివరకు ఉండేదని మనకందరకు తెలుసును. అటువంటి పద్ధతులను నిరసించి వారిలో వివాహాలు [illegible] [illegible]

నారు. చిలకమర్తి లక్ష్మీనరసింహం గారికి ఆర్థిక సహాయం చేసినారు సూర్యరాయ ఆంధ్ర నిఘంటువు అనేటటువంటి 10 సంపుటాలు కలిగిన గ్రంధాన్ని ప్రచురించి విశేషమైన సేవ చేశారు. వారు మన ఆంధ్ర విశ్వవిద్యాలయానికి కొంతకాలం ప్రో ఛాన్సలరుగా ఉండిరి. భూస్వాముల నియోజకవర్గం నుండి మదరాసు లెజిస్లేటివ్ అసెంబ్లీలో సభ్యులుగా ఉండేవారు. దాదాపు ఆ రోజులలోనే అనేక సంస్థలకు సుమారు 25-30 లక్షల పైచిల్లర విరాళాలుగా యివ్వడం ఆంధ్ర జాతికి అందరికి తెలిసినటువంటి విషయమే. మొత్తంమీద ఒక మాట చెప్పాలంటే ఆంధ్ర సంస్కృతికి వారు విశేషమైన సేవ చేశారని చెప్పవలసి ఉన్నది. వారి కుమారులు కొంతకాలం మదరాసు లెజిస్లేటివ్ అసెంబ్లీలో సభ్యులుగా ఉండినారు. వారి సమార్తె మంజులాదేవి గారు కూడా అస్సాం నుంచి లోక్‌సభలో సభ్యురాలుగా ఉండినారు అటువంటి మహనీయులు పరమపదించినపుడు సంతాప సభ జరిగినప్పుడు చాలమంది, సుమారు పదివేల మంది ప్రేక్షకులు రావడం, ఈ పార్టీ ఆ పార్టీ అనే విచక్షణ లేకుండా బ్రహ్మాండమైన సభ జరగడం వారియందు ప్రజలయొక్క ప్రేమాతిశయాలను తెలియపరుస్తున్నది. వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబంవారికి సానుభూతి తెలియపరచాలని తీర్మానాన్ని నేను ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : అధ్యక్షా, పిఠాపురం మహారాజాగారు చనిపోయారని ఆంధ్ర యూనివర్శిటీ సెనేటు మీటింగు జరుగుతున్నప్పుడు వార్త వచ్చింది. సంతాప తీర్మానం చేయడం జరిగింది. మన ఆంధ్ర renaissance లో పునరుజ్జీవనంలో వెంకటరత్నం నాయుడు గారు, వీరేశలింగం గారు ఆ తరానికి చెంది ప్రముఖ పాత్ర వహించినవారు. రాజకీయాలలో రాకపోయినా ఎన్నో రంగాలలో చాలా సేవ చేసిన విషయం ఆంధ్ర ప్రజానీకానికి తెలుసును. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు వారు చేసినటువంటి అనేక కార్యక్రమాలను గూర్చి వివరించారు. దానిలో ప్రధానంగా హరిజనాభ్యుదయం గురించి అస్పృశ్యతా నివారణ కొరకు చాలా కృషి చేశారు. నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు హరిజన హాస్టల్సు, హరిజన విద్యకు సంబంధించినంతవరకు కృషి చేయడంతోపాటు సొంతంగా హరిజనులను దగ్గర చేర్చి కృషి చేశారు. స్త్రీ విద్య గురించి సంస్కృతి గురించి ఎంతో కృషి చేశారు. వారి ప్రభావం మన ఆంధ్ర పునరుజ్జీవన కాలంలో స్పష్టంగానే కనబడుతుంది. ముఖ్యంగా కాకినాడ రాజమండ్రి సంస్కృతిలో నేటివరకు కూడా వారి ప్రముఖ పాత్ర స్పష్టంగా కనబడుతూ ఉంటుంది. అదేరీతిగా ఆంధ్ర విజ్ఞానానికి ఆంధ్ర సారస్వతానికి సేవ

చేశారు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు అనేకమంది కవులకు, విజ్ఞాన వేత్తలకు సహాయం చేయడమే కాకుండా లక్షల కొలది ఆంధ్ర విజ్ఞానానికి ఖర్చు పెట్టడమే కాకుండా ప్రత్యేకంగా సూర్యారాయ ఆంధ్ర నిఘంటువు ఆంధ్ర భాషకు పరిపూర్ణమైన నిఘంటువు చేయించారు. దానికిగాను ఆంధ్ర సాహిత్య పరిషత్తు కాకినాడలో ఈరోజు కూడా ఉంది. దాని ద్వారా చరిత్ర పరిశోధన చేయించడానికి ప్రముఖంగా కృషి చేశారు. ఈ సందర్భంలో వారు 78 సంవత్సరాల నిండు జీవితాన్ని ఖర్చు పెడుతూ సర్వ త్యాగాలు చేసి నిండు జీవితం జీవించిన తరువాత చనిపోవటం - ఒకరకంగా ఆయన జీవితాన్ని ధన్యం చేసుకున్నారనే సంతృప్తి గూడా ఒక ప్రక్కన ఉంది. రెండవ ప్రక్కన వారి కార్యక్రమాలు అసలు ఇంకా పూర్తి కానివి కొన్ని ఉన్నాయి. వారు యావజ్జీవితం కృషి చేసినవి ఉన్నాయి. వాటిని పూర్తి చేయవలసిన బాధ్యత కూడా మనమీద ఉంది. అందులో సూర్యారాయ ఆంధ్ర నిఘంటువు గురించి ఇదివరకు రెండుమూడు సార్లు చెప్పాను. ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత తీసుకొని పూర్తి చేయడానికి నిర్ణయం తీసుకొని వెంటనే కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటికి "వ" వరకు మాత్రమే వచ్చింది. నాలుగు అక్షరాలు రావలసి ఉంది. రెండు సంవత్సరాల క్రితం ఆరు సంపుటాలు వచ్చినవి. ఇంకా మిగత సంపుటాలు రాలేదు. ఇదివరకు వేసినవి కూడా ఎక్కడా దొరకడంలేదు. బైండింగు చేయడానికి డబ్బు లేదు. స్టాకులో ఉన్నాయి ఎంత డబ్బయినా వెచ్చించి ప్రభుత్వం బైండింగు చేయించి ప్రజానీకానికి అందజేయాలని కోరుతున్నాను. మిగిలిన వాల్యూములు వెంటనే తీసుకొనిరావడానికి కృషి చేయాలి. అది మనసీన కర్తవ్యము. వారు ఆరంభించిన స్త్రీ విద్య, హరిజనాభ్యుదయం, అస్పృశ్యతను పోగొట్టడం, సాహిత్య, చరిత్ర పరిశోధన కోసం పెట్టిన సంస్థలు, వాటి నన్నిటిని సక్రమంగా పని చేయించడానికి మన ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. వృద్ధాప్యముతో ఆర్థిక చిక్కులతో బాధపడినట్లు తెలుస్తున్నది. ఇలాంటి వ్యక్తులు తమ వృద్ధాప్యములో ఆర్థిక చిక్కులలో వుంటే ప్రభుత్వము తగిన సహాయము, సహకారము ఇస్తే బాగుంటుంది. మొత్తముమీద ఆంధ్ర పునరుజ్జీవనములో ప్రముఖ పాత్ర వహించిన పిఠాపురము మహారాజావారి మరణానికి మా పార్టీ తరపున సంతాపాన్ని తెల్పుతూ ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ సి. బాలి రెడ్డి: అధ్యక్షా, ఆంధ్ర దేశములో పిఠాపురం మహారాజావారిని గురించి తెలియని రాజకీయ వేత్త వుండరని అనుకుంటాను. వారి ఉదార స్వభావము వంటి సేవా పరాయణత్వము కొనియాడ తగినవి. వారు ఎన్నో కలేజీ

లను, హాస్టల్సును నెలకొల్పిన విషయము అందరికి తెలిసినదే. అటువంటివారు పరమపదించడము చాల విచారకరము. మా పార్టీ తరఫున గాఢ సంతాపాన్ని తెల్పుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను

శ్రీ పి. రాజగోపాల నాయుడు : అధ్యక్షా, పిఠాపురం మహారాజాగారు రాజకీయాలలోకంటె సాంఘిక రంగములో ఎక్కువ విజయమును పొందారని చెప్పవలసి వుంటుంది. రాజకీయ సంస్కరణలు తీసుకొనిరావడముకంటే సాంఘిక సంస్కరణలు తీసుకొని రావడము చాల కష్టమైనదని ఎందుకంటే ఆనాటి సంప్రదాయాలకు విరుద్ధముగా సంఘాన్ని ముందుకు తీసుకొని పోవాలన్నపుడు వచ్చిన వ్యతిరేకతను ఎదుర్కొన వలసిన అవసరము వచ్చింది. అటువంటి ప్రయత్నము ఆయన చేశారు అన్నింటికన్న హెచ్చుగా అస్పృశ్యతా నివారణకు ఆయన చేసినప్రయత్నాలు చాల చోట్ల చెబుతారు, వానినిగురించి అన్నిపత్రికలు ప్రస్తుతించినవి. అటువంటివారు పోవడము ఒక విధముగాలోటు అనిచెబుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం : అధ్యక్షా, పిఠాపురం మహారాజావారి మరణము సందర్భములో తెచ్చిన తీర్మానాన్ని బలపరుస్తూ 2,3 వాక్యాలు చెబుతాను. ఆంధ్రదేశ పునరుద్ధరణ సమయములో, పునరభ్యుదయము యత్నములో పిఠాపురం మహారాజావారు చేసినసేవ అమోఘమని యావన్మంది అంగీకరించినదే. అదే ముఖ్యమంత్రిగారు చెప్పారు. దేశములో మతసంస్కరణలు తీసుకొని రావడానికి Hinduism పునరుద్ధరణ చేద్దామనే ఉద్దేశముతో బెంగాలులో ఆరంభమైన బ్రహ్మోయిజంకు ఆయన ఆంధ్రదేశములో ముఖ్యసేవకునిగా, ప్రచారకునిగావుండి సేవచేశారు. కందుకూరి వీరేశలింగం పంతులుగారు రఘుపతి వెంకటరత్నం నాయుడుగారు theoritical గా ఏదయితే చెప్పేవారో దానిని ఆచరణలో పెట్టడానికి ఈయన సహాయభూతులుగా వుండేవారు. వారు ఆత్మ అయితే, ఈయన శరీరభూతుడుగా వుంటూవుండి ఆంధ్రదేశములో బ్రహ్మాండమైన సాంస్కృతిక, వైజ్ఞానిక విప్లవాన్ని తెచ్చినవారిలో చాల ముఖ్యులు. వివిధరంగాలలో ఆయనచేసిన సేవగురించి ముఖ్యమంత్రిగారు, సుందరయ్యగారు చెప్పారు. ఈ రోజున గోదావరిజిల్లాలో ఎక్కడకుపోయినా ఆయన ముద్రలేని సంస్థ ఏదీకూడ కన్పించదు. ఆయన జమీందారీ కుటుంబములో వుండడము వల్ల, జమిందారీపద్ధతికి లోనుఅవడమువల్ల కొంతవరకు ప్రజారంగానికి వ్యతిరేక

ముగా వున్నట్లు అభిప్రాయము వుండవచ్చును. నూతనమైన భావాలువచ్చిన ఈ కాలములో అదికాని తప్పించినట్లయితే ఆంధ్రులలో ఉత్కృష్టమైన ఆంధ్రుడు పిఠాపురం మహారాజావారే అని చెప్పవలసివుంటుంది. ఆయన స్థాపించిన అనాథశరణాలయములో మెడికల్ కాలేజని ఏర్పాటుచేశారు. వితంతువుల ఉద్ధరణకొరకు చేసిన ప్రయత్నములు follow up కాకుండా ఇతరమైన సంస్థలక్రింద మారినది. ఆయన చేసిన దానాలు అపారము. ఆంధ్రభోజుడని ఆయనను చెప్పవచ్చునని ఒక సభలో ఒకరు చెప్పారు. నిజముగా ఆ బిరుదుకుతగినవారే. సూర్యరాయ ఆంధ్రనిఘంటువు అనేది ప్రప్రథమముగా ఆంధ్రదేశములో తయారుచేయడానికి మార్గదర్శకులుగావుండి చాలభాగము కావ్యనిర్వహణచేశారు. కాల ప్రభావమువల్ల అది ఆగిపోయింది ప్రభుత్వము శ్రద్ధతీసుకొంటే దానిని పూర్తిచేయడానికి అవకాశము వుంది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఆయనకుమార్తు మా అందరితోపాటు చెన్నపట్టణం అసెంబ్లీలో మెంబరుగా వుండేవారు. ఆయనకుమార్తె లోక్ సభలో మెంబరుగావుండి ఇప్పుడు త్రిపురరాష్ట్రములోనో ఎక్కడోవున్నారు. ఆంధ్రదేశములో దానానికి ఉదారత్వానికి, వైజ్ఞానిక విషయాలలోను ప్రజల అభిమానము చూరగొన్న సంస్థానాలు రెండు. అది విజయనగర సంస్థానము, 2. పిఠాపురసంస్థానము. కాలప్రభావమువల్ల ఏ మార్పులు వచ్చినప్పటికి వారు ఇదివరలో మనదేశానికి చేసినసేవను మరచిపోలేము. ఈ తీర్మానాన్ని హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను.

(శ్రీ) వావిలాలగోపాలకృష్ణయ్య: అధ్యక్షా, ఆంధ్రజీవితములో పిఠాపుర మహారాజావారిప్రభావము చాల ఉదాత్తమైనదిగా వ్యవహరించినదనడములో సందేహములేదు. కళాశాలలులేకపోతే ప్రారంభించినది ఆయన. హరిజనులకుహాస్టల్సు ప్రారంభించినది ఆయన. స్త్రీలకు ఉచితవిద్యను ఇప్పించేప్రయత్నము చేసినదిఆయన. తెలుగునిఘంటువును వ్రాయించినది ఆయన ఆంధ్రసాహిత్య పరిషత్తు అని ప్రారంభించినది ఆయన. పెద్దలైబ్రరీ ఇప్పుడు శిధిలావస్థలో వుండవచ్చు. చిన్నమాంబ 'ఆంధ్రముద్రాలేఖిని' అని తెలుగు టైపురైటరును తయారుచేయించినది ఆయన. ఆంధ్రప్రచారిణీగ్రంధమాల శిధిలమయిపోతున్న సమయములో వేంకటపార్వతీశ్వర కవులను తీసుకొనివచ్చి జయప్రదముగా సాగించినారు. మా గ్రామములో ఒకగ్రంథాలయమును పెట్టినసమయములో వారితో పరిచయముకలిగినది. పాతపద్యకావ్యాలను అచ్చువేయించాలని ప్రయత్నము చేసినప్పుడు వారి గ్రంథాలయానికి వెళ్ళడముజరిగింది. వారు కొన్ని పుస్తకాలు ఇస్తే వాటిని అచ్చువేసుకోవడం జరిగింది. విశ్వనాథంగారు చెప్పినట్లు ఆయనకు రాజకీయాలతో సంబంధంవున్నా అది ఒక్కటే

మినహాయిస్తే అంత ఉన్నతభావాలుకలిగినవారు మరొకరు లేరు. హరిజన ఉద్యమాన్ని ముట్టుకోడానికి ప్రమాదముగావున్న పరిస్థితులలో ఆయననిలువబడి హరిజనులకు సహాయము చేయడానికి ఎంతడబ్బు ఖర్చుపెట్టారో తెలియదు. ఆయనను ఆంధ్రభోజుడని చెప్పవచ్చు. ఆయన మరణమువల్ల ఆంధ్రసారస్వతికి ప్రజాఉద్యమాలకు కలిగిన నష్టాన్ని పూరించడానికి ప్రయత్నము చేయాలని కోరుతున్నాను.

Sri P. V. G. Raju : Sir, I would like to say a few words in sympathy to the bereaved family of the great Maharaja Saheb of Pithapuram. The Maharaja was one of the seniormost living aristocrats in the State of Andhra Pradesh and I would like to say with some measure of pride that so far as his life and his career is concerned, every one can feel about the way in which he handled his life. It is very easy Sir, these days to sermonise and also to say thet he belonged to a community or class which did not serve the cause of the people either sincerely or adequately. The age has changed Sir, and therefore it is in the fashion to say things to justify our actions to-day. But I would like to point out Sir, that men have to be judged as individuals as well as persons belonging to a certain caste or community or tribe. As an individual, I do not think, there are few people alive to-day in Andhra Pradesh who can be compared to the Maharaja saheb of Pithapuram. He was a great scholar and he was a great gentleman. He was a man who believed in the highest level of morality and understanding of existence. To-day it is easy to think that all the reforms that have been brought about, the revolution that has taken place in our country, has grown spontaneously; but friends forget that all the achievements are due to the effort and work of those who lived previously and who have striven previously. Hindu society could not have been emancipated, but for the efforts by men like Maharaja of Pithapuram. For instance he was a follower of Brahmu Samaj at a time when Andhra Pradesh was very backward and caste-ridden and very orthodox in its religious attitude, the Maharaja of Pithapuram started the Brahmo amaj. He was responcible to encourage the services of Shri

Veeresalingam Pantulu and Raghupathi Venkatarathnam Naidu and other great people in Andhra Pradesh. But when persons like the Maharaja of Pithapuram started the Brahmo samaj he was faced with opposition from all the political quarters who were in those days very powerful and when Britishers were in power and when the Zamindari system was very powerful. The families of Bobbili and Venkatagiri were also opposed to his liberal attitude. I take a special pride in the fact that it was the Maharani of Rewa, one of my great grand aunts who supported him in his adoption to the family of Pithapuram and helped him in taking over his Estate. Therefore, all these things should be remembered and to-day it is easy to discredit the system. I agree that the Zamindari system had a strangle-hold over the means of production. But one should not forget that the past strangle-hold over the means of production may easily alter. There may be new means of production. Therefore one should not judge merely by the strangle-hold over the society, how the group develops, the means of production and the political power and so on. Therefore, judge objectively, one would not be wrong in asserting that the Maharaja was a very great man and ultimately it is a sad thing that during the last five or six years he did not have even money for himself to have food daily. He did not have food and I think a society fails which cannot provide food for a man during the last five or six years of his life whatever may be the sins of his class or whatever the Zamindari system might have done. If the society has failed to recognise his services and cannot even provide him food, then there is something wrong whatever the progress may be and I take this opportunity to point out that even if we are progressing very fast in the world, at the same time, we are losing some of our essential and basic values which we should remember. Now is not the time to say these things. But the man is no longer alive and therefore the problem does not arise. But at a certain stage it was difficult for many of us to see his hardships during the last five or six

years of his life. I hope Sir that we will be able to and the society in Andhra Pradesh will be able to recognise this man's great work and complete the work that he has undertaken as Mr. Sundarayya and Sri Tenneti Viswanatham have pointed out. Let us all undertake and complete the work that he has undertaken and let his name be remembered for many many years to come.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు (పామర్రు): అధ్యక్షా ! ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ మహారాజా గురించి నాలుగు మాటలు చెప్పాలనుకుంటున్నాను. సూర్యారావు బహద్దూర్‌గారు ప్రత్యేకమైన వ్యక్తి. ఆయన ఈ శతాబ్దంలో మొదటి భాగంలో దేశానికి ఎంతో సేవ చేశారు. ఆయన చేయగల్గిన సమయంలో ఆయనకు శక్తి ఉన్న సమయంలో ప్రజానీకానికి ఎంతో సేవ చేశారు. అన్ని రంగాలలోనూ సేవ చేశారు కొంత మంది కొన్ని కొన్ని రంగాలలో మాత్రమే సేవ చేసినవారు వుండవచ్చు కాని ఈ మహావ్యక్తి అన్ని కళలకు సేవ చేశారు. కోటి రూపాయలకు తక్కువకాకుండా అన్ని కళలకు విద్యకు, వైద్యానికి ఖర్చుపెట్టారు. అయన కళాపోషకుడేగాక కళలను అభ్యసించి ఆచరణలో పెట్టిన వ్యక్తి. పాఠశాలలను, కళలలో ఆయన ధనంతో ఆయన నెలకొల్పారు. జమిందారీ పోయిన తరువాత కళాశాలను భరించలేక 53లో రాజగోపాలాచారిగారు ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో ప్రభుత్వానికి అప్పగించారు. వారికి కావలసినవన్నీ తీసికొని, బర్డెన్‌సమ్‌గా చేసి ప్రభుత్వానికి ఇవ్వలేదు. అప్పుడు D. P. I. గా వున్న D. S. Reddy గార్ల సలహా తీసికొని అప్పగించారు. ఆయన మాట తప్పని వ్యక్తి. ధనం వెచ్చించలేని స్థితిలోవున్నా అన్నమాటను నిలబెట్టుకోవటానికి కళాశాలతో పాటు విలువైన భూములు, ధనం ఇచ్చారు. వారు కళాపోషకులే కాదు, సంఘ సంస్కర్త కూడ. చెప్పేవారు చాలామంది ఉంటారుకాని ఆచరణకు వచ్చేటప్పటికి దూరం అవుతారు. ఆయన అలాగాక ఆచరణలో పెట్టారు. ఆయన తన పిల్లలను ఇతర రాష్ట్రాలలోని అన్య కులాలవారికి ఇచ్చి పెండ్లిచేసి ఆదర్శంగా బ్రతికిన వ్యక్తి. నేను అతిశయోక్తిగా చెప్పటం కాదుగాని కృష్ణదేవరాయల తరువాత వీరే కళలను పోషించిన ప్రభువు. బహుశా ఆయనతోనే ఆంధ్రప్రదేశంలో వున్న కళాపోషకులు అంతమయ్యారేమో. ఇకముందు కళాపోషణ ప్రభుత్వమే చేయాలికాని వ్యక్తులకు సాధ్యంకాదు. అందరూ ఎప్పుడో ఒకప్పుడు చనిపోవలసిందే. అయితే ఈయన దేశానికి ఎంతో సేవచేసి, ఎంతో ఉపకరించి చనిపోయారుకనుక ఆయన పేరు చిర స్థాయిగా వుంటుంది. ''కారే రాజులు రాజ్యముల్ కలుగవే అన్నట్లు వారు శాశ్వత

మైన కీర్తి సంపాదించారు అది గర్వించాల్సిన విషయం. ఆయన పోయినలోటు తీరనిది. ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి కలుగజేయుగాక అని ప్రార్థిస్తూ ఆయన కుటుంబానికి సానుభూతి తెలియచేసే తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ గంటి కామయ్య: అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానమును బలపరుస్తూ నాకు తెలిసిన రెండు విషయాలు మనవి చేయదలచుకున్నాను. మహారాజావారు తూర్పు గోదావరి జిల్లావాసులు, అంటే మా జిల్లావాసులు అని మనవిచేస్తూ ఆయన ఎడల కలిగినటువంటి భక్తిని, ఆయన చేసినటువంటి ఘన కార్యములు, 2, 3 చెప్పి విరమించదలచుకున్నాను. ఆయన ముఖ్యంగా ఇప్పుడు చెప్పినవారు అందరికంటె ఆయన మానవాతీతుడని, ఇప్పుడు ప్రజలలో చేస్తున్నటువంటి కొన్ని కార్యక్రమాలన్నిటిలోను ఆయన ఘనముగా చేసినవాడని మహాత్మ గారికంటె ముందుగానే ఆయన నిర్మాణ కార్యక్రమాన్ని అనుసరించారని తమకు మనవిచేస్తున్నాను. అస్పృశ్యతా నివారణ విషయంలో మహాత్మా గాంధీగారికంటె పూర్వమే మహారాజావారు పేద హరిజనులకోసం హరిజన వసతి గృహాలు నిర్మించి ఆయన హరిజనులను తన బిడ్డలుగా చూచుకున్నారు. ఆయన తన ఇంటిలో ఏ వేడుక చేసుకున్నా ఈ హరిజనులు లేని వేడుక ఏదీలేదు ఆయనకు. ఆయన మా తండ్రి. ఈనాడు మాత్రం లేడు. ఒక సందర్భంలో SVB సర్వారాయుడుగారు తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఆయనను దర్శించడానికి పిఠాపురం కాంపులో ఉండగా. అక్కడ రఘుపతి వెంకటరత్నంనాయుడుగారు మొదలగువారు అంతా కూర్చొని ఉన్నారు, ఆయన ఒక మాట చెప్పారు. పదవుల కోసం ప్రాకులాడే ఈ మానవులకంటె మహరాజావారు చాల ధన్యులు, ఎందుకంటె పదవులను చేపట్టి గొప్పవారం అనిపించుకొంటున్నారు చాలమంది. మహరాజావారు అట్లాకాకుండా పదవులే ఆయనను చేపట్టి ధన్యత చెందినాయి. పదవులకోసం ప్రాకులాడలేదు. పదవులే ఆయనను ఆశ్రయించి ధన్యత నొందినాయి అని రఘుపతి వెంకటరత్నంనాయుడుగారు చెప్పినప్పుడు మేముఅంతా కూడ చాల ఆశ్చర్యపడ్డాము. మహారాజావారి గుణములను చూచి. ఆయన హరిజనులను చూచినప్పుడు మహదానందంపడుతూఉండేవారు. ఎంత సంతోషమో, అంతులేని సంతోషం. ఏ పని చేయాలన్నా ఆయన తన బిడ్డలగానే చూసుకొని చేస్తూఉండేవారు. ఇంకొక విషయం ఏమిటంటే ఈ కుల మత వివక్షత లేప పట్టించుకోకుండానే ఆయన వెంకటరత్నం నాయుడుగారు పెంచుకున్నటువంటి ఇద్దరు బిడ్డలను ఒక బ్రాహ్మణ బిడ్డకు ఒక

హరిజనునికి ఒక హరిజన బిడ్డను ఒక బ్రాహ్మణునికి పెండ్లి చేసినటువంటి ఆదర్శమూర్తి. అది ఎవరు అంటె మీకందరికి తెలిసే ఉంటుంది. కంభంపాటి రామశాస్త్రి-తారకంగారు అంటారు. ఆయనకు ఒక హరిజనబిడ్డను చేశారు. సజ్జా సీతారత్నం గారని ఒక హరిజనునికి ఒక బ్రాహ్మణ బిడ్డను చేశారు. ఆయన గొప్ప సంస్కర్త. మహాత్మాగాంధీగారు ఈ అస్పృశ్యతా నివారణ కార్యక్రమము ఏర్పాటు చేయక పూర్వమే ఆయన ఎన్నో సంవత్సరములుగా సేవచేసి హరిజనుల తండ్రి అనిపించుకున్నారు. ఆయన నిజంగా మహారాజావారు. తూర్పు గోదావరి జిల్లాలో మా తండ్రి అని చెప్పటానికి హరిజనులు గర్వపడుతున్నారని హరిజనుల తరఫున నేను మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు నేను నా ధన్యవాదాలను తెలియజేస్తూ విరమిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : గౌ. ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్ష నాయకులు, విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజుగారు, ఇతర గౌరవ సభ్యులు వ్యక్తపరచినటువంటి అభిప్రాయాలతో నేను సంపూర్ణముగా ఏకీభవిస్తున్నాను. విద్యారంగంలో నైతే నేమి, సాంఘికంగా నైతేనేమి పిఠాపురం మహారాజుగారు చేసినటువంటి అపారమైనటువంటి సేవ ఆంధ్రులందరకు తెలిసినటువంటి విషయమే కాన మనముకూడ వారి అడుగుజాడలలో ఆంధ్రదేశానికి ఆంధ్ర ప్రజానీకానికి మన శక్తికొలది సేవ చేసేదానికి కంకణం కట్టుకోవాలని చెప్పి మీకందరకు మనవిచేస్తూ వారి గౌరవార్థం ఒక నిముషం సేపుపాటు సభ్యులు లేచి నిశబ్దంగా నిలబడవలెనని కోరుతున్నాను.

Mr. Speaker : The question is .

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Rao Venkata Kumar Mahipati Suryarao Bahadur, Maharajah of Pithapuram, former member of the Madras Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

The resolution was passed *nem con.*, all the members standing in silence for one minute.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1964-65 — VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND NO. XXIV - INDUSTRIES - Rs. 2,13,93,700/-

DEMAND NO. XLVII - CAPITAL OUTLAY ON INDUSTRIAL DEVELOPMENT - Rs. 3,69,06,600/-

శ్రీ వి. శ్రీకృష్ణ : అధ్యక్షా, నేను ముఖ్యంగా కొన్ని విషయాలను గురించి, మన ఆంధ్రదేశం వెనుకబడ్డ విషయంగాని, అలాగే ప్రభుత్వం మనకు ప్రధానమైనటు వంటి ఈ రంగంలో తీసుకోవలసినటువంటి ప్రాథమిక చర్యలు గురించి గాని వీటిలో కొన్ని విషయాలు చెప్పాను. ఇప్పుడు మన మంత్రిగారు ఇచ్చినటువంటి statementలో చివరలో our achievements have not been up to our expectations owing to several factors beyond our control. అని ఒక విషయం చెప్పారు. దానికితోడు mid-term appraisal ఒకటి చేయాలని ఇప్పటికి జరిగినటు వంటి progress మీద దానికి National Council of Applied Economic Research వారు ఆ బాధ్యత పుచ్చుకొంటారని చెప్పి తరువాత మళ్ళీ మనకు ముందుకు కావలసినటువంటి పురోగమించాల్సి నటువంటి ప్రయత్నములను చేయవచ్చునని ఒక అభిప్రాయం చెప్పారు. కాని దానిలో దానియొక్క ఫలితం గాని, ఉపయోగం గాని ఎంత ఉంటుందనేది ఆలోచించాలి ఎందుకంటే మనం చేస్తున్నటువంటి కృషిలో ఇదివరకే ఆంధ్రప్రదేశ్ అని ఈ National Council of Applied Economic Research వారు పరిశీలించి techno-economic survey of Andhra Pradesh అని ఒక survey దానిలో ఒక ప్రముఖమైన విషయం చెపారు. For this purpose large-scale industries should be deliberately established in the State వారు ఇచ్చినటువంటి సూచనలు ఉన్నాయి. దానితోబాటు ఆంధ్రదేశములో అన్నిటిని పరిశీలించిన తరువాత వేటికి priority ఇవ్వాలి, ఎలా చేయాలనేటటువంటిదికూడ ఒకరకంగా 10 సంవత్సరాలుగా కావలసినటువంటి ప్రణాళికను కూడ వారు సూచించడం జరిగింది, కాని దానిలో 3rd plan period లో revised plan provision లో ఇచ్చినట్టి 1672 లక్షలలో 3 సంవత్సరాలకు మనం ఖర్చుపెట్టినది సుమారు రు. 870 లక్షలు, దాదాపు కొంచెం ఇంచుమించుగా 50% మాత్రమే 3 సంవత్సరాలలో ఖర్చు పెట్టబోతున్నాము. కాని ఈ ఖర్చు పెట్టేటటువంటి డబ్బులో కూడ మరి లోకనాథన్ కమిటీవారు ఇచ్చినటువంటి సూచనలలో ఈ large scale industries కు ఇవ్వవలసినటువంటి ప్రాధాన్యత ఇస్తున్నామా లేదా అంటే మొత్తం ఈ 16 కోట్లలో మనం 728 లక్షలు మాత్రమే large scale and medium industries రెండూ కలిపితే ఇస్తున్నటువంటి allotment, ఈ సంవత్సరం కూడ 828 లక్షలలో మనం పెడుతున్నది 130 లక్షలు మాత్రమే. కాబట్టి అసలు ఈ large

scale industry అంటే it is considered to be the hub of many anciliary industries ఇప్పుడు కూడ సింధటిక్ డ్రగ్స్, heavy electricals వస్తే దానిచుట్టూ industrial activities ఏవిధంగా పెరుగుతున్నది అన్నట్లయితే ఈనాడు అక్కడ మామూలుగా industry రాకముందే ఉన్నటువంటి అనేక anciliary industries అని పెట్టుకొని firms అన్నీ అక్కడ ఎలా జరుగుతున్నాయి అనేది తెలుసుకుంటే మనయొక్క కేంద్రీకరణ అంటానికాని దానికుండ ప్రాధాన్యత ఇచ్చి మనం కేంద్రీకరించినటువంటి విషయం దృష్టిలో పెట్టుకున్నట్లయితే అసలు మనకు ఒక industrial policy ఉండాలి, దానికి కావలసినటువంటి ఒక long range plan ఉండాలి. ఆ perspective తో మనం ముందుకు పోతే దానిని అమలుపరచడానికి మనం గట్టి కృషి చేయాలనేటటువంటి విషయం మాత్రం నేను ముఖ్యంగా మనవి చేస్తున్నాను. మనకు ambitions ఉండవచ్చు గాని మనం అవలంబించే టటువంటి methods కూడ దీనికి suitable గా ఉండాలి. అప్పుడు మనం ఏమైనా achieve చేయగలుగుతాము. లేకపోతే మనకుమాత్రం చాల negligiable results మాత్రమే వస్తాయి. ఒకవేళ మనకు ఈనాళ ఉన్నటువంటి దేశం యొక్క స్థితినిబట్టి చూస్తే మాత్రం మన achievement మాత్రం నేను ఏమీ చేయలేదని అనను కాని compared to our objectives our achievements are negligible అని నేను చెప్పవలసిన అవసరం ఉన్నదన్నమాట. నేను చెప్పినవాటితోబాటు మరొక బాటిల్ నెక్ కూడ చెబుతాను. మనకు ప్రధానంగా పరిశ్రమలు నిర్వహించే టటువంటి industrial cadre లేదు. అది మాత్రం కొరత ఉన్నదని చెప్పదలచుకున్నాను. public sector industries అన్నీకూడా ఒక్కొక్కదానిని పరిశీలిస్తే, ఏ 1, 2 మినహాయిస్తే అన్నీ inefficiency, mis management లేకపోతే ప్రాదో ఏదోఒకరకంగా వాటికి అనేక- ఏ పేరు అన్నా చెప్పండి - మొత్తంమీద మాత్రం మనకు సంతృప్తికరంగా, సంతోషంగా లేవనిస్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉన్నది

అందులోను చెప్పారు. సింగరేణి కాలియరీస్ విషయంలో రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. అక్కడ General manager గా ఉన్నటువంటి ఆయన technically qualified, competent, దానికితోడు, అక్కడ ఉన్నటువంటి industrial relations కూడ ఒక రకంగా production incentive తో ఇచ్చినటువంటి కారణాలవల్ల కావిన్వండి, ఆ industries లో ప్రత్యేకమైన శ్రద్ధ వహించి competent persons ఉండడంవల్ల గాని వానియొక్క స్థితి చూచినట్లయితే మనము కొంతవరకు సంతృప్తి పడడానికి అవకాశాలు ఉన్న పరిస్థితి ఉన్నదంటె, అవి మిగతా పరిశ్రమలలో ఎందుకు జరగలేదు అనేటటువంటి విషయం మనం దృష్టిలో పెట్టుకొన్న

ట్లయితే, మన I. A. S. officers ను, అనేకమైన బాధ్యతలతో కూడుకొన్నటువంటి వారిని కొంతమందిని పంపించి, ఆ విధంగా Administrators ను తీసుకువెళ్ళి industries లో పడవేసినట్లయితే industries కు మాత్రం సరిఅయినటువంటిది కాదు. దీనికి సరిఅయినటువంటి industrial cadre ప్రత్యేకమైన శ్రద్ధతో మనము చేయవలసి యున్నది అని ముఖ్యంగా మనవి చేయదలచుకొన్నాను. మొన్ననే Budget Speech లో కేంద్ర Financial Minister గారు ఒక విషయం చెప్పారు. Management is a professional and technical job and skills necessary for that have to be encouraged and rewarded not only in private sector but also in the public sector. One of the weaknesses to-day is the lack of managerial personnel.

అది దృష్టిలో పెట్టుకున్నట్లయితే, దీంట్లో ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ వహించి, అలాంటి industrial cadre ను మాత్రం అభివృద్ధి చేసుకోడానికి కృషిచేయాలని నేను చెప్పతున్నాను. ఇప్పుడుమాత్రం, ప్రభుత్వం పైన చెప్పినటువంటి అన్నింటికి కూడా, వాటిని అధిగమించడానికి గనుక వెంటనే చర్యతీసుకోకపోతే, మళ్ళీ కొన్నాళ్లు పోయిన తరువాత దేశము ఇంకా వెనుకబడి వున్నదని. regional imbalance ఇట్లాగే ఉన్నదని చెప్పేటటువంటి పరిస్థితి వస్తుంది. ఇది మళ్లీ పునఃపరిశీలన చేసుకోవలసిన అవసరం వస్తుంది. అవిమాత్రం దృష్టిలో పెట్టుకోవాలి. There can be no adequate compensation for the time lost. అది మాత్రం దృష్టిలో పెట్టుకొని, ఈ విషయంలో మాత్రం జాగుచేయకుండ జాగ్రత్త వహించాలని ముఖ్యంగా మనవి చేస్తున్నాను. మనకు కొంత technical personnel, చిన్నచిన్న వాళ్ళను తయారుచేసుకోడానికి, Industrial Department వాళ్ళు కొన్ని schools పెట్టి నడుపుతున్నారు. ఈ technical schools లో నాలుగు batches తయారైపోయిన తరువాత కూడా ఇంతవరకు Technical Education Department నుంచి, Board నుంచి, recognition వాళ్ళకు ఇవ్వకపోతే వాళ్ళందరు ఏమికావాలి? వచ్చేవాళ్ళు ఎట్లా వస్తారు, డబ్బు ఖర్చుపెట్టిన వాళ్ళు మళ్ళీ బాధ పడరా, కొత్తగా Cadre ఎట్లా ముందుకు వస్తుంది అనే విషయం దృష్టిలో పెట్టుకోవాలి. ఆ students ఈ రోజువరకు చాలా ఆందోళన పడుతున్నారు అనేది గమనించాలి. అలాగే Practical Training కూడా మన Technical Education లో చాలా బాధ్యతతో తీసుకోవాలి. ఊరికే ఏదో వారికి education ఇచ్చి పరీక్షలు పెట్టి pass చేయడం కాకుండా, industries దగ్గరకు తీసుకువెళ్లి అక్కడ practical training ఇచ్చి వాళ్ల యొక్క skill and prospects పెంచేటటువంటి పద్ధతులలో ప్రత్యేకంగా బాధ్యత వహించాలని నేను

ముఖ్యంగా ఈ శాఖకు సంబంధించిన మంత్రిగారికి మనవి చేస్తున్నాను. తరువాత మన management లో honesty and integrity కూడా కావాలి మనకు ఉన్నటువంటి factories లో జరిగేటటువంటివి, మన Public Account Committees లోను, Estimates Committees లోను అనేకమైన irragularities, management చూపెట్టుతున్నారు. Prompt action కు, responsibility fix up చేసి, దానికి కావలసిన చర్యలు వెంటనే తీసుకోకపోతే, ఇవి సరి అయిన విధముగా బాగుపడతాయని నేను అనుకోను. తరువాత Nizam Sugar factory ఉన్నది. Oil Cake supply చేయమని చెప్పి oil cake supply చేయించుకొని దానికిగాను తిరిగి పంచదార ఇచ్చారు. ఒక లక్ష 50 వేల రూపాయలకు oil cake ఉంటే, దానికంటే excess గా, దానికంటే అదనంగా 45 వేల రూపాయలు కిమ్మతు గలిగినటువంటి పంచదార ఇచ్చారు. ఎందుకు ఇచ్చారు అంటే, Public Accounts Committee లో వారు కారణం ఏమి చెప్పారంటే, Oil cake కొనుకోడానికి మా దగ్గర డబ్బులేదు, కాబట్టి పంచదార ఇచ్చామని అంటున్నారు. Bank లో డబ్బు నిల్వ ఉన్నది కాని రిజకు డబ్బు లేదు అన్నట్లు మన Asia లో కల్లా biggest industries అని చెప్పుకొనేటటువంటి ఈ Sugar Factory లో Oil Cake కొనుకోడానికి డబ్బు లేక మేము పంచదార ఇచ్చాము అంటే. దానికి బకాయిగ 45 వేల రూపాయలు అదనంగా ఇవ్వవలసిన పరిస్థితి Department కు పడితే, దాన్ని గురించి ప్రభుత్వం చర్య తీసుకోడానికి ఏమి ఉన్నది? దీనికి responsibility ఎవరు? దాని పైన ఇదివరకు ఎవరైనా చర్య తీసుకొన్నారా? అనేటటువంటిది మొదటిది. తరువాత, ఒక ఆయనను roll sulphure supply చేయమంటే, rock sulpher ఇచ్చాడు Roll Sulpher కు బదులుగా slab sulpher ఇచ్చి తరువాత మళ్లీ, మూడవ Consignment లో rock sulpher ఇచ్చారు. ఎందుకు అట్లా చేశారు అది నిరుపయోగము, పనికి రాదని అంటే. ఆ ప్రబుద్ధునికి 40 వేల advance చేశారు. అసలు ఆ Contract enter కాక ముందే కొంత డబ్బు advance చేసి, దానిని మరల recovery చేయడానికి ఈ రకంగా అతడు ఏది ఇచ్చినా పుచ్చుకొని, చివరకు అతడు ఆ కంపెనీకి నష్టము కలిగించేటటువంటి పనిచేశాడు. అతడు ఎక్కడ వున్నాడు అంటే, ఆతని letter head లో ముజంజాహి మార్కెట్ అడ్రసు ఇచ్చాడు. కాని అక్కడెక్కడ అతని బోర్డు లేదు. ఆఫీసు లేదు. ఆయన లేడు. అక్కడెక్కడా లేదు. కనుక ఇలాంటివి జరుగుతున్నాయి. మన Rajahmundry Paper Mills కు Coal Cutting Machine కావాలని tenders పిలిస్తే, standard firms యొక్క quotations అంగీకరించకుండా, బెజవాడలో ఒక individual కు ఇచ్చారు. అతను పంపిం

చింది delivery తీసుకొని ఆ payment అంతా అయిన తర్వాత తీరా చూస్తే అది working condition లో లేదు. అది second hand machine. ఎందుకు ఇట్లాటిది తీసుకున్నారయ్యా అంటే, అది coal cutting machine కాదు, అది Stone cutting machine, ఇంకా చాల బలమైంది, కాబట్టి second hand machine తీసుకున్నాము అన్నారు. బొగ్గుకొట్టేదానికి కావలసినదానికి బదులుగా రాయి కొట్టేది తీసుకున్నారు, నెత్తిమీద కొట్టుకోడానికి. తీరా దానిని తీసుకొని repairs చేసుకుని working condition లో పెట్టేదానికొరకు two years పట్టింది. ఈ లోపల మనకు labour charges పది వేలు అయింది. ఆ machine కిమ్మతు పది వేలు. అట్లాంటివన్ని ప్రభుత్వము నోటీసుకు వచ్చి ఉంటె, responsibility fix చేసి వాళ్ళపైన action తీసుకోక పోయేటట్లయితే అది మాత్రం చాలా నష్టము. ఈ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. అలాగే R. T. C. వున్నది. Alwyns Metal Works తీసుకు వెళ్లి ఒక private firm కు, Managing Agency కి, అయిదేళ్ళమో అయిదేళ్ళకేమో contract ఇచ్చారు. మనం bus bodies కట్టించుకోవాలంటే ఇతర చోట్ల ఎక్కువ quotations ఇవ్వవలసినటువంటి అవసరం ఏర్పడుతోంది. ఇచ్చినటువంటి వాటిలో కూడా అనేక అవకతవకలు బయట పడుతున్నాయి. అక్కడ R. T. C లో management లో ఉన్నటువంటి వాళ్ళంతా Collude అయి అలా చేసినటువంటి వాటిలో కొన్ని point out చేస్తే, వాళ్ళ మీద action తీసుకోకుండా, వాళ్లు retire అయిన తరువాత, re-employment in the same private concern ఇచ్చినట్లయితే, ప్రభుత్వము దానికి ఎట్లు అనుమతించింది. ఇలాంటి లొసుగులన్నీ management లో ఉన్నప్పుడు, ఎప్పటికప్పుడు వాటిని తెలుసుకొని. వాటిని పరిశీలించి check చేయకపోతే, మాత్రం public s.ctor లో ఉండేటటువంటి undertakings అన్నీ సరి అయినటువంటి profits తోటి plough back the profits into the capital అనేది చేయకపోతే మాత్రం, ప్రయోజనంలేదు. కనుక ఆ విధంగా చేయాలంటే మాత్రం చాలా జాగ్రత్త వహించాలని, ముఖ్యంగా ఇది దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. అలాగే మనకు ఇంక కొన్ని suggestions వస్తున్నాయి. Molases ఉపయోగపెట్టుకోడానికి Estimates Committee లో కూడా ఒక అభిప్రాయము ఇచ్చారు. అది ఇంతవరకు దానిని పరిశీలించలేదు. అది question hour లో కూడా వచ్చింది. వారు ఇక్కడ ఇచ్చారు, ఏమిటంటే, Techno-Economic Survey వాళ్లు ఇచ్చిన [illegible] quote చేస్తూ వాళ్లు ఈ విధంగా చెప్పారు.

Molases from the existing factories are estimated at 3.42 lakhs tons and only 6 per cent of them are used for producing power alchohol. Two more distilleries with an annual capacity of half a million gallons of power alchohol each are recommended, one at Vuyyur and the other at Samalkot.

ఇంక Molases గురించి 2, 3 పేరాలు వ్రాసినారు. ఇవన్నీ పరిశీలించి, మనకు ఉన్నటువంటి resources సరిగా ఎట్లా ఉపయోగించుకొని, పారిశ్రామిక వృద్ధి ఎట్లా చేసుకొనాలి అనేదానినిగురించి బాగా ఆలోచించి తగిన కృషి చేయవలసిన అవసరం ఉన్నది. అలాగే మనము పెట్టుబడి ఇచ్చి, కొంత సకాలములో ఇచ్చి, loans ఇచ్చినటువంటి private sector లో మన interest కూడా ఉన్నటు వంటివి కొన్ని ఉన్నాయి. వాటి విషయములో మనకు ఒక పెద్ద చిక్కు ఉన్నది. వాటియొక్క Accounts ను పరిశీలించడానికి అవకాశం లేదు. దానివల్ల వచ్చే టటువంటి నష్టం ఏమిటంటె, Public Accounts committee లో దీన్నిగురించి ఒక విషయం వ్రాశారు. The scrutiny of accounts of non-Government Companies to which State Government grants financial assistance is not possible unless such scrutiny is permissible under agreement. ఇది లేకపోవడంవల్ల వచ్చిందేమిటంటె, ఇప్పుడు సర్‌సిల్క్ ఫ్యాక్టరీ ఉన్నది వాళ్ళ సరుకు ఎట్లా అందరికి అమ్మినాగాని, ఆ లెక్కలు మనము ఆమోదించాలి. మనము మూడుకోట్లు ఎంతో loan ఇస్తే దానికి ఒక instalment కూడ కట్టలేదు. కష్టంవచ్చిందని చెప్పతున్నారు. పైగా agreement లో ఉన్నటు వంటి ఒక లోపాన్ని అడ్డంపెట్టుకొని ఆ విధంగా చేస్తున్నారు. మొత్తం మూడు కోట్లు పైచిల్లర ఆ డబ్బుకాస్తా recover చేయలేనటువంటి పరిస్థితిలో ఉన్నదనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. Industrial Estatesలో పెట్టించినటువంటి industries అవి function చేస్తున్నాయా లేదో ఆలోచించాలికదా. ముఖ్యంగా Industrial Estates లో కొన్నిచోట్ల stainless steel కు మనం new material ఇస్తున్నాము. నాకు తెలుసు. గుంటూరులో ఒకటి function చేస్తున్నది. ఒకటి function చేయుటలేదు. Quota వస్తే ఇది blackmarket లో అమ్ముకొని లాభం సంపాదించాలని industry ఉంచరు. అది మాత్రం మన Industries Department check చేస్తున్నదా లేదా అన్నేది మనం దృష్టిలో పెట్టుకోవాలి. అల్లాగే camphor హారతి కర్పూరం బిళ్ళలు చేసేదానికి industries పెడితే బిళ్ళలు చేస్తే వస్తువు అల్లాగే blackmarket లో అమ్ముకొంటారు. ఇల్లాంటివి జరుగుతున్నాయి. ఆఖరుకు చేనేత పరిశ్రమ విషయము ఇదివరకు 80, 80 counts

చాలా తేలికకగానే Spinning Mills లో నూలు supply అవుతున్నవని చెప్పారు. Spinning Mills ఉన్నా ఆంధ్రదేశంలో చేనేత పరిశ్రమను మాత్రం అర్ధం చేసుకోవాలి. ఈ వేళకు మన requirements of year ఆంధ్రదేశంలో 22 వేల బేళ్లు. దానికి 1500 బేళ్లు మాత్రం ఉత్పత్తి అవుతున్నవి. 2200 బేళ్లు మాత్రం Commissioner of Textiles ఇచ్చే పరిస్థితి ఉన్నది. ఈ ఉన్న నూలు 60, 80 countsది 20, 30 రూ. లు ఎక్కువ అమ్ముతూవుంటె ఈ వేళ Central Government చేనేత పరిశ్రమకు నూలుమీద పన్నులు ఎక్కువచేసి చివరకు అవతల composite mills కు కావలసినటువంటి నూలుమీద పన్నులు తగ్గించి అధికంగా చేనేత పరిశ్రమకు దెబ్బకొట్టేదానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకం శ్రద్ధ వహించాలి. దానికి తోడు మద్రాసు రాష్ట్రం సేల్సుటాక్సు డబుల్ చేసిన తరువాత కోయంబత్తూరునుంచి వచ్చిన నూలు ధర ఎక్కువ ఉంటోంది. దానివల్ల ఇబ్బంది పడుతున్నారు. ఈ చేనేత పరిశ్రమకు రక్షణ కలిగించాలి. ఈ చేనేత పారిశ్రామికులు సొసైటీలలో ఉన్నవారికంటే బయట 50 % ఉన్నారు. వారికికూడ నూలు అందేటట్లు, మేస్టర్ వీవర్సుకు సప్లయి చేసేటట్లు పయత్నం చేయకపోతే చేనేత పరిశ్రమ దెబ్బతింటుంది. 20 లక్ష లకు పైన లూమ్సు మొత్తం భారతదేశంలో అంటే $\frac{1}{5}$th looms (4.5 lakhs looms) మన రాష్ట్రంలో ఉన్నవి. వారిని కాపాడటానికి శ్రద్ధ వహించాలి.

Goldsmiths కు 1 సంవత్సరం అయినది, స్కీమ్సు పెడుతున్నా మన్నారు. Concrete గా ఏమి చేశారు ? ఎంతమందిని re-employ చేశారు ? ఏ పరిశ్రమలు పెట్టారు ? ఒక financial year గడిచిపోయిన తరువాత ఇప్పటికి వారి స్థితిగతులు ఏమి ఆలోచించారు ? Concrete గా ఏమి steps తీసుకొన్నారు ? ఎంత మందికి provide చేయగలిగారు ? డబ్బు పెట్టాము, plans ఉన్నవి. అవి చెబితే సరైనది కాదు. Concrete గా information ఇవ్వాలి ఇవన్నీ [illegible] అని కోరుతున్నాను.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ : అధ్యక్షా, ఇండస్ట్రీస్ డిమాండును బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పదలచుకొన్నాను. మన రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి భారీపరిశ్రమల గురించి ఇతర రాష్ట్రాలతో పోల్చి చెప్పేదానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వదలచుకోలేదు. అవీకూడా అవసరమైనప్పటికీ ముఖ్యంగా మనం small scale industries, Cottage industries, వీటికి హెచ్చు ప్రాముఖ్యత ఇవ్వవలసిన అవసరం ఉన్నట్లు భావిస్తున్నాను. భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో [illegible] small scale industries హెచ్చుగా పెట్టుకొని

చేసుకొంటున్నారు. అక్కడ వున్న per capita income ఏ రాష్ట్రం లో ను లేనంత కనిపిస్తుంది. వ్యవసాయంమీద ఆధారపడేవారు ఎక్కువ వున్న ఈ దేశంలో ఆ వ్యవసాయ కాలములోగాక ఇతర టైములో వృత్తి కల్పించుకొనుటకు small-scale industries ఎంతవరకు అవసరమో వాటిని స్థాపించి తద్వారా అభివృద్ధిని సాధించవలసి యున్నది. అంతేగాని పెద్దపెద్ద ఫ్యాక్టరీస్ పెట్టి వాటి ద్వారానే రాష్ట్ర ప్రజలందరకూ ఉపయోగం జరుగుతుందిఅనే నాకు విశ్వాసంలే . భారీ పరిశ్రమలను సెంట్రల్ గవర్నమెంటు స్థాపించవచ్చును. అందులో ఇబ్బంది లేదు ఈ ఇండస్ట్రీస్‌లో ఏ విధంగా exploit చేస్తున్నారో చూస్తున్నాము. మన ప్రభుత్వం నడుపుతున్న పెద్దపెద్ద ఇండస్ట్రీస్ ఉన్నవి. వాటిని మన ఉద్యోగస్తులు ఎంత సక్రమంగా నడుపుతున్నారో చూస్తే మనం ఇంకా ఆ స్టేజికి రాలేదనేది ఋజువు అవుతుంది. ప్రభుత్వమే ఈ ఇండస్ట్రీస్ పెట్టుకోవలసిన ఒక false prestige పెట్టుకొని మనం ఈ ఇండస్ట్రీస్‌ను నడపటంవల్ల నష్టం ఎక్కువ ఉంటుంది. కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీకి, ప్రైవేటు షుగర్ ఫ్యాక్టరీస్ ఉన్నవి. ప్రైవేటువాటికి, మన వాటికి income చూస్తే అంత income మనకు ఎందుకుండడంలేదు ; అది పరిశీలన చేయలేకపోతున్నాము చేయకుండా ఊరుకుంటే ప్రమాద పరిస్థితులకు దారి తీస్తుంది. చిన్న పరిశ్రమలు నెలకొల్పదలచుకొన్నప్పుడు అవి ఎక్కడ స్థాపించాలో చూడాలి. పెద్ద industries పట్టణాల్లో పెట్టుకొంటున్నాము. పట్టణాలలో లేనిపోని problems కల్పించి అవి solve చేయకుండ ఇబ్బందిపడుతున్నాము. అందువల్ల ఈ ఉండే ఇండస్ట్రీస్‌ను పట్టణాలకు చాల దూరములో పెట్టాలి. Heavy industries వల్ల మన నిరుద్యోగ సమస్య solve అయినదా అనేది చూస్తే దాని వల్ల ఆంధ్రప్రదేశ్‌లో పెద్దగా solve రాలేదు. మన రాష్ట్రంలో నూటికి 80 మంది వ్యవసాయముమీద ఆధారపడినవారు. ఎక్కువ వ్యవసాయ కూలీలు ఉన్నారు. వారికి వ్యవసాయ పనులులేని కాలంలో చిన్న వృత్తులు కల్పించడానికి ప్రయత్నించేస్తే దానివల్ల ఆంధ్రప్రదేశ్ బాగా ముందుకు పోవటానికి అవకాశం ఉంటుంది. అందువల్ల మనం small scale industries, cottage industries గురించి హెచ్చు మొత్తాలు కేటాయించుకొని స్థాపించుకోవాలి.

ఖాదీబోర్డు ఉన్నది. అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నాము కాని ఖాదీ కమీషన్ అని వేరే ఢిల్లీలో ఒకటున్నది. దీనికి దానికి conflict ఎందుకు ? ఖాదీ అభివృద్ధికి అదే బాగుంది అంటే ఖాదీ బోర్డున్నా తీసివేయవచ్చును కదా ! ఇక్కడున్న పరిస్థితులకు అనుగుణ్యంగా ఖాదీ బోర్డును స్థాపించి అభివృద్ధి చేసుకోవాలనుకున్నప్పుడు ఖాదీ కమీషన్ ఇందులో మళ్ళీ కల్పించుకోవాని ఈ విచిత్ర వ్యవహారం ఎందుకో అర్థం కావడంలేదు. లేక దేశాని కంతకీ ఒకే ఖాదీ కమీషన్ ఉండాలని నిర్ణయం

చేస్తే మళ్ళీ స్టేట్సులో ఖాదీ బోర్డులు ఎందుకు ? గ్రామాలకు సంబంధించి industries అభివృద్ధి చేసుకొనుటకు ఎన్నో ఉన్నవి. వాటిని గురించి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ఖాదీ కమిషన్‌కు, ఖాదీ బోర్డుకు ఉన్న conflicting ideas తొలగించాలి. మా జిల్లాలో చూస్తున్నాము. సన్న నూలు బట్టకు ఖాదీ కమిషన్‌ది అధికారం. లోకల్‌గా ఎక్కడా దొరకదు. ఆ బట్టను ఉపయోగించుకొందామా అంటే దొరకకుండా ఉన్నది. ఖాదీ కమిషన్ తయారుచేసే బట్ట ధర పెరుగుతున్నది. అనవసరమైన expenditure కల్పించుకొని ఖాదీ అందుబాటులో లేదు అనే పేరుకు దారి తీస్తోంది. మంత్రిగారు బాగా ఆలోచించి ఖాదీ కమిషన్ ఉండటం మంచిది అనుకుంటే ఖాదీ బోర్డును abolish చేయండి. లేక ఖాదీ బోర్డు ద్వారా ఆంధ్రదేశంలో ఖాదీ పరిశ్రమను అభివృద్ధి చేసుకొందామని ఉంటే ఖాదీ కమిషన్‌కు కనీసం మన బార్డర్సు దాటి ఉండమనండి. దీనిలో అడుగు పెట్టవద్దని సలహా ఇవ్వడం మంచిది.

రాష్ట్రంలో ఎక్కడ ఏ పరిశ్రమ పెట్టాలనేది ఒక పరిశీలన చేయాలి. Master Plan తయారు చేయాలి. శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో రెండుమూడు కోట్ల విలువగల jute తయారవుతుంది. కాని ఆ jute ను కంట్రోలు చేసేది మనం కాదు. కలకత్తాలో ఉన్న జ్యూట్ మర్చెంట్సు కంట్రోలు చేస్తున్నారు. ఈ సంవత్సరం ధర తగ్గింది అంటే జ్యూట్‌లో తయారయిన గోనెసంచులు గాని, ట్వైన్ గాని వాటి ధర మాత్రం తగ్గటంలేదు. కేవలం ఆ మర్చెంట్స్ మెర్సీమీద ఆధారపడి ఉన్నది. కలకత్తా నుంచి జ్యూట్ మర్చెంట్సు యొక్క ఏజంట్సు పదిమంది ఏకమై వచ్చి జ్యూట్ ధరను కంట్రోలు చేసి ఎక్కువ ధర లేకుండ చేస్తున్నారు. రైతులు జ్యూట్‌ను నిలవచేసే అవకాశం లేనందున ఏదో ఒక ధరకు ఇవ్వక తప్పదు. టి. టి. కృష్ణమాచారిగారి వద్దకు డెప్యుటేషన్ వెళ్ళి చెప్పితే పరిస్థితులన్నీ వారు సానుభూతితో విన్నారు. మేము డెప్యుటేషన్ వెళ్ళిన మూడవ రోజుననే పార్లమెంటులో చెప్పారు. శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో Short staple jute పండుతుంది. మార్కెటు ఉన్నది. Export చేస్తున్నారు. సరైన రేటు ఇవ్వవద్దా అని చెప్పిన తరువాతకూడ మళ్ళీ 15, నెల రోజులలో మర్చెంట్సు కంట్రోలుక్రింద వచ్చేసింది. ముఖ్యంగా ఈ industries కొద్దిమంది వ్యక్తుల స్వాధీనంలో పెట్టుకొని దేశాన్ని ఎటువంటి దారిద్ర్య స్థితికి తీసుకువెళ్లుతున్నారనేది చూస్తే భయం కలుగుతోంది నలుగురు మర్చెంట్సు కలకత్తాలో కూర్చొని కొన్ని లక్షల ఎకరాలలోని పంటను కంట్రోలు చేస్తున్నారు. ఈ సంవత్సరం ధర ఒకసారి తగ్గుతుంది. వచ్చే సంవత్సరం పెరుగుతుంది. ఈ తగ్గటానికి, పెరగటానికి కారణం ఏమిటి ? దీనికి మార్గాలు యోచన చేయకుండ వ్యాపారస్తుల మీద వేలకొలది, లక్షలకొలది రైతాంగం యొక్క జీవితాలను విడిచిపెట్టుట అన్యాయం. ఈ private industries వల్ల దేశానికి మేలు చేకూరుతుంది అంటే

విశ్వాసం లేదు. ఈ వ్యాపారస్థులు 200 కోట్లు incometax కట్టలేదంటే వారికి ప్రభుత్వంలో ఎంత పలుకుబడి ఉందో అర్థం అవుతుంది. దానివల్ల దేశం అభివృద్ధి కాదు. 2,500 రు; 3,600 రు; ఆదాయమునకు మించిన భూమి ఎవరికీ ఉండకూడదని ఒక శాసనము చేశాము. కాని, ఇండస్ట్రీస్‌లో మేనేజింగ్ డైరెక్టర్‌కు నెలకు పదివేల రు. జీతం, ఇంకా ఇతర అలవెన్సులు ఇవ్వటానికి మనం అవకాశాలు ఎందుకు ఇస్తున్నామో అర్థం కావటంలేదు. ప్రయివేట్ వారికి ఇండస్ట్రీస్ ఎందుకు. ప్రభుత్వమే ఇండస్ట్రీస్ నడపవలెను అంటే. అందుకు మన ఉద్యోగస్థులు సిద్ధంగా లేరు. ఇండస్ట్రీస్‌ను మన ఉద్యోగస్థులు నిర్వహించలేకపోతారేమో అనే భయం ఉన్నది. నేను ఎస్టిమేట్స్ కమిటీలో ఉండి చూశాను మన మైనింగ్ కార్పొరేషన్ విషయంలో సీనియర్ మోస్ట్ ఆఫీసర్స్ అంతా ఉన్నారు. ఎస్టిమేట్స్ కమిటీ రిపోర్టు వస్తుంది. ఆ డిటెయిల్స్ చెప్పదలచుకోలేదు. అయితే ఇండస్ట్రీస్ నిర్వహించటంలో మన సీనియర్ మోస్ట్ ఆఫీసర్స్ అట్టర్ ఫెయిల్యూర్ అని చెప్పటంలో అతిశయోక్తి లేదని చెబుతున్నాను. అందులో మన ఉద్యోగస్థులు ఇంకా ట్రయినింగ్ కాలేదు. అందులో ఉన్న లోతుపాతులు వారికి తెలియవు. ఏ విధంగా యీ వ్యాపారం నడిపించుకోవాలో అది వారికి తెలియదు. సుగర్ ఫ్యాక్టరీస్‌కు కూడ ఎస్టిమేట్స్ కమిటీ వెళ్ళి చూసింది. మన ఆఫీసర్స్ అక్కడ ఉన్నారు. అందులో ఉన్న లోతుపాతులు, వాటిని ఎట్లా మేనేజ్ చేయాలి అనేది వారు తెలుసుకోలేని పరిస్థితి ఉన్నది. కనుక కొంతమంది ఆఫీసర్స్‌ను అవసరమైతే ఇతర దేశాలకు పంపించి, ట్రయినింగ్ ఇప్పించాలి. కేవలం అతడు ఐ. ఎ. ఎస్. పాసైనంత మాత్రమున అతన్ని యీ ఫ్యాక్టరీస్‌లో వేస్తే ప్రయోజనం లేదు. ఆయన అక్కడ చక్కని ఎడ్మినిస్ట్రేటర్ కాదు సరికదా, ఉత్తి విజ్ఞానాన్ని మనం పాడుచేస్తున్నామేమో నన్న భయంకూడ నాకు కలుగుతుంది. మన ఇండస్ట్రీస్ విషయంలో మనం చాలా జాగరూకతతో ఉండాలి. ప్రయివేట్ ఇండస్ట్రీస్ వద్దు అనే స్థితిలో యీనాడు మనం లేము. ఎందుకంటె మనం ఇండస్ట్రీస్ నడుపుకొనే పరిస్థితిలో లేము. ప్రయివేట్ ఇండస్ట్రీస్ మనం ఇచ్చినపుడు, వాటిలో ప్రభుత్వం షేర్స్ 10 పర్సెంట్, 15 పర్సెంట్ పుచ్చుకోవటం అవసరం. మన ఆఫీసర్స్ వాటిల్లో తరిఫీదు పొందటం అవసరం. ఇతర దేశాల నుండి వచ్చినవారి దగ్గర మన వారు తరిఫీదు పొందటం అవసరం. మనం పెద్దపెద్ద ఇండస్ట్రియలిస్ట్సుకు ఎన్నో సదుపాయాలు కలుగజేస్తున్నాము. రైతు ఇంత పంపుతో నీరు తెచ్చుకొంటాను; ఆ నీటితో రెండు పంటలు పండించుకొంటాను అని అంటే, మనం ఏదో పెద్ద ఇండస్ట్రీ పెట్టుకోవాలి కాబట్టి మనం ప్రొడ్యూస్ చేస్తున్న విద్యుచ్ఛక్తిని ఆ రైతుకు ఇవ్వకుండా, ఇండస్ట్రీ వైపుకు డైవర్ట్ చేస్తున్నాము. మనం రైతులకు విద్యుచ్ఛక్తి ఇవ్వటంలేదు. ఒకడు లక్షాధికారి, కోటీశ్వరుడని ప్రపంచానికి తెలిస్తే చాలు అతనికి కార్పొరేషన్

ద్వారా డబ్బు అప్పు ఇస్తున్నాము. అతడు తన డబ్బు లేకుండా ఇండస్ట్రీ స్థాపన చేసుకొంటున్నాడన్న సంగతి అందరికి తెలుసు. దానికి సహాయం మనం చేస్తున్నాము. వారికి కావలసిన సదుపాయాలు చేస్తున్నాము. అటువంటప్పుడు మనం ఎంతవరకు వారిపైన మన మనిషిని పెట్టాము? వారి తప్పులు కనిపెట్టటానికి మన సూపర్‌విజన్ ఎంతవరకు మనం అక్కడ పెట్టాము? అన్నది చూడటంలేదు. ఆవిధంగా చేస్తే ప్రయివేట్ ఇండస్ట్రీ చాలా మంచిది. కొన్నాళ్ళవరకు ఉండాలి. రాజమండ్రి పేపర్ మిల్ గురించి అనేక అభిప్రాయ భేదాలు దేశంలో వచ్చాయి. కేబినెట్‌లో సంజీవరెడ్డి గారు తీసుకొన్న నిర్ణయం మంచిదేనని మేము భావించాము. ఎందుకంటె, ఆరు కోట్ల రు. లు మనం దానిలో పెట్టి, దానికి తగిన లాభం మనం దానినుండి పొందే పరిస్థితి లేనప్పుడు — అది ప్రయివేట్ మేనేజ్‌మెంట్‌కు అప్పగించి, అక్కడ పెట్టదలచుకొన్న ఆరు కోట్ల రు. లు రైతులకు కావలసిన చిన్నచిన్న ప్రాజెక్టుల కొరకు, మైనర్ ఇరిగేషన్ కొరకు — లేదా మన ఇండస్ట్రీస్ మంత్రిగారు ఆ 6 కోట్ల రు. లు పట్టుకొని ప్రతి బ్లాక్‌లో ప్రతి గ్రామంలో మీడియమ్ ఇండస్ట్రీ, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ, కాటేజ్ ఇండస్ట్రీస్ కొరకు ఖర్చు పెడితే హెచ్చు ప్రయోజనం ఉంటుందని భావించబడింది. కాబట్టి ఆ 6 కోట్ల రు. ఇండస్ట్రీస్ మంత్రిగారు చేతబట్టుకొని ప్రతి బ్లాక్‌లో, ప్రతి గ్రామానికి ఒక స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ, ఒక కాటేజ్ ఇండస్ట్రీ స్థాపించినట్లయితే ఎంతోమంది నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది. మనం సోషలిస్టిక్ పేట్రన్ ఆఫ్ సొసైటీని స్థాపించుకొంటున్నాము. కాబట్టి ఇండస్ట్రీస్‌లో, ఫాక్టరీలలో పనిచేస్తున్న లేబరర్స్ "ఆ పరిశ్రమ నాది; ఆ ఫ్యాక్టరీ నాది; నేనుకూడ అందులో భాగస్వామిని" అని అనుకొనేవిధంగా కొంత పర్సంటేజ్ షేర్స్ వారికి ఎలాట్ చేస్తే, వారిలో ఒక తృప్తి కలుగుతుంది. అందువల్ల లేబర్ స్ట్రయిక్స్‌వల్ల ఇండస్ట్రియల్ అభివృద్ధికి ఆటంకం లేకుండా లేబరర్స్‌కు కూడ అందులో కొన్ని షేర్స్ ఇచ్చిన వారినికూడ అందులో భాగస్వాములుగా చేసి వారికి కొన్ని రక్షణలు కల్పించటం అవసరము. ప్రయివేట్ ఇండస్ట్రీస్‌లో గాని, గవర్నమెంట్ ఇండస్ట్రీస్‌లో గాని, కో-ఆపరేటివ్ ఇండస్ట్రీస్‌లో గాని — వాటిమీద మంచి విజిలెంట్‌గా మన ఆఫీసర్స్ కూర్చొని సరైన బందోబస్తుగా వ్యవహరిస్తే వాటిల్లో ఇప్పుడు ఎవాపరేట్ అవుతున్న డబ్బు కొంతవరకు మనం అరికట్టటానికి అవకాశం ఉంటుంది అని మనవి చేస్తున్నాను. సిమెంట్ మొదలైన కంట్రోల్డ్ కమోడిటీస్ ప్రజలకు అందించటానికి ప్రయివేట్ పర్సన్స్‌ను డిపో హోల్డర్స్‌గా ఎందుకు పెట్టాలి? వారు చేస్తున్న ఘనకార్యం ఏమిటి? వారు ఇస్తున్న కంట్రిబ్యూషన్ ఏమిటి? దానివల్ల జిల్లాలలో ఎవరికి సిమెంట్, ఇతర కంట్రోల్డ్ కమోడిటీస్ దొరకక చాలా బాధ పడుతున్నారు. ప్రభుత్వం లక్షల రూ. లు [illegible] ఫ్యాక్టరీలకు అప్పు కార్పొరేషన్ ద్వారా ఇస్తున్నది. ఆ ఇండ

స్ట్రీస్‌ను పోషిస్తున్నది. కాని, దాని ప్రొడక్షన్ మధ్యన యీ వ్యాపారస్థుల చేతిలో పెట్టి రైతులకు అందుబాటులో లేకుండా చేస్తున్నారు. మర్చెంట్స్‌కు లైసెన్సు ఇచ్చిన తర్వాత, వారు మాస్టర్స్ అయిపోయి, వారి ఇష్టం వచ్చిన మర్చెంట్స్ చేతిలో పెట్టి రైతాంగానికి కావలసింది ఇవ్వటంలేదు. జిల్లాలలో ప్రజలకు సక్రమంగా సిమెంట్, ఇనుము తదితర కంట్రోల్డ్ కమోడిటీస్ అందించటానికి అక్కడ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రభుత్వం పెట్టింది. లేదా, ప్రభుత్వమే ఒక డిపో నడిపించండి. తప్పులేదు. నాకు సిమెంట్ బస్తా 7 రు. లకు దొరుకుతున్నదనే సంతృప్తి రైతులకు కల్పించాలి. పంద ఎకరాలున్న భూమిగల వానికి 2 వేల రు. అప్పు కావాలంటే, అప్పు దొరకక, బాధపడి వ్యవసాయం చేయలేకుండా పశువులు అమ్ముకొని చస్తున్నారు. కాని ఒక ఇండస్ట్రియలిస్టుకు ప్రభుత్వం లోన్ ఇచ్చి, ఎన్నో సదుపాయాలు అతనికి కల్పిస్తోంది. నేను లక్ష రు. లతో ఇండస్ట్రీ పెడతానంటే 95 వేల రు. లు నాకు అప్పు దొరుకుతున్నది. ఇండస్ట్రియలిస్ట్స్‌కు దేశంలోని బ్యాంక్స్ క్రెడిట్ ఇస్తున్నారు. కాని, వారు దేశానికి మేలు చేస్తున్నారా అంటే లేదు. ఇవాళ దేశంలో ప్రతిదీ బ్లాక్ మార్కెట్ జరుగుతున్నది. ఈ దేశంలో ఇంత మోసం, అపకారం, నష్టం జరుగుతున్నదంటే - అది యీ ఇండస్ట్రియలిస్ట్స్ చేస్తున్న మోసం అని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. దానికి తోడ్పడుతున్న వారంతాకూడ దీనికి బాధ్యత వహించవలసిన రోజు వస్తుందని మనవి చేస్తున్నాను. ప్రయివేట్ ఇండస్ట్రీలోగాని, పబ్లిక్ ఇండస్ట్రీలోగాని, కో-ఆపరేటివ్ ఇండస్ట్రీలోగాని మన ప్రభుత్వ విజిలెన్స్ గట్టిగా ఉండేటట్లు చేసి, అక్కడ లీకేజ్ లేకుండా చేస్తున్నారనే తృప్తి ప్రజలలో కలుగజేయాలని మనవి చేస్తున్నాను. విశాఖ, శ్రీకాకుళం జిల్లాల రైతాంగం యొక్క జీవనోపాధి, ఆర్థిక పరిస్థితి యీ జూట్ పంటపైన ఆధారపడి ఉంది. ఈ సంవత్సరం పంట పోయిందంటే తర్వాత సంవత్సరం జూట్ వేయటం మానేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం జూట్ కంట్రోల్ చేసి ప్రభుత్వ మార్కెట్ ద్వారా యీ జూట్‌ను మర్చెంట్స్ కొనే ఏర్పాటు చేయాలి. లేదా, ప్రభుత్వము 5 లక్షల రు. లు ఖర్చుపెట్టి అక్కడ ఒక జూట్ మిల్లు పెట్టి ఆ రెండు జిల్లాల రైతులను రక్షించమని మంత్రిగారిని ప్రార్థిస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు తమకు నా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : అధ్యక్షా, మన రాష్ట్రం ఇండస్ట్రీస్‌లో వెనకబడింది అని అందరూ చెప్పటం మామూలు అయినది. అంతమంది చెబుతున్నారు; మేము ఎందుకు చెప్పకూడదని ప్రభుత్వంవారు కూడ రెండుమూడు సంవత్సరాలనుండి మనం ఇండస్ట్రీస్‌లో వెనకబడి ఉన్నామని, సెంట్రల్ గవర్నమెంట్ మనకేమీ సహాయం చేయటంలేదని చెబుతూ ఉన్నారు. ఈ సెంట్రల్ గవర్నమెంట్ ఎవరు,

స్టేట్ గవర్నమెంట్ ఎవరు, అని మాకు అనిపిస్తున్నది. సెంట్రల్ గవర్నమెంట్‌కు మన స్టేటు గవర్నమెంట్‌కు మధ్య రోజూ ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తూఉంటాయి. ఇక్కడ అక్కడ కూడ కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంది. సెంట్రల్ గవర్నమెంట్ దగ్గరకు మన మంత్రులు వెడతారు. ప్లానింగ్ కమీషన్‌తో మాట్లాడుతారు. ఇండస్ట్రీస్ కొరకు మీరు కేంద్ర ప్రభుత్వంతో దెబ్బలాడటంలేదు అని అంటే, సెంటర్ ఒప్పుకోలేదు : మమ్మల్ని ఏమి చేయమంటారు అంటారు. కొన్నింటిలో యీ ప్రభుత్వం చేయటంలేదు. సెంట్రల్ గవర్నమెంట్ ఒప్పుకోలేదు అని చెప్పి వాదనచేసే వాతావరణం ఏదైతే సృష్టించారో దానిని పోగొట్టాలనేది నాయొక్క ముఖ్యమైనఉద్దేశ్యము. దేశం అంతటా ఒకే గవర్నమెంట్ క్రింద ప్లానింగ్ కమీషన్ ఆదేశంతో ఇరిగేషన్ ప్రాజెక్టులు ఇండస్ట్రీస్ విషయాలు నడుస్తున్న సంగతి మనకందరికీ తెలిసిన విషయమే. ఎప్పుడైనా మేము వెనుకబడ్డాము అనిగాని, మాకు ఈ సహాయం రాలేదనిగాని చెప్పినట్లయితే మేము recommend చేశాము. Central Government చేయ లేదు అనే జవాబులు మంత్రిగారు చెప్పవద్దని విజ్ఞప్తి చేసుకొంటున్నాను. వారు వ్రాసినటువంటి note లో వీటికి యత్నం చేశాము, Central industries మనకు వచ్చినాయి అని వ్రాశారు. కేవలం గవర్నమెంటు యొక్క ఆందోళన పైనే వచ్చి నట్లుగా credit తీసుకొని account లో వేసుకొని వ్రాసేశారు. మంత్రిగారు individualగా వ్రాశారు అనికాదు. ఆ Credit Government తీసుకొంటున్నారు. ప్రతి విషయముకూడ public అనేటటువంటి ఎంతెంత ఆందోళనచేస్తే ఒకొక్కక్క industry ఇక్కడ ఏర్పాటు అవుతున్నదో తమకు విశదమే. అందుచేత గవర్నమెంటే credit తీసుకోక Public ను కూడ canfidence లోకి తీసుకొని ప్రతివిషయంలో ముఖ్యంగా industries లో opposition parties వారితోకూడ సలహా సంప్రదింపులు చేసుకోవడం మంచిదని నేడు మనవి చేస్తున్నాను. ఈ మధ్యన Large Scale Industries Board అని ఒకటి ఏర్పాటు చేశారు. అందులో ప్రతిపక్షం వారికి కూడ చోటు యిచ్చారు. ఇచ్చినందువల్ల ఏమి లాభం? నేను మెంబరు అయిన తరువాత వెళ్ళాను, ఒక్కటే విషయం అక్కడ చర్చ జరిగింది, ఆ ఒక్క విషయం కూడ మా యొక్క సలహాకు వ్యతిరేకంగా చేశారు. ఆ విషయమై కొంతసేపు అయినతరువాత నేను వస్తాను. పార్టీ సభ్యులుగా ప్రతిపక్షం వారిని వేయవలసిఉంటే పార్టీ సభ్యులుగా మేము యిచ్చిన సలహాకు కొంత విలువ ఉంచవలసి ఉంటుంది. కేవలం అక్కడకు వచ్చి కూర్చునేందుకు కాదు. వేయక వేయక ఒకదానిలో వేశారు. వేసినదానిలో మేము చెప్పిన సలహా ప్రకారం గాక మరొకటి చేసినట్లయితే దానివల్ల ఉపయోగంఉండదు. ఒకవేళ ఆ particular case లో అలాగ అయినప్పటికి కూడ యిటువంటి industries విషయమై

ప్రతిపక్షంవారికి తప్పకుండా ప్రాతినిధ్యం యిచ్చి సలహా సంప్రదింపులు ఎప్పుడూకూడ చేస్తూ ఉండవలసిందని నేను మనవిచేస్తున్నాను. అనేకమైన బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు: Corporations ఏర్పాటు చేస్తున్నారు. చైర్మన్‌లుగా వేస్తున్నారు. మెంబర్లను వేస్తున్నారు. ఎక్కడాకూడ ప్రతిపక్షంవారికి ఏమీ చోటులేదు. అదేమీ న్యాయంకాదు. ఇది ఎక్కడి ప్రజారాజ్యం అవుతుంది? వారు 180 మంది ఉంటే మేము (ప్రతిపక్షవారు) దగ్గర దగ్గర 120 మంది ఉన్నాముగదా! ఉన్నప్పుడు ఆ నిష్పత్తిలో చైర్మన్‌లను appoint చేసేటప్పుడుగాని, మెంబర్లను appoint చేసేటప్పుడుగాని ప్రాతినిధ్యం యివ్వకపోయినట్లయితే 10 సూత్రాలు మంత్రులు నుంచుని యిది ప్రజారాజ్యం ప్రజారాజ్యంఅని చెప్పినట్లయితే-ఆ మాట మాకంటి వారికి చాల hollow గా వినిపిస్తుంది. ఆ మాట మాట్లాడినట్లయితే ఆ మాటలో బరువు ఉండాలి. ఆ మాటలో ఘనత ఉండాలి. ఆ మాటలో విలువ ఉండాలి. అది పోతుంది. ప్రజారాజ్యం అని చెప్పేటప్పుడు ప్రజలకు సంబంధించినటువంటి ప్రజలకు సంబంధించినటువంటి ప్రతినిధులు 120 మంది 180 మందికి ఎదురుగా కూర్చున్నప్పుడు వారికి ఏ Board లోను, ఏ Corporation లోను chairmanship లేదు, member ship లేదు. ఏమి టని అడిగితే adding insult to injury లాగా మేము పెద్దమనుష్యులు అయినటువంటివాళ్ళను వేశాము అన్నారు. పెద్ద మనుష్యులు అనేటటువంటివారు మరెక్కడా లేరు. వారు ఒక చోటే exclusive గా పుట్టిన పొట్టురుగా, ఈ attitude అంతా మార్చుకోవాలి అని మనవి చేస్తున్నాను. కేవలం రాజకీయదృష్ట్యా నేను మాట్లాడడం లేదు. మన రాష్ట్రం అభివృద్ధి కావాలనే టట్లయితే భారతదేశం ముందుకు వెళ్ళాలనే టట్లయితే దేశంలో ఎవరెవరికి అయితే ఊహాపోహాలు ఉన్నాయో, యావన్మంది కలిసి ఈ రథాన్ని ముందుకు తీసుకు వెళ్ళాలి. లేకపోతే దొంగఎద్దులు తీసుకువెళ్ళిన బండిమోస్తరుగా దొంకలలోనో పుంతలలోనో అది పోతుందని మనవిచేస్తున్నాను. కేవలం పార్టీ మీద ఆధారపడడం న్యాయంకాదు. అధికారం మీ పార్టీకి వచ్చింది, మెజార్టీ వచ్చింది. కాని సలహా సంప్రదింపులలో ఎప్పుడూకూడ ప్రజలను, ప్రజా ప్రతినిధులను యితర పార్టీలను మరచిపోకండి అని మనవిచేస్తున్నాను. ఇది ఎవరి మెజారిటిలో ఉన్నప్పటికి [illegible] గమనించవలసిన విషయం. అలాగ ఉన్నట్లయితేనే యిది ప్రజారాజ్యం అవుతుంది. లేకపోతే అది కేవలం మెజారిటీ రాజ్యం అవుతుంది. Dictatorship of the Majority అవుతుంది. ఎక్కడో చైనాలో dictator ఉన్నాడు, పాకిస్తాన్‌లో dictator, రష్యాలో dictator అని మనవాళ్లు పదిమారులు అక్కడక్కడ ఉపన్యాలు యిస్తే ఉపన్యాసాలయొక్క విలువకూడ పోతుంది. కేవలం మెజారిటియొక్క dictation అయినట్లయితే ముఖ్యంగా opposition లో ఉన్నవారి సంఖ్య బలం చాలా హెచ్చుగా

ఉన్నప్పుడు ఇదంతా జాగ్రత్తగా పరిశీలించవలసిన వ్యవహారం అని మనవి చేస్తున్నాను. Industrial Units start చేశారు. వాటి విషయమై అనేక పర్యాయములు ప్రశ్నలు వస్తున్నాయి. ఈ industrial units కు కావలసిన raw material supply చేయడానికి ప్రప్రథమంలో గవర్నమెంటు వారు వాగ్దానం చేశారు గాని ఏ వాగ్దానం కూడ వారు నెరవేర్చుకోలేదు. సెంట్రల్ గవర్నమెంటు కూడా చెప్పారు. Industrial units కు one year production కు సరిపోయినటువంటి raw material మొట్ట మొదట supply చేస్తాము అన్నారు. ఏమీ లేదు. ఇటు electricity కి మొట్టమొదట ఇచ్చారు. Agreement లో వ్రాసిన rate వేరు. తరువాత గవర్నమెంటు మార్చేస్తాము అన్నారు. ఇది ఏమి న్యాయంగా ఉన్నది? Agreement లో ఒక rate యిచ్చి తరువాత హెచ్చు చేయడం వీరు agreements వ్రాయిస్తున్నారు. Industrial units అద్దెల కోసమని మార్వాడీ కూడ ఆమోస్తరైన agreement, one sided agreement, వ్రాయడు. Tenants విషయమై ఏ landlord కూడ ఆ మోస్తరు agreement వ్రాయడు. ఏమంటే అది గవర్నమెంటు. ప్రతిదీ అలాగే అనడం tenant మాత్రం ప్రజకాదా? ఒక agreement ప్రకారంగా వచ్చినటువంటి వాడికి, వాడియొక్క agreement వెంటవెంటనే వీళ్ళకు తోచినట్లు మార్పు చేసుకునే హక్కు ఉన్నదని చెప్పి మార్పు చేయడం Industrial Estates కు వాళ్ళ tenants ఉండవలసిన షరతులు అవి ఎంత one sided గా ఉన్నాయో తాము చదివినట్లయితే చూస్తారు. ప్రజారాజ్యంలో అంత one sided గా ఉన్నట్లయితే ఎలాగ అని మనవి చేస్తున్నాను. ఇది మొట్టమొదట మంత్రిగారి దృష్టికి తీసుకవచ్చి అందులో ఉన్న వంగతులు వ్రాస్తే నేను పరిశీలిస్తున్నాను అని చెప్పారు. కేవలం పరిశీలించడం కాదు sense of equality ఉండాలి, ఎంత గవర్నమెంటు అయినప్పటికీ. Land lord గా మీరు industrial unit వాడికి అద్దెకు ఇచ్చినప్పుడు వాడు tenant గా వచ్చినప్పుడు యిద్దరూ కూడ eye of law లో equal గా ఉన్నట్లు గ్రహించి, ఆ agreements అన్నీ మార్చాలి అని మనవి చేస్తున్నాను. మేము గవర్నమెంటుకే కట్టాము. మీకు యిష్టమైతే యిందులో ఉండు లేకపోతే పో అన్నట్లయితే—ఎందుకు ఈ సభ లోకి వచ్చి, మేము industrial development చేయడం కోసం యిన్ని పనులు చేస్తున్నాము; Industrial units కట్టాము అని చెప్పేటట్లయితే దాని యొక్క value అంతా పోతుంది. Pre-Victorian type of mind తో వ్రాసిన agreements అన్నీ రద్దు చేయవలసిందని, landlords, tenant కూడ equals అనే ఉద్దేశ్యంతో గవర్నమెంటు తిరిగి వాటన్నిటిని వ్రాయవలసిందని మనవి చేస్తున్నాను. Industrial advisers, Engineers అని వేస్తున్నారు.

నేను వ్యక్తిగతంగా ఎవరి మీద ఏమి చెప్పలేదు. నేను కొన్ని industrial estates కు వెళ్ళినప్పుడు, అందులో ఉన్న tenants చెప్పిన దానిని బట్టి, నాకు కనిపించినటువంటిది, Industrial Engineer అని ఎవరి charge లో యిది పెడుతున్నారో వాళ్ళంతా చాల autocrats గా ఉండి, వాళ్ళంతా ఏమి అనుకుంటున్నారు అంటే industrial units అద్దెకు తీసుకున్నటువంటి industrials అంతమంది కూడి తమ తాబేదారుల క్రింద ఆలోచించుకుంటున్నారు. తాము చెప్పిన మోస్తరుగా వీరు కూర్చోవాలి. తాము చెప్పిన మోస్తరుగా నిలుచోవాలి. వారు electricity యిస్తే పుచ్చుకోవాలి. నీరు యిస్తే పుచ్చుకోవాలి లేక పోతే లేదు అనే విధానం ఉన్నది గాని వారు కూడ గౌరవమైన మనుష్యులు. భారతీయులు ఆంధ్ర దేశ పౌరులు, గవర్నమెంటు యొక్క ఉదార మైన ప్రజా అభ్యుదయ కార్యక్రమాలలో పాల్గొంటున్నటువంటి ఉత్పత్తి దారులు అనే బుద్ధి అక్కడెక్కడా కన్పించడం లేదు. కాబట్టి మంత్రిగారు తమ పర్యటనలో వెళ్ళినప్పుడల్లా వారికి కూడ గౌరవం యిచ్చి equal గా treat చేయవలసిందని వాళ్ళకు instructions యివ్వవలెనని నేను మనవి చేస్తున్నాను. Industrial Engineers గా వేసిన వారికి technical qualification ఉండి వేస్తారా? ఉండక వేస్తారో నాకు అర్థం కాలేదు. ఒక చోట technical qualification ఉన్నవాడు ఉంటాడు. ఒకచోట B. Sc., Chemistry వాడే industrial estate కు Engineer గా ఉంటాడు. ఈ విషయంలో కూడ అన్నిచోట్ల సమానమైన పద్ధతిలో వేసినట్లయితే Industrialists కు ఉన్న యిబ్బందులన్నీ అతను సరిగా అవగాహన చేసుకునేందుకు అవకాశం వస్తుందేమోనని మనవి చేస్తున్నాను. ఇదివరలో కూడ ఒక పర్యాయం మనవి చేశాను. Director of Industries Office యిక్కడ ఉన్నది. చాల హెచ్చుమంది యిక్కడ ఉన్నారు. ఇక్కడ అన్నీ కూడ బాగా concentrate అవడంవల్ల, rules, సరిగ్గా ఉన్నాయో, లేవో తెలియకపోవడంవల్ల, discretionary powers చాల ఉండడంవల్ల యిక్కడికి వచ్చినటువంటి వారికి ఆర్థికంగా చాల కష్టమైపోతున్నది. వ్యయం అవుతున్నది. చాల వ్యయప్రయాసలు అవుతున్నాయి. గుమ్మం గుమ్మం దగ్గరకూడ వ్యయాలు చాల హెచ్చు అయిపోతున్నాయి. Special గా కమిటీ వేసి, యిప్పుడున్నటువంటి యిబ్బందులు — ఎవరెవరైతే Industries Department వస్తున్నారో వాళ్ళ తాలూకు representatives అంతమంది చెప్పేది విని, తగినటువంటి సంస్కరణ చేస్తారని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. Industries అనేవి చాల అభ్యుదయంతో కూడుకొన్నవే గాక, చాల ధనంతో కూడుకొన్నవి. కనుక యివి ఎవరి చేతులలోను ఉండకూడదు. 'నేను Industries office కు వెళ్ళాను ఈ పని అయిపోతుంద'ని చెప్పగలిగినటువంటి మనిషి, ఎవరూ ఉండకూడదు అని మనవి

చేస్తున్నాను. ఇది ఢిల్లీలోకూడ ఉన్నది. ఈ యిబ్బంది అంతా కొంతవరకు నాకు అనుభవం ఉన్నది. ఇక్కడ ఆమో స్తరుగా ఉన్నది. నేను ఎవరి పేర్లు ప్రత్యేకంగా చెప్పడంలేదు. ఈ ఊళ్ళో Tajmahal Hotel అని ఒక hotel ఉన్నది. ఆ hotel లో ఒక ఆసామి ఉన్నాడు. ఆ ఆసామి ఎక్కడికి వెళ్ళినప్పటికీ, నేను వెళ్ళితే తప్పకుండా పని అయిపోతుంది అంటాడు. ఆయనేమి officer కాడు దీనికి ఏమీ సంబంధంలేదు. Office లో అతనికి ఉన్నటువంటి hold ఏమిటో? Permanent tenant గానే Tajmahal Hotel లో ఉంటాడుట. మంత్రిగారు ఈ విషయం వాకబ్ చేస్తే చాల బాగా ఉంటుంది. మనవాళ్లు యిచ్చినటువంటి కోటాలు అన్నికూడ follow up లేదు. ఇదివరలో stainless steel విషయమై యిక్కడ ప్రశ్న వేసిన సందర్భంలో మంత్రి గారు చెప్పారు. తప్పకుండా, వారేవిధంగా use చేస్తున్నారనేది కనిపెట్టాలి. అలా కనిపెట్టకపోయినట్లయితే మనం చేసిన policies అన్నీ వ్యర్థమవుతాయని ప్రత్యే కంగా చెప్పనక్కరలేదు.

ఇక, Small Scale Industries యొక్క development కు సంబం ధించి సెంట్రల్ గవర్నమెంటు చాలా మైజిర్లీగా - వ్యవహరిస్తున్న దనుకున్నా. మనకు వచ్చే కోటాలు సరిగా డిస్ట్రిబ్యూట్ అవుతున్నాయా, కేవలం బ్లాక్ మార్కెట్లో అమ్ముకోవాలని కొంతమంది బోర్డు మాత్రం బయట పెట్టి, ఒక మనిషిని అక్కడ పెట్టి, కోటా యిటు రాకముందే అమ్మేసే వారికి యిస్తున్నారా? అనేదానికి follow up body వుండాలని నేను మనవి జేస్తున్నాను. ప్రతి కంట్రోల్డ్ కమొడిటీకి యిలా చేయకపోయినట్లయితే, 'మేము యిదంతా ప్రజలకోసం చేస్తున్నాం' అని మీరు వ్రాసు కున్నట్లయితే - నిజమే, కాగితంపై అలానే కనిపిస్తున్నది. కాని, వాడుకలో మాత్రం ఛానెల్స్ అన్నీ వెళ్లి సముద్రంలో కలిసినట్లుగా ఈ కోటాల యొక్క లాభం అంతా కూడా తిరిగి బ్లాక్ మార్కెటీర్స్‌కి వెళ్ళిపోతుంది. ఇంక వాడి చేతికి వెళ్ళిన దానికి సేల్సు టాక్సు రాదు, యిన్‌కమ్ టాక్సు రాదు. అంతేకాదు, ఒరిస్సా ఎక్స్ - చీఫ్ మినిష్టర్‌గారు మూడువేల కోట్ల రూపాయిలతో పారలెల్ గవర్నమెంటు రన్ అవు తున్నది అని చెప్పారు. మూడువేల కోట్ల రూపాయలు ఆ విధంగా వుండడం చేత ఆ భారం అంతా ప్రజలపై పడుతున్నది. తోకలేని గాలిపటంలాగా, దీనిని పూర్తి చేయడానికి తిరిగి టాక్సు, టాక్సు అంటారు. అందుచేత. ప్రతి మినిస్టరూ, అగ్రి కల్చర్ మినిష్టర్ కానివ్వండి, మరొకరు కానివ్వండి, అంతా వుత్పత్తి అయ్యే పదార్థా లతో సంబంధం వున్నవారంతా ఇదంతా తమ చేతిలో వున్నది కాబట్టి రెస్పాన్సిబిలిటీతో బిహేవ్ చేస్తే తప్ప లాభంలేదు. లేకపోతే కొంత డబ్బు బ్లాక్ మార్కెటీర్స్ చేతి లోకి వెళ్ళిపోతుంది దేశం మొత్తం మీద ఒక పారెలెల్ గవర్నమెంటు రన్ అవుతూ

వుంటుంది. అంతేకాదు. వాడు పొట్టనే పూరుకోడు. కుటుంబాన్ని సంరక్షణ చేసుకుంటూ వుండడంతో సంతృప్తి వుండడు. బ్లాక్ మార్కెటీర్ అనేవాడు ఒక పెద్ద ఆర్గనైజేషన్. ఈమధ్య లక్నోలోనో, ఎక్కడనో బెగ్గర్స్ అంతా కూడా ఒక రూలు పాస్ చేశారట. ఏమని? ఎక్కడా కూడా అయిదు నయాపైసలకు తక్కువ పుచ్చుకోడానికి వీల్లేదని. ఆవిధంగా బ్లాక్ మార్కెటీర్ అనేవాడు పారలెల్ గవర్నమెంటు నడుపుతాడు. ఎలాగా, వారు చెప్పినట్లుగా ఆఫీసు నోటింగ్ వస్తుంది. Export చేయడానికి లాభం - export కావాలనే గవర్నమెంటుకు వుంటుందిగదా - ఆఫీసు నోటింగ్ అలానే వస్తుంది. Export చేస్తారు గాని యిన్సెంటివ్ కావాలి. ఏమిటి యిన్సెంటివ్? లాభం పుచ్చుకోవడం కాదు. వచ్చిన లాభంపై యిన్‌కం టాక్సు కొట్టివెయ్యాలి. దీనిపై ప్రభుత్వం యేమనుకుంటుంది? 'Export drives క్రింద మేమిదంతా చేస్తున్నాం' అని వారి అభిప్రాయం. లేదు, ఈ మూడు కోట్ల రూపాయిలు వాడు నడుపుతాడు. అంటే, ఆఫీసులో సూపరింటెండెంట్ దగ్గరనుండీ పారలెల్ గవర్నమెంటు అన్న మాట. వాడు ఆఫీసు నోటింగు అలా తయారు జేసుకుని వస్తాడు. 'Export కోసం మీరు చేశారు కాబట్టి మీకు ఇన్‌కం టాక్సు లేదు అనడం'. ఇచ్చిన యిన్‌కం టాక్సులోనే సగం యిపేజన్ వున్నది. అంతా ఈవిధంగా పోతున్నది. అలా ఆఫీసర్ని capture చేస్తాడు. అంచేతనే ఒరిస్సా ఎక్స్ చీఫ్ మినిస్టర్‌గారు చెప్పారు. పారలెల్ గవర్నమెంటు రన్ అవుతున్నది అని. బ్లాక్ మార్కెటీర్ పారలెల్ గవర్నమెంటును రన్ చేస్తున్నారు అంటే - వాడు ఈ హోదాలను అందరినీ, ఒకప్పుడు మంత్రివర్గంలో వున్నవారిని, ఆఫీసులో వున్నవారిని, ఎవరెవరయితే ఆఫీసు నోటింగు వ్రాయవలసిన అగత్యం వుంటుందో, వారిని పట్టుకుంటూ పెడతాడు. అందుకే పెద్దపెద్ద హోటళ్ళు, ఢిల్లీలో జనపత్ హోటల్, యిక్కడ తాజ్‌మహల్ హోటళ్ళ వంటివి వున్నాయి. అంటే, ఈ హోటళ్ళలోకి సగంమంది contact కోసం వస్తారు. ఈ బ్లాక్ మార్కెటీర్స్ యొక్క భాగ్యం అంతా వీరిద్వారా ఆఫీసులో నడుస్తూవుంటుంది. ప్రతివారూ జాగ్రత్తగా ఉండాలి. అంచేత ఒకప్పుడు అపోజిషన్ సైడునుండి ఏదయినా మాట వస్తే 'మీరు చెప్పినదంతా వాస్తవమే. లాభం కోసమే మేము చేశాముగదా' అంటారు. ఈ మధ్యలో బింకు తమకు తెలియకుండా పారలెల్ గవర్నమెంటు రన్ అవుతున్నది. అందుచేత, ఈ కంట్రోల్డ్ కమోడిటీస్ పై follow up body ఒకటి ఏర్పాటు చేసుకోవాలి. కావాలనుకుంటే, C. I. D. Special Branch attach చేసుకోమనండి. ఇవి సక్రమంగా వినియోగమవుతున్నదీ, లేనిదీ చూడండి.

ఇందాక పొలిటికల్ సఫరర్స్‌కి భూములిచ్చే ప్రసక్తి వచ్చినది. భూమి లేని వారికి భూములు యివ్వడం కాకుండా వెంటనే అమ్మేసుకునే వారికి యివ్వడం వలన ఈ పాలసీ fail అవుతుందని మనవిజేస్తున్నాను. ఇందాక చెప్పినట్లుగా

కంట్రోల్డ్ కమోడిటీస్పై follow up body ని ఏర్పాటు చేయాలి. పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో మేము వున్నప్పుడు అనేక విషయాలపై questions వస్తూ వుండేవి. డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డ్ కమోడిటీస్ని కొన్ని లాసెన్ విషయంలో, కొన్ని inexplicable sanctions విషయంలో అడిగితే, మూడేళ్లు అయిపోయింది రికార్డ్సు లేవు అంటారు. ఈ మోస్తరుగా జరుగుతూ వున్నది. ఈ విషయంలో వేక్‌ఫుల్‌గా, విజిలెంట్‌గా వుండకపోయినట్లయితే మన ప్లాను డబ్బు అంతా దండుగ అయిపో తుంది. మూడవ ప్లానులో 16,500 కోట్లు రూపాయిలు ఖర్చు అవుతున్నది. అది స్టేటా, సెంటరా అని కాదు. చివరికి డిస్ట్రిబ్యూటరీస్, చిన్న చిన్న రివలెట్స్ ఏవిధంగా కంట్రోల్ చేస్తామో, ఆవిధంగా చేస్తూ చాలా కేర్‌ఫుల్‌గా వుండాలని నేను మనవి జేస్తున్నాను.

ఇంతకు ముందు నేను మనవిచేసినట్లుగా, మీరు నియమించిన కార్పొరేష న్లలో అపోజిషన్‌వారికి మెంబర్‌షిప్పు యివ్వాలి. ఆ సూచనను త్రోసిపారెయ్యవద్దు. ఎప్పుడయితే అపోజిషన్‌వారు దగ్గర వుంటారో అప్పుడు మీరు అట్టే తప్పు చేయ రనే నిర్ధారణ వున్నది. మోటార్ కార్‌కి బ్రేకువలె అపోజిషన్ వుపయోగపడుతుంది. కారును యిష్టంవచ్చినట్లుగాకుండా సరిగా తీసుకెడుతుంది. అపోజిషన్ యొక్క ఫంక్షన్ మోటార్ కారుకి బ్రేకువంటిది. అపోజిషన్ వుండటం వలన మీ బలం హెచ్చవుతుందని మనవి చేస్తున్నాను. మీరు తప్పుత్రోవలో వెళ్ళకుండా అవుతూ వుంటుంది. పరిశీలన ఉంటుంది. మీ రాజ్యం మీరు చేసుకోవచ్చు. ఆ విధంగా చేయండని మనవి చేస్తున్నాను.

మైనింగ్ కార్పొరేషన్ వచ్చింది. ఈ మైనింగ్ కార్పొరేషన్ ప్రభుత్వం చూస్తుంది అన్నారు. కాని నిజానికి ఎవరు చూస్తున్నారు. లీజుపెట్టరా, లేదా; కం ట్రాక్టర్సుకు యిచ్చారా. లేదా. ఈ పద్ధతి ఎందుకు వచ్చింది? గవర్నమెంటు అంతగా మేనేజ్ చేయలేమనుకుంటే అంతా ప్రైవేటువారికే యివ్వండి. నేను యిందాక చెప్పినట్లుగా చివరికి దీనినంతా బ్లాక్‌మార్కెటీర్స్ తమ చేతులలో పెట్టు కుంటున్నారు. పేరు గవర్నమెంటుది, రన్‌చేస్తున్నామని సగం కంట్రాక్టర్సుకే యిస్తున్నారు. ఇది న్యాయమైన విషయంకాదు. ఈ పనులు చేయటానికి కార్పొరేషన్ వుండవలసిన అవసరంలేదు అలాగే ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ వచ్చింది. చాలా recent గా అయినప్పటికి, దీనికి చాల ప్రాముఖ్యత వచ్చింది. దీనికి కొద్ది కాలంలో పేరుపొందిన జయంతి షిప్పింగ్ కార్పొరేషన్‌వారు రాగానే దీనికి బ్రహ్మాండమైన ప్రాముఖ్యత వచ్చింది. అప్పటివరకు చైర్మన్‌గా ఉన్న అనిరెడ్డిగారిని ప్రభుత్వం ఆర్డర్ పాస్‌చేసి, 'ఇవాళ వుట్టావు, యివాళ వచ్చి

పోయావు' అని అయిదురోజుల్లో ఆర్డర్ పాస్‌చేశారు. అప్పుడే కొంత ప్రాముఖ్యం వచ్చింది. దీని తర్వాత జయంతి షిప్పింగ్ కార్పొరేషన్‌తో సంబంధం రావడంతో కొంత ప్రాముఖ్యం వచ్చింది. అసలు ఎందుకు వచ్చిందీ, వారు గ్యారంటీ అడిగారు. ఎలా ఎలా గ్యారంటీ ప్రపోజ్ చేశారో, ఎలా యిచ్చారో నాకు అర్థంకావడంలేదు. కాపిటల్ లేని కంపెనీ గ్యారంటీ యిస్తామన్నప్పుడు దీనికి కాపిటల్ ఎంత వుంటుంది? ప్రశ్న వేస్తే; ఒక రోజులో యివ్వవలసిన జవాబుకు, సెషన్ అయిపోవస్తున్నా యిప్పటికీ జవాబు రాలేదు. లేక నేను ఆబ్సెంట్ అయినప్పు డెప్పుడైనా చెప్పే రేమో నాకు తెలీదు. ఇందులో గవర్నమెంటు, కార్పొరేషన్ దాగుడుమూతలాట కొంత. గవర్నమెంటువారిని అడిగితే కార్పొరేషన్‌వారి రికమండేషన్ accept చేశామని, వారు యింకొకవిధంగా యీ విధమైన వాదప్రతివాదాలు కూడా వున్నాయి. కార్పొరేషన్ డబ్బుఅంటే ఎక్కడిది; గవర్నమెంటుది. గవర్నమెంటుది అంటే ప్రజల డబ్బు. అందుచేత, యిందులో దాగుగుడుమూతలతో పనిలేదు. దీనికి మంత్రి గారు చెప్పిన జవాబు సంపూర్ణంగా తప్పు అని మనవిచేస్తున్నాను. అదేమీ ఆటానమస్ బాడీకాదు. వారు pass చేసిన రిజల్యూషన్ ఏదయినా, ఎప్పుడయినా పిలిచి కేన్సల్ చేయవచ్చు. ప్రతి మేజర్ పాలసీలు వారితో కన్‌సల్ట్ చేయవచ్చు. ఇంక వారి ఆటానమస్ ఏమిటి అని? వారు రికమండ్ చేస్తే చేయవచ్చు, లేకపోతే లేదు. లేక ఎప్పుడైనాసరే చిన్నదయినా, పెద్దదయినాసరే ఆ కాగితం పిలిచి 'కాదు' అనడానికి వారికిహక్కువున్నది. అందుచేత, మంత్రులు యిక్కడజవాబులిచ్చేటప్పుడు ఆటానమస్ బాడీ అనే శబ్దం వాడవద్దని మనవి చేస్తున్నాను. అది చాల పర్వెర్టెడ్ యూజ్ అయిపో యింది. అది ఒక కార్పొరేషను, ఆ పేరు దానికియిచ్చాము కాబట్టి. పై కాపిటల్ ఏమైనా వసూలు చేశారా? పై మెంబర్‌షిప్ వుందా? ఏమీ లేదు. మనమే, అది మన డబ్బే. శాసన సభలో విమర్శకు రాకుండా వారి ద్వారా ఖర్చు చేయిస్తున్నాము. కొంత విమర్శ తగ్గు తుందని చేసిన ఏర్పాటు తప్ప ఏవిధమైన ఆటానమీ లేదు. అందులో ఇతరుల డబ్బు లేదు. గవర్నమెంట్ మానేజ్డ్ కాబట్టి ప్రతిదానికీ ప్రభుత్వానిదే బాధ్యతయని చెబుతు న్నాను. రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీకి గ్యారంటీ యిచ్చినప్పుడు ప్రశ్నలు బయలుదేరి నాయి. ఢిల్లీ ప్రభుత్వానికి మనమీద కోపం వచ్చింది. అక్కడ ఫినాన్సు మంత్రిగారు ఒక న్యాయం చూసి యిచ్చాను అన్నారు. ఉత్తరాలు వచ్చాయి. అది చాల గొప్ప కంపెనీ, తప్పకుండా గ్యారంటీ యివ్వవలసిందే అంటే అది చాల గొప్ప కంపెనీ అని నాకుకూడ తెలుసు. వారికి తెలుసో తెలియదోకాని వారి తలిదండ్రులు మాతోపాటు అసహాయోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళినవారే. వారు తెలుసునా లేదా అనేదికాదు ఫినాన్షియల్ రెక్టిట్యూడ్ ఎట్లా వుంది. మన ప్రభుత్వం ఏవిధంగా ఫినాన్స్ డీల్ చేస్తున్నదనే ప్రశ్న గాని మంచివాడని రూల్సుతో సంబంధం లేకుండా గ్యారంటీలు

యిస్తే అది మార్గం అయిపోయి. ఇకముందు దుర్మార్గులకు డబ్బు గ్యారంటీక్రింద, లోన్సు క్రింద యివ్వడానికి అవకాశం వస్తుంది. అందుచేత మేము అడిగాము. అంత మందికీ కూడ కోపం వచ్చింది. అంత గొప్పవాళ్ళు లేరని నాకు ఉత్తరాలు వ్రాశారు. వారు గొప్పవారు కావచ్చు. కాని మన ప్రభుత్వం ఏమి చేసింది ; రూల్సు ప్రకారం ? షేర్ కాపిటల్ లేదు. ఎందుకు ప్రేమ వచ్చిందని కొంతమంది అడిగారు. ఒక మంత్రి గారి తమ్ముడు వున్నారన్నారు. మంత్రులకు సంబంధమైనవారెవ్వరూ ఇందులో లేరని మరునాడే ఒక స్టేటుమెంటు యిచ్చారు. తప్పు చేసినప్పటికైనా తరువాత దిద్దుకో వలసింది, దిద్దుకోలేదు. మరొకరి అబ్బాయి వున్నారు, లేకపోతే ఒక పార్టీ మెంబ రున్నారు. షేరు కాపిటల్ లేనిదానికి గ్యారంటీ యిస్తే మంచిదికాదు. ఇంకా అదంతా తగ్గిపోనేలేదు. ఈ ప్రచారం అంతా అట్లాగే వుండగానే వారు ఈ ప్రభుత్వంలోని వారు మన చేతిలో వున్నారని మరొక అప్లికేషనుతో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొ రేషనుకు వచ్చారు. మళ్లా డబ్బు అడిగారు. 2 కోట్ల 50 లక్షల గ్యారంటీ అడిగారు. మన అదృష్టంకొద్దీ ప్రభుత్వం దగ్గరకు వచ్చిన తరువాత కాన్సిల్ అయిపోయింది. వారు, రికమెండు చేశారని తెలిసిన వెంటనే నేను ఒక ప్రశ్న కూడ పంపించడం జరిగింది. మరి ప్రశ్న చూచే రిజెక్టు చేశారో లేక ప్రశ్న చూడకుండానే, మిగిలినవి కూడ చూడకుండా చేసినట్లే ఇది రిజెక్టు చేశారు. మొత్తంమీద మంచిపని చేశారు. ఈ మాదిరిగా ఇండస్ట్రియల్ కార్పొరేషను వారు రికమెండేషన్సు చేస్తున్నప్పుడు ఏమి జాగ్రత్త తీసుకొంటున్నారని అడుగుతున్నాను. ఆ కార్పొరేషనులో 3_6 మంది ప్రభుత్వ ఆఫీసర్సు వున్నారు. వారు డిస్సెంటింగ్ మినిట్ వ్రాశారా ? ఏమి ప్రాపర్టీ సెక్యూరిటీ యిచ్చారంటే జవాబు లేదు. మంత్రిగారు తెలియదన్నారు. ఎందుచేతఅంటే కార్పొరేషను వ్యవహారం అన్నారు. ఏ సెక్యూరిటీపైన రికమెండ్ చేశారు ? డైరెక్టరు లకూ వారికీ సంబంధం వున్నదా ? సెంట్రలు గవర్నమెంటు 20 కోట్ల క్రెడిట్ ఇచ్చా రన్నారు. సెంట్రలు గవర్నమెంటు యిచ్చిందా ? ఎక్కడ వుంది ? ఇవ్వనే యివ్వలేదు. జరిగిన వ్యవహార మేమంటే - ఆయన తెలివైనవాడవడంవల్ల మన ప్రభుత్వానికి, ప్రభుత్వంలో వున్న వారికి, ఇండస్ట్రియలిస్టులకు తెలియని విషయం తెలుసుకున్నాడు. ఆయన పేరు....జయంతి ధర్మతేజ. జపానులో ఒక షరతు షిప్స్‌మీద వంద పర్సెంటు క్రెడిట్ యివ్వడానికి సిద్ధంగా వున్నదనేది ఆయన తెలుసుకొని సెంట్రలు గవర్న మెంటుకు చెప్పాడు. మనం 15 ఏండ్లనుంచీ తెలుసుకోలేదు. ఆయన తెలుసుకున్నాడు. అందుచేత, ఆయనకు ఆల్ ఇండియా క్రెడిట్ వచ్చింది. ఆ షరతు వారు క్రెడిట్ యిస్తున్నారు ; రెండు షరతులమీద. షిప్స్ వచ్చినతరువాత 7 ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ఖరీదు యివ్వాలని, మన కమోడిటీస్ అన్నీ కూడ ఆ షిప్స్‌లోనే పంపించాలని — వంద పర్సెంట్ క్రెడిట్ కుదిర్చారు. ఇది మన దేశంలో మనం చేసుకోలేని పని

ఆయన పేరున వచ్చి షిప్స్ సప్త సముద్రాలమీద విహరిస్తున్నాయి. అంతవరకు చాల మంచిదే. కాని యిక్కడకు వచ్చి గ్యారంటీ అడిగినప్పుడు షేర్ కాపిటల్ వుందా లేదా అవి చూడాలి. ఇది కేవలం ఆయన క్రెడిట్‌తో సంబంధించినది కాదు. ఆయన చాల మంచివాడని రూల్సుకు వ్యతిరేకంగా గ్యారంటీలు యిస్తే మార్గం అవుతుంది. ఆ మార్గం ఏర్పడితే దుర్మార్గులకు, దగాచేసే వారికి కూడ డబ్బు యివ్వవలసిన పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి అటువంటి పనులు చేయకూడదని ఈ పాయింట్ రెయిజ్ చేశాము ప్రభుత్వం త్రోసేసింది. కాని, వారు ఎందుకు రికమెండ్ చేశారో స్క్రూటినైజ్ చేయాలని మరోమారు కోరుతున్నాను. వారికీ, వీరికీ సంబంధాలు ఏర్పడ్డాయా ? ధర్మతేజ తక్కువవాడు కాదు. ఎక్కడ ఏ సంబంధం వున్నప్పటికీ - నా దగ్గర పని కావలసివుంటే నా తాలూకు వాడికి 5 వేలు, 10 వేల రూపాయల జీతం మీద ఇండియాలో కాకపోతే జపానులోనైనా ఉద్యోగా లిస్తాడు. ఇటువంటి ఏర్పాట్లు ఏమైనా జరిగాయా ? లేకపోతే ఎందుకు యిచ్చారు ? Out of the scope of the activities of the Development Corporation అన్నారు. అవుట్ ఆఫ్ ది స్కోప్ అయినప్పుడు, గవర్నమెంటు ఆఫీసర్సు 3-4 మంది వుండి, డిసెంటింగ్ నోట్ కూడ లేకుండా యిది ఏవిధంగా జరిగింది ? ఈ పర్టిక్యులర్ వ్యవహారం కోసం కాదు నేను చెప్పేది. ఫ్యూచరులో గైడెన్సు క్రింద వుంటుంది. కోట్లకొలది రూపాయలతో వ్యవహారం చేసే సంస్థలలో మెంబర్సును వేసేటప్పుడు కడు జాగ్రతగా వుండాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : వీరు ఎవరితో collaborate చేస్తున్నారో వారికి సహాయం యివ్వాలంటే పార్టీకి సహాయం యివ్వాలి కదా.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : అవుట్ ఆఫ్ ది స్కోప్ అని రికమెండేషనును కాన్సిల్ చేశారు కదా. అవుట్ ఆఫ్ ది స్కోప్ అయినప్పుడు రికమెండేషను క్రింద ఎట్లా వచ్చింది ? ఇందులో ఏదో అంతరార్థం వుండాలి. మన ఆఫీసర్సుకు తెలియక పోవచ్చు, మంత్రివర్గానికి తెలుసుకొనే అవకాశం వుంటుంది. అందుచేత, జాగ్రత్తగా వుండాలని మనవి చేస్తున్నాను. ఖాదీ బోర్డుకు సంబంధించి ఒక నోట్ యివాళ యిచ్చారు. దీనిమీద చాలమందికి కోపం. మాకు చాలమందికి యిష్టం అందులో అయినా మాకు మెంబర్ షిప్ వుందా ? ఖద్దరులో నమ్మకం వున్నవారిని ఒక్కరినీ వేయరు ? నమ్మకం లేనివారిని వేయడంలో ఫస్టు. అందులోని 8 మందిలో మూడు మందికి తప్ప ఖద్దరుమీద నమ్మకం వుంటే ఒట్టు. నేను చెబుతున్నాను

డాక్టర్ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య : ఖద్దరు వేస్తారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: రాజగోపాలచారిగారు మదరాసులో మంత్రి అయేసరికి బ్రాకన్‌బరీ అనో ఎవరో చీఫ్ సెక్రటరీగా వుండేవారు. వీరు మంత్రి అయిన 24 గంటలలో ఖద్దరు సూట్ వేసుకు వచ్చాడు. ఈయన ప్రజంట్ చేశాడు. ఆయన వేసుకున్నాడు. అయితే, నమ్మకం వుండాలి. సంపూర్ణంగా నమ్మకం వున్నవారిని వేస్తే బాగుంటుంది. బోర్డుకు చైర్మను పదవి కాళీగా వుంది. పండిట్ జవహర్లాల్ నెహ్రూగారు మన ప్రభుత్వానికో, ఖాదీ బోర్డు వారికో కాని ఒక ఉత్తరం వ్రాసినట్లు తెలుస్తోంది. సంపూర్ణంగా ఖద్దరులో నమ్మకం వున్నవారిని ఖాదీ కమిషన్ ద్వారా అపాయింట్ చేయాలిగాని, కేవలం పార్టీ పాట్రనేజి క్రింద చేసినట్లయితే బాగుండదని వ్రాశారు. చాలమందికి ఖద్దరు విషయం తెలియదు. అది మా అభిప్రాయాలకు అనుగుణంగానే వున్నది. కాబట్టి, మెంబరులను, మెంబరు-సెక్రటరీని, చైర్మనును వేసేటప్పుడు నమ్మకం వున్నవారిని, ముందుకు తీసుకువెళ్ళే వారిని వేయాలి. స్నేహితులకు అప్పులిచ్చే కమీషను క్రింద మాత్రం చేయవద్దని మనవి చేస్తున్నాను డిసెంబరు 63 నాటికి 51 లక్షల రు. ల ఇన్‌స్టాల్‌మెంట్స్ డ్యూ అయితే వసూలు చేసినది 21 లక్షల రు. లు. 30 లక్షల రూపాయలు ఆసామీదిరిగనే వున్నది. ఈ రిపోర్టును బట్టి చూస్తే మొన్న విరమించుకున్న ప్రెశిడెంటుగారు స్పెషల్ డ్రైవ్ యిచ్చి, 11, 12 లక్షలు వసూలు చేసినట్లు కనపిస్తోంది. లేకపోతే ఆ బాకీ యింకా ఎక్కువగా ఉండేది. ఒక పని చేయించండి. ఈ లెక్కల తగాదా, Accountant General త గా దా, లెజిస్లేచర్ విమర్శన లేకుండా కేంద్రప్రభుత్వంనుంచి పర్మిషన్ తెచ్చుకుని సన్నిహితులు ఆయినవారు యావన్మందికి grants గా యిచ్చేశామని చెప్పండి. అంతేకాని లోన్సు అని చెప్పినవాటిని వసూలు చేయకుండా ప్రతిసారి accounts లో చూపించడం-Public Accounts Committee లో కూడా ఇటువంటివి వస్తూంటాయి-ఇది public morals కు standards of public life కు భంగకరం. ఏ పార్టీ అయినప్పటికి ఏ ideology అయినప్పటికి honest Government ఎప్పుడూ ఉండాలి. మనం తప్పులుకూడా చేయవచ్చును. Honest గా తప్పులు చేస్తే rectify చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి honesty కావాలి. లోన్సు ఇవ్వడంలో గ్రాంట్సు ఇవ్వడంలో honesty ఉండాలి. లోన్సు వసూలుచేయడంలో పెద్ద బాకీలున్నవాళ్ళ దగ్గరనుంచి వసూలు చేయడంలేదని చెబుతున్నారు. సిరిపూరు వారు మూడు కోట్లో 295 లక్షలో ఇప్పటివరకు outstanding ఉన్నది. ఎందుకు వసూలు చేయకూడదు? ఆ management కు డబ్బు లేదా? కంపెనీకి డబ్బు లేదా? ఎందుకు 295 లక్షలు అట్టేపెట్టేస్తున్నారు. ఏభై రూపాయలలో అరవై రూపాయలలో బాకీవుంటే నాగళ్ళతోబాటుపాల గేదులతోబాటు జప్తులు చేసినవారిని నానా అల్లరి చేస్తున్నారే. ఒక్కసారు నాతో రండి-ఎన్నెన్ని జప్తులు జరుగుతున్నాయో

చూపిస్తాను. రెండు సంవత్సరాలుగా Public Accounts Committee లో చూస్తున్నాను. 295 లక్షల రూపాయలు ఇంకా outstanding గానే ఉంది. వసూలుకాదు. మరొక ఎలక్ట్రిసిటీ కంపెనీ ఉంది. Last year account ప్రకారం-ఇప్పుడు ఇంకా హెచ్చు అవుతుంది-23 లక్షలు బాకీ. వసూలు చేయడం అంటే 15 లక్షలు రూపాయలు కొంచెం dispute లో ఉంది అన్నారు. 15 లక్షలు రూపాయలు dispute లోఉండడంవల్ల 8 లక్షలు వసూలు చేయడంలేదు. ఏనిమిది రూపాయలకు మాత్రం జప్తులు వస్తుంటాయి. గవర్నమెంటు ఒక unit గా function చేయాలి. ప్రతిదానికి common policy ఉండాలి డబ్బు లేనివారిని harass చేయడం డబ్బున్నవారినుంచి వసూలు చేయకుండా ఉండటం న్యాయంకాదని నేను మనవి చేస్తున్నాను. ఈ రోజు ఆంధ్ర పేపరుమిల్సు విషయమై ఒక స్టేటుమెంటు ఇచ్చారు. ఇందులో Public sector versus private sector చాలా వుంది. ఆ మాట అట్లా ఉంచుదాము. ఇది చాలా రోజులుగా మనవద్దకు వచ్చిన వ్యవహారం. నవంబరు నెలలో చాలా దెబ్బలాట అయిపోయింది. ఈవేళ ఒక స్టేటుమెంటు ఇచ్చారు. ఆలస్యంగా ఇచ్చారు కాబట్టి నిండా చదవలేదు. Last para చదివాను. తలాతోకా చూస్తాంకదా: ఆ తోక దగ్గర ఏమి ఉన్నదో చదివేస్తాను. Government have now decided to constitute the Andhra paper Mills into a joint Stock Company with eqaity capital, in the equity of which Governament will hold a one-third share by converting part of the investment already made into equity. The rest of the amount invested in the new mill will be treated as a loan by the Government to the joint Stock Company bearing proper rate of interest and repaid under terms to be settled by negotiation. ఇందాక లక్ష్మణదాసుగారు మాట్లాడుతూ చాలామంది ఇదివరకు చేసిన తప్పు ప్రచారంవల్ల ఏమో చెప్పారు. నిజమే. ఆరుకోట్లు రూపాయలు ఇందులో ఉండిపోవడం వలనే ప్రజలకు ఉపయోగమైన అనేకమైన చిల్లరవాటిలో లాభాలు విస్తృతం అవుతాయని నేనుకూడా ఒప్పుకున్నాను అన్నారు. ఈ sentence ను చదివాక మరొకమాట? మూడవ ప్లాన్ appraisal లో ఏమి వ్రాశారు-ఆంధ్ర పేపరు మిల్లుమీదపెట్టిన డబ్బు క్రొత్తగా పెట్టకుండా ప్రయివేటు పార్టీ నుంచి తెచ్చుకుంటే cooperative sugar mills, cooperative texitile machinery పెట్టడానికి వీలవుతుందని; లాభమే అది; మనవారైన చాలామందిని డైరెక్టర్లుగా వేసుకుని Board of Directors ఏర్పాటు చేసుకోవచ్చును. దానిని ప్రయివేటు సెక్టరుకు ఇచ్చినతరువాత మనకుకూడా అనేకమైన సౌకర్యాలు వారు చేస్తూండవచ్చును. ఆరేడు కోట్ల రూపాయలు ఇండస్ట్రీ కదా: పోనీ, అద్దైనా జరుగలేదే కొనకు:

నిజంగా గవర్నమెంటు పార్టీవారందరు దానిని వ్యతిరేకించాలి. అనుకున్న డైరెక్టర్ షిప్పులు కూడా ఇందులో రావు. డబ్బు అంతా మన మన industries కే వినియోగిస్తాం అన్నారు. Benifits spread over చేస్తాం అన్నారు. Common people కు వచ్చే డబ్బు ఒక్క ఆంధ్ర పేపర్ మిల్సుమీదే పెట్టేస్తే తప్పుఅన్నారుం ఈ వేళ ఇందులో ఏమి అన్నారు-డబ్బు వారికే లోన్ క్రింద treat చేస్తా. అన్నారు. ఇందులో ఏమి వ్రాశారు. The rest of the amount invested in the new mill will be treated as a loan by Government అంటే ఏమిటి? మీ డబ్బు release ఏది-ఎంత పొరపాటైనమాట. ఎందుకు ఈ మోస్తరుగా ప్రజలను మభ్యపెడతారు అంటాను. ఇది చేతిలో ఉన్న industry, balance sheet, profit and loss account తయారు చేయడంలో experts అయిపోయారు మనవాళ్లు. అమ్మడానికి బుద్ధిపుడితే 243 లక్షలు నష్టం చూపించారు. కొంచెం ఉధృతం కావాలని ఒక్క ఏడాదిలోనే ఆరు లక్షలు నష్టం అన్నారు. ఎట్లా వచ్చింది? క్రిందటిసారి 243 పేల discussion అయినది. తరువాత ఇప్పటికి తేలాము. ఎన్నో సంవత్సరాలు కాలేదు; ఈ సంవత్సరం account లో ఆరు లక్షల చిల్లర నష్టం వచ్చింది. ఏమోస్తరుగా వస్తోంది? ఎట్లా వేశారు? ఒక account లో వేసిన పద్ధతినే రెండవ account లో కూడా వేశారా; Interest on capital వేస్తున్నాము అన్నారు. ఏ కంపెనీవారైనా interest on capital వేస్తారా? గవర్నమెంటు పెట్టిన డబ్బు Share capital కదా అది. దానిపై interest on capital అనిపెట్టి కలిపారు. Depreciation ఏది పద్ధతిగా మార్చాలో తెలియదు. నా చేతికి వస్తే ఎంత సులభం; నేను మీ డిప్యూటీ సెక్రటరీ కూర్చుని మూడు నిముషాలలో లాభం ఉండేదానిని నష్టం వచ్చినట్లుగా చేయవచ్చును. Marginel accounts చూపించడంలో ఉంది.

డాక్టర్ ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్య : Accountant General ఇచ్చిన pro-forma ప్రకారం వేశారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : మొదట నుంచి ఏ విధంగా వేస్తున్నాం: depreciation ఏ విధంగా వేస్తున్నాం: market value original cost మీద వేస్తున్నామా, production cost మీద వేస్తున్నామా, దేనికి ఏది మార్చాము. ఒక్క సంవత్సరంలో నాగు లక్షల రూపాయలు ఎక్కువ నష్టం ఏ విధంగా వస్తుంది-ఇదంతా ఉంది. ఈ విధముగా propaganda చేస్తే మొత్తంమీద కేంద్ర ప్రభుత్వానికి వెళ్ళింది, ప్రైమ్ మినిస్టర్ గారికి వెళ్ళింది. ప్లానింగ్ కమీషన్‌కు వెళ్ళింది. అక్కడ ఎవరో కాంగ్రెసు పార్టీ కాని వారు ప్లానింగ్ కమీషన్ డిప్యూటీ

చైర్మన్‌గా ఉన్నాడు. అతడు సాహసించి ఉత్తరం మన ప్రభుత్వానికి వ్రాసాడు. ఇంత డిస్కషన్ అయిన తరువాత తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల మెంబర్సందరూ కాదంటూంటే, మేమందరము కాదంటూంటే, దేశంలో పెద్ద ఆందోళన పుడితే మేము అమ్ముతున్నాము అన్నారు. ఏమిటి పాలసీ? ఆరోజున మరొక పాలసీ చేశారు. ఆజం జాహి మిల్సులో తక్కువ షేర్లున్నాయి కాబట్టి మానేజిమెంటు కంట్రోలు ఉన్నప్పటికి, తక్కువ షేర్లు కాబట్టి అమ్మేస్తున్నాము అన్నారు. Cent percent shares ఉన్నచోట తక్కువ చేసుకుంటున్నారు. ఇది గవర్నమెంటు వ్యవహారమా అని అడుగుతున్నాను. Honest గా దానిపై ఒక కమీషన్ వేయాలని ప్రార్థిస్తున్నాను. దాని వెనకాల ఉన్న ఇంత విపరీతాలు ఏందుకు జరగాలని మనవి చేస్తున్నాను. నేనూ చెప్పాను losing Concerns, uneconomic Concerns లో ఉన్నచోట అమ్మవచ్చునని ఆ పని చేయండి. అక్కడ కూడ 30% షేర్లు అయినప్పటికి – exact shares ఎంతో నాకు తెలియదు – Control ఉన్నప్పటికి తక్కువ షేర్లు కాబట్టి అమ్మేస్తామని decision తీసుకున్నారు. ఇందులో హెచ్చు షేర్లు ఉన్నాయి కాబట్టి తగ్గించుకుంటున్నామన్నారు. దానికి ఏమైనా అర్థం ఉందా అని అడుగుతున్నాను. దానికి సరియైన satisfactory అయిన explanation ప్రభుత్వం ప్రజలకు ఇస్తే తప్ప ఈ సంవత్సరమే కాదు, కొన్ని సంవత్సరాల పాటు ఉంటుంది ఏ గవర్నమెంటు అయినా. ఆంధ్ర పేపర్ మిల్సులో ఈ విధంగా చేస్తే మరొక చోట అయితే ఈ పాటికి బ్రహ్మాండమైన గవర్నమెంటును పడద్రోసే ఆందోళన వచ్చును. 230 లక్షల రూపాయల సామానులు, రాజమండ్రిలో గాలికి ఎండకు చూస్తూ సామాను పెట్టారు. రెండు సంవత్సరాలు జాప్యం చేస్తారా? దానిని ప్లానింగ్ అంటారా? సభ్యులను వినయ పూర్వకంగా అడుగుతున్నాను 230 లక్షల రూపాయల సామాను ఎండ, వానలో పడిపోయి వుంటే ఏమి పని చేయాలంటే అక్కడకు వెళ్ళి చిరిగిపోయిన నాలుగు టార్పాలిన్ క్లాత్ తెచ్చి అందులో నాలుగవ వంతు సామానుపై పడిపోతున్న సరుగుడు దాటలపై నిలబెట్టారు. మిగిలిన సామాను ఎండలలో ఉన్నది. పాడైపోయిన కొన్ని పాకేజీలు విప్పి అవి rust ఎక్కుతూంటే కడిగి వాటికి వాసలైనో గ్రీస్ లైనో వేసే ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు సంవత్సరాలు ఈ విధంగా ఎవరైనా ప్లానింగ్ పేరుచెప్పి ప్రజల డబ్బును ఖర్చుచేసి పాడుచేస్తూంటే – ఆంధ్రదేశంలో మనకు ఉన్న ఔదార్యం ఇంత అంత కాదు; మనకు ఉన్న ఓర్పు ఇంత అంత కాదు. మెల్లిగా వెళ్లి ఈ మోస్తరుగా ఇది సర్దండి అంటున్నాము. మరొక దేశంలో ఈ విధంగా జరిగేది కాదని మనవి చేస్తున్నాను. ఇప్పుడైనా వాడు అక్కడ కడుతున్న sheds తొందరగా కట్టించమనండి. ఎందుచేత తొందరగా కట్టించలేదంటే మేము ఇది అమ్మేస్తాం కదా పైవాడికి యిస్తాం కదా పైవాడు ఒప్పుకుంటాడో లేదో మీ ప్లానులు అంతు

చేత కట్టం అంటే ఆదేమి న్యాయం? ఏ business-man అయినా చేయవలసినదేనా? నష్టం నష్టం అంటే ఎందుకు రాదు నష్టం. ఆరు లక్షలు కాదు రేపు రెండుకోట్లు నష్టం కూడా వస్తుంది. సామాను తెప్పించేసి ప్రొడక్షన్ లేక, చేసిన ప్రొడక్షను అమ్మక మాట్లాడక తెల్లవార్లూ కూర్చుంటే నష్టం రాక ఏమవుతుంది? ఇదేం ప్రభుత్వ వ్యవహారమా అని మనవి చేస్తున్నాను. మంత్రిగారు దీనికి కేవలం responsible అని చెప్పడం లేదు. గవర్నమెంటు యొక్క పాలసీ అలా ఉంది. మంత్రిగారి పాలసీ కాదు. మంత్రిగారు పెర్సనలుగా ఏమీ అనుకోవద్దని చెబుతున్నాను. గవర్నమెంటు చేసినది మరొక language లో చెప్పవలసి వచ్చినప్పుడు ఆంధ్ర పేపరు మిల్లు విషయంలో వారు చేసినటువంటిది crime తప్ప మరొకటి ఏమీ లేదు. చూస్తుంటే విచారం వేస్తుంది. ఎండకు ఎండి వానకు నాని దగ్గర దగ్గర 50 లక్షల రూపాయల సామాను ఒక ఇంటిలో ఉంది మిగిలినదీ పైన ఆ మోస్తరుగా ఉంది. టెండర్సు అపేశారు. ఫైనలైజు చేయలేదు. నాలుగైదు నెలలయింది. ఎందుకని? పైవారికి యిచ్చేస్తాం ఎందుకిది అన్నారు. ఇది గవర్నమెంటు రన్ చేయవలసినదే. డబ్బు ఖర్చయి పోతోంది, డబ్బు ఖర్చయి పోతోంది పన్నులు హెచ్చు చేయవలసి ఉందని చెబుతున్నారు. ఇది ఒక instance. ఈ మోస్తరుగా hundreds of instances మన ప్రభుత్వం చేస్తున్నవి, ఢిల్లీ గవర్నమెంటు చేస్తున్నవి ఉన్నాయి. ఇప్పుడైనా ప్రభుత్వం ఈ ఉద్యమం మానుకోవలసినదని మనవి చేస్తున్నాను. Terms కుదర లేదు. ఎవరు వస్తారో తెలియదు. వారు డబ్బున్నవారు కాదు. వీరే డబ్బు యివ్వాలి. డబ్బు ఇచ్చి తీసుకురావాలి. ఎందుకు వచ్చిందంటాను ఇదంతా కూడా. చేతులో నిక్షేపంలా మనం సంపాదించుకున్నటువంటి ఆంధ్ర పేపరు మిల్లు, లాభం వస్తుందని ఇతరులకు చూపిస్తుంటారు. మాకు చూపించే accounts లో నష్టం చూపిస్తున్నారు కాని కొనడానికి వచ్చిన వారికి లాభం వస్తుందని చూపించారు చూపించిన వాట ఈ మోస్తరుగా మమ్మల్ని మభ్య పరచి చేస్తారా అని వినయ పూర్వకంగా ప్రశ్నిస్తున్నాను. అందుచేత ఇప్పుడు ఉద్యమం విరమించుకోవాలని మనవి చేస్తున్నాను. పైవారికి చేతులో ఉన్న ప్రాపర్టీ ఇవ్వకండి. ప్రయివేటు సెక్టారులో ఉన్నవారి తెలివితేటలంతా ఎందుకు వినియోగిస్తున్నారంటే పబ్లికు సెక్టారులో ఉన్నవారు ఏ పనీ కూడా చేయలేరనే ఒక వాతావరణం సృష్టించి అటువంటిది మన మనస్సు మీద నిర్మలంగా ఉన్న ఆకాశాన్ని ఆకస్మాత్తుగా మేఘం వచ్చి ఎలా కప్పేస్తుందో అటువంటి భావం మనయొక్క జ్ఞానాన్ని కప్పే మోస్తరుగా చేస్తుంటారు. ఏ కారణంచేత రన్ చేయలేం? ఎప్పుడు ఇష్టంలో ఉంది. మాకు ఇష్టం లేదని చెప్పండి చెకితే honest గా ఉంటుంది. మాకు ఇది అక్కర లేదంటే బాధేలేదు. మీ పాలసీ ఇది కాదంటే చెప్పండి. ప్రత్యేకంగా గవర్నమెంటు తన్ను కేటాయించి ప్లానులో ఒప్పుకొన్నటువంటిది వారు వేసిన ప్లానులోది

అకస్మాత్తుగా ప్లానును ఏ విధముగా మారుస్తారని మనవి చేస్తున్నాను. ఇప్పుడైనా డబ్బులేని వారిని ఈ మోస్తరుగా తీసుకువచ్చే, ఉన్న షేర్లను తగ్గించుకొని తక్కువ షేర్లు ఉన్నాయని మిగిలిన దానిలో అమ్మేసి ఇటువంటి ఇండస్ట్రియల్ పాలసీ బ్రహ్మదేవుడికి అర్థమవుతుందో ఏమోగాని సాధారణమైన మానవ మాత్రుడికి అర్థం కాదని మనవి చేస్తున్నాను. గవర్నమెంటు యొక్క పాలసీ ఇది. మంత్రిగారికి పెర్సనలుగా responsibility అట్టే ఉన్నట్టు కనిపించడంలేదు ఆయనను ఏమీ అనడం లేదు. అందుచేత ఈ ఉద్యమం విరమించుకొని జనరలుగా ఇండస్ట్రియలు పాలసీ మరొకమారు కాస్త నలుగురిని సంప్రదించండి. ఈ రాజ్యంలో పుట్టాం. ఈ రాజ్యంలో మాకు కూడా భాగం ఉంది. ఈ రాజ్యంలో మాకు కూడా బాగుపడాలని ఉంది. మేము ఏదో వ్యతిరేకించినట్లయితే గవర్నమెంటు చేశారు కదా అని వ్యతిరేకించిన లక్షణం ఏమీలేదు. పనికి వచ్చినట్లయితే యావన్మందిమి రధాన్ని ముందుకు తీసుకొని వెళ్ళడానికి చెయ్యి వేస్తాం కాని వ్యతిరేకంగా ఉండేవారం కాదు. మరొకటి మాత్రం మొన్న నా దృష్టికి వచ్చింది. ఇది ప్రతి మినిస్టరుకి చేసే విజ్ఞాపన. ఏమయినా public funds వసూలు చేయవలసివస్తే ఆ కమిటీలకు మినిస్టర్సు చైర్మనులుగా ఉండకూడదు. ఇండస్ట్రీస్ మినిస్టరు అసలు ఉండకూడదని మనవి చేస్తున్నాను. అలా చేస్తే చాలా మంచిది. ఆయనకు మంచిది మీ అందరికి మంచిది. ఎందుచేతనంటే ఒకచోట ఇండస్ట్రియల్ యూనిట్సులోకి వెళ్ళినప్పుడు compel చేసి వసూలు చేశారు. మినిస్టరుగారున్నారని compel చేసి డబ్బు వసూలు చేశారు. ఏదో ఫలానా ఫంక్షను కి అని గవర్నమెంటుతో కూడిన ఫంక్షను కాదు. యుద్ధానికి సంబంధించినది కాదు. గవర్నమెంటు ఖర్చయినటువంటిది కాదు. డబ్బు వసూలు చేసే ఏ కమిటీలోనైనా సరే temptation తో పెద్దవారని నావంటివాడు పోగిడి ఉండమంటే కూడా ఉండ వద్దని నా personal advice క్రింద, వారి మంచి కోరి యిస్తున్నాను. మరేమీ అనుకోవద్దని అటువంటి temptation లోకి వెళ్ళవద్దని మనవి చేస్తున్నాను. Chairman ship ను accept చేసిన తరువాత ఎంతెంత డబ్బు ఏ విధంగా వసూలు చేస్తారో quota holder దగ్గర లైసెన్సులు కావలసినవారి దగ్గర ఏమి చేస్తారో ఊహించుకోవచ్చు. Friendly advice క్రింద యిస్తున్నాను. తప్పుట్టుకోవద్దని మనవి చేస్తున్నాను. నమస్కారం.

శ్రీ కె. శాంతయ్య (పాలేరు) : అధ్యక్షా. పరిశ్రమలశాఖామాత్యులు ప్రవేశపెట్టిన. డిమాండు రూ. 2,13,99,700 లను నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మనరాష్ట్రం వ్యవసాయకరాష్ట్రం. అయినా పరిశ్రమలనుకూడా ఎక్కువ అభివృద్ధిచేసుకునే అవకాశంకూడా మనరాష్ట్రంలోఉంది. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం, ఇల్లందు తాలూకాలో బొగ్గు, దుక్క యినుము, థెర్మల్ పవరు

స్టేషను పరిశ్రమలకు సంబంధించినంతవరకు అవకాశం ఉంది. అంతవరకు పరిశ్రమలను అతిత్వరగా అభివృద్ధిచేస్తే మనదేశంలోని కరువు కాటకాలను పేదరికాన్ని దూరంచేసుకుంటాం. అంతేకాదు. ప్రపంచలోనిరాగికొరతనుతీర్చుకోవాలంటే మాఖమ్మం జిల్లాలో మైదానంలో రాగిపడడానికి అవకాశంఉంది. పరిశోధకులువచ్చి పరిశీలించారు. కాని అక్కడ దానిని తయారుచేసుకొనడానికి సరియైన మిషినిరీ లేనందువల్ల జాప్యం కలుగుచున్నది. సత్వరంగా మెషీనరీ తెప్పించి రాగిని ఉత్పత్తిచేయడం చాల అవసరం. మనరాష్ట్రంలో ఉండేదారిద్ర్యాన్ని తగ్గించుకో గలుగుతాం. అంతేకాదు. చిన్నచిన్న పరిశ్రమలకు చాలాఅవకాశాలు యివ్వాలి. ఈనాడు వడ్రంగులు. కమ్మరి, కుమ్మరి, కట్టెలు బుట్టలు అమ్మేవారి చిన్నచిన్న పరిశ్రమలకు వెంటనే ప్రభుత్వంవారు తగు సహాయం చేస్తే వారిఆహారకొరతను తీర్చడానికి అవకాశం ఉంది. మధిర తాలూకాలోఉండే ఇండస్ట్రియల్ ఇప్పటికి ఆరుమాసాలనుంచి పనికిఆటంకాలుజరుపుతున్నవి అన్నట్లు అక్కడ సొసైటీవారు టెలిగ్రాం ఇచ్చారు. సర్దార్ జమలాపురం కేశవరావు ఇండస్ట్రియల్ ఆయిల్ కో ఆపరేటివ్ సొసైటీ ఆపని అక్కడ ఉండే కార్పెంట్రీ రిపేర్‌కు ఆలస్యం అయినందున అక్కడపనివారు ఆరుమాసాలనుంచి ఆలస్యం జరుగుతుందని వారువ్రాశారు. కార్పెంటరీ రిపేరుచేసేవారు ప్రతిమూడు జిల్లాలకు ఒకరు ఉండడంచేత ఇలాంటి చిన్నచిన్న పరిశ్రమలు చెడిపోయి పనులుపూర్తి చేసుకొనడానికి మెకానిజము తెలిసినవారు లేనందున జాప్యం జరుగుతోంది. కనుక జిల్లాకు ఒక మెకానిజము తెలిసినవారిని ఉంచాలి. ఇలాంటి పరిశ్రమలలో వస్తువు చెడిపోతే బాగు చేసుకొనడానికి అవకాశం ఉంటుందని నేను మీద్వారా ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాను. సంతోషించ వలసిన విషయం ఏమంటే మనరాష్ట్రంలో అధికసంఖ్యాకులైన చర్మకార్లు లక్షలకొలది ఉన్నారు. గతసంవత్సరంకంటే ఈసంవత్సరంలో చర్మకారులకు గౌరవమంత్రిగారు కొంచెం ఎక్కువ బడ్జెటును కేటాయించినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఈ సంవత్సరం రు. 13,60,000లు చర్మకారుల అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించారు. గతసంవత్సరం కంటె ఈ సంవత్సరం రు. 10,74,000 లు కేటాయించారు. కాని ఇదిచాలదు. ఎక్కువకావాలి. 2 జిల్లాలలో ఉండే అధిక సంఖ్యాకులైన చర్మకార్లు పూర్వంనుంచి వారివృత్తి చర్మాలను బాగుచేసుకోవడం. చెప్పలుకుట్టుకోవడం రైతులకునౌకర్లుగా అదేవృత్తితో జీవనం సాగిస్తున్నారు. వారికి కేటాయించినడబ్బు తగ్గించే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తున్నది. అసాంతర పరిస్థితిలో మన బడ్జెటులో 20% తగ్గిస్తే పేదప్రజానీకానికి సంబంధించిన చర్మకారుల బడ్జెట్టు 50% తగ్గించినట్టు తెలుస్తుంది. అనాదినుంచి వెనుకబడిన హరిజనులకు సంబంధించిన వృత్తికి కేటాయించిన కోటి రూపాయలను తగ్గించి పోలీసులకు అదనంగా పెడుతున్నట్లు తెలుస్తున్నది. కనుక

ఈ 50 లక్షల రూపాయలతో వారికి సవికల్పించే అవకాశము కలుగదు. నూటికి 20 రూపాయలు తగ్గించినా ఈ జాతులవారికి 80 లక్షలు ఖర్చుచేయడానికి వీలుంటుంది. అందువల్ల నూటికి 20 తగ్గించి చర్మకారులు డబ్బు అలాగేవుండాలని కోరుతున్నారు చర్మకారులకు ఎన్నో సొసైటీలు పెట్టాము. కోట్లకొలది రూపాయలు ఖర్చుపెడుతున్నాము. కాని ఇవిసక్రమముగా పనిచేయడములేదు. అక్కడున్న ఉద్యోగుల లోపమో, మెంబర్లలోపమో కాని నూటికి 5 సొసైటీలుకూడ సక్రమముగా నడవడము లేదని ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తున్నాను. ఖమ్మం జిల్లాలో 7, 8 సొసైటీలు పెట్టారు ఒక్కొక్క సొసైటీకి 18 వేలు ఇచ్చారు కాని అక్కడ ఏమి జరగడము లేదు. పార్టీవిభేదాలవల్ల ఒకరుపనిచేస్తే ఇంకొకరు పనిచేయకూడదని ధోరణిలో నడుస్తున్నవి. ప్రతిజిల్లాలోను ఇలాచేస్తున్నారేమో అనుకొంటాము. చిన్నవృత్తులు చేసుకొనేవారికి వ్యక్తిగత హక్కులు ఇచ్చినట్లయితే అదిన్ని పరిశ్రమలను బాగు చేసుకొని స్వంత పనివలె చేసుకొనిజీవించడానికి వీలుంటుంది. అందువల్ల ప్రతివ్యక్తికి కనీసము 300/-లు అయినా ఇచ్చి చిన్నపరిశ్రమలను అభివృద్ధి చేసుకొనేదానికి సహాయపడాలని మనవిచేస్తున్నాను. పెద్దపరిశ్రమలు అవసరములేదని చెప్పడంలేదు. పెద్ద సొసైటీలు అయితే ఎక్కువలాభము వస్తుంది. చాల ఆలస్యము జరుగుతుంది. చిన్న పరిశ్రమల ద్వారా ఎక్కువమంది అభివృద్ధి అవడానికి అవకాశము వుంది కాబట్టి చిన్న పరిశ్రమదారులకు తగినసహాయము చేయాలని కోరుతున్నాను. ఎద్దులు కొనుక్కొని గానుగులు త్రిప్పడము కష్టము. 2 సంవత్సరాలు తిరగక ముందే ఎద్దు మరణించడం జరుగుతుంది. అందువల్ల పవర్ సప్లై చేస్తే ఎక్కువగా ఉత్పత్తి చేసుకొనడానికి వీలు వుంటుంది. అంబర్ చరఖాలకు కూడ పవర్ను సప్లైచేస్తే ఎక్కువ వుత్పత్తి చేసుకొనడానికి వీలుంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. సత్యనారాయణ : అధ్యక్షా, పరిశ్రమల మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండుకు సంబంధించి మొదట ప్రణాళిక సంఘం ఇచ్చిన విధానానికి మన ప్రభుత్వము వేసుకొన్న విధానము తిరోగమనముగా వున్నదని మనవిచేస్తూ ప్రభుత్వ విధానముపట్ల నా అసమ్మతిని తెలియచేస్తున్నాను ఇప్పుడు రాజమండ్రి పేపరుమిల్లు విషయములో చూశాము. అజంజాహీమిల్లు గురించి మంత్రిగారు తమ note లో చెప్పారు. రాష్ట్రీయములో తమకు తక్కువభాగము వాటాలున్న సంస్థలలో తమ వాటాలను ఉపసంహరించుకోడానికిప్రభుత్వము యోచిస్తున్నది. అలాంటివాటిల్లో అజంజాహి మిల్లు ఒకటి అని చెప్పారు. ఈ మిల్లు ఎలా పనిచేస్తున్నది కొన్ని లెక్కలు ఇచ్చారు. 1960-61 లో అజంజాహి మిల్లులో అమ్మకాలు 259.21 లక్షలు, లాభము 9 లక్షలు 1961-62లో అమ్మకాలు 274లక్ష.2లక్షలే లాభము వచ్చినట్లు 7లక్షలు అనగా లాభముతగ్గినట్లు చూపించారు. అమ్మకాలు బాగా పెరిగినవి. కాని లాభాలు ఎందుకు తగ్గినవో.

కారణము చూపించలేదు. ప్రభుత్వ కంట్రోల్‌లో వున్న ఫ్యాక్టరీలను క్రమేణా ప్రైవేటు వ్యక్తులకుఇచ్చే విధానాన్ని ప్రభుత్వము అవలంబిస్తున్నది. దానిని సమర్థించుకోడానికి ఒక విషయము చూపిస్తున్నారు. "In the Industrial policy Resolution, too, paper should be included among industries, development of which should be left to private sector." అని చెప్పి రాజమండ్రి పేపరుమిల్లువంటి పరిశ్రమలు private sectorకి ఇవ్వవచ్చునని తప్పుడుగాచిత్రీకరిస్తున్నారు. క్రొత్తగా నిర్మించేది ఏమైనావుంటే private sector కి ఇవ్వవచ్చునని ప్రణాళిక సంఘము ఉద్దేశము. కాని గవర్నమెంటు నిర్వహణలో వున్న వారిని తమకు చేతకాదని ఇతరులకు అప్పచెప్పి, ఆపద్ధతిని సమర్థించుకొనడము ఏమాత్రము న్యాయముగా లేదు. అసలు ఈవిధానమే తప్పుడుగా వున్నదని మనవి చేస్తున్నాను.

ఇక ఎరువుల ఫ్యాక్టరీ గురించి తీసుకొందాము. ఈ సమస్య వచ్చినప్పుడల్లా మనకువచ్చినది అని అంటూ తాటికాయలాంటి అక్షరాలతో ప్రజలకు నోరు ఊరించే రకముగా ప్రకటిస్తున్నారు. కాని ఎక్కడవుందో అర్థముకాని పరిస్థితి వుంది. private sector కి ఇచ్చాము. వారు ఏమిచేస్తున్నారో తెలియదు. మొదట public sector లో వుంచాలనుకొని private sector కి ఇచ్చాము. సంవత్సరాలు గడచినా ఒకకొలిక్కి రావడములేదు. మధ్యప్రదేశ్‌ను తీసుకోండి. మొదట అక్కడ private sector కి ఇచ్చి వారు నిర్వహించలేకపోయినపుడు public sector తీసుకొనడము జరిగింది. ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని మన రాష్ట్రములో వున్న ఎరువులఫ్యాక్టరీ విషయములో ప్రభుత్వము తప్పనిసరిగా పునరాలోచించి private sector కి ఇచ్చిన దానిని గవర్నమెంటు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

2 సంవత్సరాలక్రితము బడ్జెటులో పరిశ్రమలశాఖకు సంబంధించిన కాగితాలలో low temperature carbonisation plant కొత్తగూడెంలో నిర్మిస్తున్నట్లు ఉదహరించడం జరిగింది. ఈ సంవత్సరము అదీలేకుండా ఎగిరిపోయింది. 6 నెలల క్రితము హాషిమ్ మెహిదీఅనే ఒక పెట్టుబడిదారునికి letter of intent ఇవ్వడము జరిగినదని నాకు తెలిసినది. సంవత్సరమైన ఇంతవరకు అతను ఏమీ చేయలేదు. అందువల్ల ఆపరిశ్రమ రాకుండా పోయింది. సింగరేణి కాలరీస్ సమర్థవంతముగా నిర్వహించబడుతున్నవని, దానికి తగిన లాభాలు, అంతెలు చూపించుకొన్నాము. Low temperature carbonisation plant పెద్ద ప్రాజెక్టు ఏమీకాదు. 10 లక్షల పెట్టుబడితో నిర్వహించగలిగిన ప్రాజెక్టు. అటువంటప్పుడు సింగరేణి కాలరీస్ కంపెనీకి ఎందుకు ఇవ్వకూడదు? హాషిమ్ మెహిదీకి సంవత్సరము

న్నర అయి ఇచ్చినా ఇంతవరకు pending లోనే వుంది. ఆయననుంచి తీసుకొని సింగరేణి కాలరీస్ కంపెనీకి ఇవ్వాలని మనవిచేస్తున్నాను. సింగరేణి కాలరీస్ గవర్నమెంటు concern కాబట్టి దానికి ఇచ్చినట్లయితే బాగుంటుంది. అడవి కర్రను పెద్దఎత్తున తగలపెట్టి బొగ్గుగా తయారుచేసుకొని అడవి సంపదను ఖర్చు చేసుకొంటున్నాము. అలా కాకుండా నాసిరకము బొగ్గును వంటచెరుకుగా ఉపయోగించుకొనడానికి అవకాశము వుంటుంది. అందువల్ల ప్రభుత్వము ఈవిషయాన్ని ఆలోచించాలని మనవిచేస్తున్నాను. పరిశ్రమలకు ప్రోత్సాహము ఇవ్వాలని అనుకొంటాము. ఇలాంటి సహకారము ఇవ్వాలన్నపుడు ఒకచిన్న ఉదాహరణను మనవి చేస్తాను. బేరియంకెమికల్స్ ఫ్యాక్టరీని ఒక private company వారువచ్చి కొత్త గూడెములో నిర్మించారు. ఆగ్నేయాసియా దేశాలలో ఇలాంటిఫ్యాక్టరీలేదనిచెపుతారు. ఒక్క ప్రయివేటు కంపెనీవారు వచ్చినిర్మించారు. ఆ కంపెనీకి స్థలం కావాలి. అక్కడ మొత్తం మైనింగ్ ఏరియా సింగరేణి కాలరీస్ ఆధ్వర్యం క్రింద వుంది. గవర్నమెంటు అనుమతి ఇస్తుందనే నమ్మకంతో ఆ కంపెనీకి 30 ఎకరాల భూమి వుంది. ఆ 30 ఎకరాలలో వారు ఫ్యాక్టరీ నిర్మించారు. 22-12-63 నాటితో వారిచ్చిన లైసెన్స్ పూర్తయింది వెంటనే production లోనికి పోవలసి వుంది. మన ముఖ్యమంత్రిగారు కేంద్ర మంత్రి సుబ్రహ్మణ్యంగారు, మద్రాసు నుండి కామరాజ్ నాడార్ గారు వచ్చి ఆ ఫ్యాక్టరీని చూడటం జరిగింది. వెంటనే ప్రారంభోత్సవం చేస్తాం, ప్రొడక్షన్‌లోనికి పోతుందని చెప్పారు కాని ఇప్పుడు చూస్తే జూలై ఆఖరుకు ప్రొడక్షన్ పోతుందని తెలుస్తున్నది. అక్కడ టెక్నికల్ స్టాఫ్ కావాలి. వారువచ్చి వుండటానికి హౌసింగ్ ఎక్మామడేషన్ లేదు. ఇండ్లకోసం వారికి 10 1/2 ఎకరాలు కావాలి. అది దొరకక వారు ఇండ్లు కట్టుకోలేక పోతున్నారు. విసిగి విసిగి గవర్నమెంటును ఎప్రోచ్ అయి ఫరదర్ ఎక్స్‌పాన్షన్ కోసం ఫ్యాక్టరీకి కేటాయించిన స్థలాన్ని కుదించుకొని ఇండ్లనిర్మాణం సాగించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఇది ఏమంత పెద్దవిషయమో నాకు అర్థం కావటములేదు. అక్కడ కావలసినంత స్థలం వుంది. ఎంక్వైర్ చేయవలసిన అవసరంకూడా లేదు. నష్ట [illegible] లేదు. సింగరేణి కాలరీస్‌వారి ఆధ్వర్యంలో వున్న భూమిని [illegible] అప్పగించాలి. 30 ఎకరాలు యిచ్చారు. యింకో 10 ఎకరాలు అప్పగించడం పెద్ద సమస్యకాదు. ఇండస్ట్రీస్ మినిష్టరుగారు ప్రత్యేక శ్రద్ధదీసుకొని నిర్మాణం పూర్తి అయిన ఫ్యాక్టరీ ప్రొడక్షన్ కావటానికి వున్న ప్రతిబంధకాన్ని వెంటనే తొలగించాలని మనవి చేస్తున్నాను. సింగరేణి కాలరీస్‌ను ఈడిమాండ్సులో ఉదహరించారు. ప్రొడక్షన్ బాగుంది, లాభాలు బాగావస్తున్నాయి. అక్కడ వున్నవారిని ప్రోత్సహించటానికి ఇన్సెన్టివ్ స్కీము ఒకటి పెట్టామని చెప్పారు. దాదాపు 30 వేల మంది.

కార్మికులు పనిచేస్తుంటే ఈ ఇన్టెన్సివ్ బోనస్ స్కీము 50% వర్కర్సుకు మాత్రమే అమలు జరుగుతున్నది. ఆ 50% కూడా direct గా ప్రొడక్షన్‌తో సంబంధంలేని సూపర్‌వైజింగ్ స్టాఫ్‌ను కూడా include చేశారు. Direct గా సంబంధం వున్నవారు. ఈనాటి వరకు యీ స్కీము క్రింద cover కాలేదు. యీ వర్కర్స్‌ను అందరిని యీ స్కీము క్రిందకు తీసుకువస్తే యింకా ప్రొడక్షన్ ఎక్కువ అవుతుంది కనుక మంత్రిగారు పరిశ్రమాధిపతులు ఆ విధమైన చర్యలు తీసుకొనేటట్లు ప్రయత్నించాలని కోరుతున్నాను. మైనింగ్ పరికరాల ఫ్యాక్టరి క్రొత్తగూడెంలో పెట్టే ఆలోచన ప్రభుత్వంలో వుంది అది పబ్లిక్ సెక్టార్‌లో వస్తుందో, ప్రయివేటు సెక్టారులోనికి వస్తుందో తెలియదు. అది Public sector లోనికి వచ్చే విధంగా ఇండస్ట్రీస్ మినిష్టరుగారు ప్రయత్నించాలని కోరుతున్నాను.

ఇక ఆఖరి విషయం. యీ పరిశ్రమలో ఉత్పత్తి బాగా జరగాలంటే, అభివృద్ధి కరంగా ఉండాలంటే మనం కార్మికుల యొక్క కోపరేషన్ ఎంత వరకు తీసుకొన్నామనే విషయం తప్పని సరిగా చూడాలని మనవిచేస్తున్నాను. రెండు రోజుల క్రితం ప్రశ్నల సందర్భంలో గవర్నమెంట్ ప్రెస్‌ను అభివృద్ధి చేయటానికి అక్కడి వర్కర్స్ యూనియన్ కొన్ని సూచనలు చేస్తూ 21 నెలల క్రింద ఒక మెమోరాండం ఇస్తే ఇంతవరకూ దాని ముఖం చూడలేదని పరిశ్రమల మంత్రిగారు తెలియ చేశారు. వర్కర్స్ యూనియన్ చొరవ తీసికొని కొన్ని సూచనలు చేస్తే వాటి ముఖం 21 నెలల వరకూ చూడలేదంటే కార్మికుల యొక్క కోపరేషన్ తీసికొనడానికి ప్రభుత్వం పూనుకోవటం లేదని అర్థం అవుతున్నది. ప్రభుత్వమే యీ విధంగా వున్నప్పుడు ప్రయివేటు యజమానులు ఇంకెంత నిర్లక్ష్యంగా వుంటారో ఆలోచించాలి. అందు వల్ల పరిశ్రమలను ముందుకు తీసుకు వెళ్ళాలంటే వర్కర్స్ కోపరేషన్ ఎక్కువగా తీసుకోవాలనే విషయానికి ఎక్కువ ప్రాధాన్యంఇచ్చి వ్యవహరించాలని మనవి చేస్తూ నేను చేసిన సూచనలను మంత్రిగారు ఆమోదించాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

శ్రీ నరసప్ప (కళ్యాణ్‌దుర్గ్) : అధ్యక్షా, డాక్టర్ లక్ష్మీనరసయ్యగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును బలపరుస్తూ పరిశ్రమలలో జరుగుతున్న కొన్ని అవకతవకలను గురించి, ఇండస్ట్రీ పాలసీ గురించి కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. డిమాండులకు సంబంధించి ఇచ్చిన అన్ని పుస్తకాల కంటే పరిశ్రమలకు సంబంధించి ఇచ్చిన స్టేట్‌మెంట్ పుస్తకం దాని get up చక్కగా వుంది. It stands first. దానికి కారణం వారి ఆధ్వర్యం క్రిందనే గవర్నమెంట్ ప్రెస్ వుంది. అందుకే పైకి నీట్‌గా వుంది. కాని లోపల చూస్తే బండారం బయటపడుతున్నది. It is nothing

but jugglery of figures. ఇది demands ప్రవేశపెడుతూ చేసే స్పీచ్ మాదిరిగా వున్నదా లేక ఎడ్మినిస్ట్రేటివ్ కి రిపోర్టుగా వున్నదా అని అనుమానంగా వుంది. ఏమైన ప్పటికీ ప్రవేశ పెట్టారు కనుక మేము బలపరచక తప్పదు. అయినా కొన్ని విష యాలు చెప్పదలచు కొన్నాను. మనం శ్రేయోరాజ్యాన్ని నెలకొల్పటం ఏకైక లక్ష్యంగా పెట్టుకొన్నాము. జయపూర్, భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభలలో కూడా డిమోక్రటిక్ సోషలిజమే ఏకైక లక్ష్యమని ఏకగ్రీవంగా resolution pass చేసుకొన్నాము. ప్రజాస్వామ్య సామ్యవాద సిద్ధాంతాన్ని తూ. చా. తప్పకుండా అమలు జరపటానికి నిశ్చయించు కొన్నాము. అందులో ముఖ్యంగా మన దేశంలో పెద్దపెద్ద భారీపరిశ్రమలన్నింటినీ పబ్లిక్ సెక్టారులోనికి తీసుకురావాలని కృతనిశ్చ యులమై యున్నాము. అటువంటప్పుడు దేశంలో monopoly of few industrialists వుండకూడదనే మన అంతిమ లక్ష్యం. దేశంలోవున్న డబ్బుఅంతా కొద్దిమంది పారిశ్రామిక వేత్తల చేతులలో వుండకూడదని నిశ్చయించు కొన్నాము. అయితే public sector లో ఏమి జరుగుతున్నదీ. మన ఆంధ్రప్రదేశ్ లో ఇండ స్ట్రియల్ పాలసి ఏ ధోరణిలో నడుస్తున్నదీ ఆలోచిస్తే The Andhra Government is almost trying to liquidate the public sector most progressively, step by step; they are trying to hand it over to the private sector; they have almost decided to sell to sell to the private sector almost all the industries that they have got in the public sector. దానివెంబడి మనపరిపాలనలో ఇన్ఫిషియన్సీ ఎలా వున్నదో ఆలోచించండి. ముఖ్యంగా ఇండస్ట్రియల్ సెక్రటేరియట్ విషయంలో అక్కడి సెక్రటరీలు 3 నెలలకొకసారి మారుతున్నారు. 2, 3 సంవత్సరములు సుమారు అరడజను మంది సెక్రటరీలు మారారు. ఒక ఆఫీసర్ subject తెలుసుకొనే లోపలనే, ఆయనను అక్కడనుండి transfer చేస్తున్నారు. ఎందుకు అలా transfer చేస్తున్నారో అర్థం కావటంలేదు. There is no steady policy in the Industries department. మన సెంట్రల్ గవర్నమెంటువారు ఇస్తున్నటువంటి కోట్ల రూపాయలు మన Industrial department కోసం ఇస్తున్నామనకు చెప్పుకోదగినటువంటి Industry ఇంతవరకు రాలేదని చెప్పటానికి సాహసిస్తున్నాను. 2, 3 ఏండ్లుగా public sector లో industries start చేస్తున్నారు కాని ఇంకా establihtment of offices, acquiring sites దానిలోనే ఈ 2, 3 ఏండ్లుగడచిపోయినవేకాని చెప్పుకోతగ్గ ఒక్క industry ఇంతవరకు బయ టకు రాలేదు. ఇక ఈ బడ్జెటు డిమాండ్సు చూస్తే ఈ మన గవర్నమెంటువారు కొన్ని corporations establish చేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవ లప్మెంటు కార్పొరేషన్. Andhra Pradesh small scale Industries Corporation, Mining Corporation, Financial Corporation అని 4 Corporations

establish చేశారు. ముఖ్యంగా వాటిముఖ్య ఉద్దేశం ఏమిటంటే development Corporation private sector లో కొంతమందికి loans ఇచ్చి finance చేసి Industries establish చేయడం ఒకపని. రెండవది ఏమిటంటే public sector భారీ పరిశ్రమలు నెలకొలపడం. అయితే వారు ఇచ్చినటువంటి నోట్‌లో చూస్తే ఈ కార్పొరేషన్ మాత్రం public sector లో ఒక్క industry ఇంతవరకు start చేసినట్లుకనపడుటలేదు కాని వారు ఇచ్చినటువంటి ABC investment or under writing of the shares దానికి 64 లక్షలుచేశారు. Loans కు 156 లక్షలు చేశారు. guarantee for deferred payments 496 లక్షలు. ఉన్నదబ్బు అంతా ముఖ్యంగా 11 కోట్లవరకు ఈ loans ఇవ్వడానికి కూడ ఈ public sector లో ఎక్కడ నుంచో ఏ బొంబాయినుంచో, ఏ కలకత్తానుంచో వచ్చె ఏ బిర్లాస్‌కో, ఏ సోమానీస్‌కో వాళ్ళకు డబ్బుతక్కువ వచ్చినదని finance చేయదలచుకొన్నారు. ముఖ్యంగా అందులోను "by way of guarantee of deferred payments for machinery supplied" అన్నారు. ఇంతకుముందు పూజ్యులు తెన్నేటి విశ్వనాధంగారు కూడా చెప్పారు. రిపబ్లిక్ ఫోర్జె గురించి దానికి. సుమారుగా 178 లక్షలు గారంటి ఇచ్చింది. by the instructions of the Government, the Corporation has given, and that too without security దీని details విశ్వనాధంగారు చెప్పారు. without Security ఎందువల్ల ఇవ్వవలసివచ్చింది, ముఖ్యంగా ఈ వ్యవహారాలు పోయిన సంవత్సరం జరిగిన వ్యవహారాలు Security లేకుండా వీలు లేదనిచెప్పారు. మాజీముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు ఉన్నప్పుడు ఆ file ను ఇదే Company కి ఇవ్వడానికి ఏమిలేదని చెప్పారు. మరల ఒక 6 నెలలోపలనే Security లేకుండాకూడను ఇవ్వవచ్చునని instructions ఇచ్చారు. ఈ Indusrial Development Corporation కు. ముఖ్యంగా ఈ guarantee ఎందుకు ఇచ్చారంటే ఫారన్ కంపెనీనుంచి రేనాల్డ్స్ ఇంజనీరింగ్ కంపనీకి Security ఈ manufacturers ఇవ్వలేక పోయినారుకాబట్టి permit holders వారి తరపున Government ఇవ్వవలసి వచ్చింది, అది ఇప్పుడే నాకు తెలిసినంతవరకు మెషినరీ కూడా షిప్‌మెంటు అయినదని తెలుసును. అది వచ్చేటప్పటికల్లా ఈ త్రై సెక్యూరిటీ డిపాజిట్ చేస్తారో లేదో, అప్పుడు మన గవర్న్మెంటే ఆ గారంటీ ఇచ్చినందువల్ల మొత్తం కట్టవలసి వస్తుందేమో అది అలో చించవలసి వస్తుంది. మరి కొన్ని వారు కనబరచినటువంటి కొన్ని industries public sector లో private sector లో ఉంటూ మనకు కొంత share ఉన్నది 20 % 30 % అని చెప్పేసి అందులో ముఖ్యంగా నేను 1, 2 తీసుకొని చెప్పదలచుకొన్నాను. నర్ సిల్క్ సుమారుగా దాని పెట్టుబడి 303 లక్షలు అందులో మనకు 20 %

share ఉన్నది. షుమారు 60 లక్ష ఉన్నది. ఇదేకాక ఇంకా మళ్ళా loan ఎంతో ఇచ్చినట్లుగా ఇప్పుడే విశ్వనాథంగారు చెప్పారు. అది నిజమే. Steps for speedy recovery of the loans given by the State Government are under consideration of the State Government. ఈ steps ఏమిటో. specific steps ఏమిటో ఇక్కడ ఏమీ చెప్పడంలేదు కాని ఇంత పెద్ద 3 కోట్ల పెట్టుబడి ఉన్నటువంటి ఈ industry ని గురించి ఒక 10 lines లో మాత్రం వ్రాసేసి వదలి వేసేశారు. ఇది చూస్తే ఎంత వేగ్గా ఉన్నదో మన industrial policy అనేది అర్థమౌతుంది. The Company made a profit of Rs. 5.84 lakhs in 1962–63 as against Rs. 37.91 lakhs during the previous year. అన్నారు. అయినాకూడా production లో ఏమీ తగ్గలేదు. కాని profit లో మాత్రం తగ్గిపోయింది. దానికి కారణాలు ఏమీ చెప్పలేదు. దానికి తోడుగా ఇక ఈ తాజ్ గ్లాస్ ఫాక్టరీ అని ఇంతకుముందే establish చేసినటువంటి factory ఉన్నది. దానిని ఈ మధ్యనే private sector కు కొన్ని లక్షలకు for a petty sum of Rs. 15 lakhs కు అమ్మినట్లుగా కొంత అపోహలు వచ్చినాయి. అది ఎంతవరకు నిజమో మంత్రి గారు సెలవిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ సి. బాలిరెడ్డి : అధ్యక్షా మహాశయా, మన ఆంధ్రదేశం వ్యవసాయకంగానే కాకుండా పారిశ్రామికంగా కూడా ముందుకు రావాలని చెప్పి ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తూ ఉండారు. అయినప్పటికి చాల వెనుకబడి ఉన్నామని చెప్పి అందరకు తెలిసినటువంటి విషయమే. అందులో ముఖ్యంగా నేను ఎక్కువగా ఈ public sector కంటె private sector లోనే కొన్ని ఈ పరిశ్రమ లుంటే కొంచెం అభివృద్ధి అవుతాయని చెప్పే భావాలు ఉండే వాళ్ళలో నేను ఒకడిని. అయితే అన్నీ ఈవిధంగా ప్రైవేట్‌గా ఉండాలి, public లో ఉండకూడదు అని చెప్పను. మనం సాధారణంగా తమకు తెలుసు వయామీదియా పాలసీ అనుసరిస్తూ ఉండాము. అదే నేనుకూడా చెప్పేది. మన ప్రభుత్వం కొన్ని వాటిని పెట్టుకొని, private sector లో కొన్ని ఉంచితే అభివృద్ధి అయ్యేటానికి ఏమన్నా వీలుగా ఉంటుందేమో! దానికి ఉదాహరణగా ఇప్పుడు మనకు ఉన్నటువంటి కొన్ని పరిశ్రమలు చాలావరకు నష్టంతో ఉన్నాయని తెలుస్తున్నారు. దానికి కారణం officer లు కానివ్వండి management సరిగా లేకుండా ఉండటం కానివ్వండి ఏవిధంగా చూచినా చాల పరిశ్రమలతో నష్టమే సంభవిస్తూ ఉన్నప్పుడు అటువంటప్పుడు కొన్ని పరిస్థితులలో విశ్వనాథం గారు చెప్పినట్లు ఇప్పుడు బోర్డులు వస్తున్నాయి. వాటిలో ఈ opposition parties కు కూడ కొంచెం అవకాశం ఇస్తే ఆ బోర్డులలో కొంతమందు స్థానములుగా ఉంటే ఇక్కడ విమర్శ చేసేదానికిగాని, వారికూడా ఈ పరిశ్రమలు అభివృద్ధి కావాలని

గుర్తించినవారే కాబట్టి ఇవన్నీ లేకుండా పోయేదానికి అప్పటప్పటికి ఏమైనా తప్పు పనులుగాని, పొరబాటులుగాని జరుగుతూ ఉంటే విమర్శించేదానికి అక్కడనే ఉంటే ఇంకా అభివృద్ధి అవుతుందేమో. దానిలో వారు చెప్పినట్లు opposition party వారికి కూడ తప్పకుండా ప్రతి పరిశ్రమలో ఈ బోర్డులలో సభ్యత్వం కలుగజేస్తే బాగుంటుందని నేను విన్నవించుకుంటున్నాను. తరువాత అధ్యక్షా, కొన్ని లాభాలు వచ్చే పరిశ్రమలు కూడా అవి తీసేసి ప్రైవేట్ గా ఇవ్వాలని చెబుతున్నారు. దానికి ఇంతకుముందు మిత్రులంతా మాట్లాడినారు. ఉదాహరణకు అజంజాహి మిల్సు ఉన్నాయి. లాభం వస్తున్నది అని చెప్పి ఇంతకుముందు లెఖ్ఖల మూలంగా చూపించారు. మరి అది ఎందుకు అమ్మాలనుకుంటున్నారో నాకేమీ అర్థం కావడంలేదు. అయితే అన్నీ ప్రయివేటు అనేదానిలో ఇదికూడ ఇస్తారా అని (interruption) సపోర్టు చేస్తాము; తమకు విన్నవించుకున్నట్లు వయామీడియా పాలసీ మనకు ఉండాలి మధ్యతరగతి అనిచెప్పి. ఎందుకంటే మనం ఈ socialistic pattern పద్ధతిలో ముందుకు పోవాలని చెప్పుకుంటున్నాము కాబట్టి లాభాలు వచ్చేవి మాత్రం తప్పకుండా public sector లో ఉండాలని, వీలైనంతవరకు public sector లో రాలేదని చెప్పి చాల నిరూపణ చేశారు. కాబట్టి private వాళ్ళకు ఇవ్వాలని నా విన్నపం. దానిలోకూడ చాలమంది పారిశ్రామికులు నేను వినడం ఏమిటంటే ఆంధ్రదేశంలో వారికి తగునటువంటి సహకారం ఇవ్వడంలేదని చెప్పి వారు ఏమైతే దరఖాస్తులు పెట్టుకుంటే వారి కాగితాలు — ఇతర రాష్ట్రములలో నుంచి కూడా ఎవరైనా పోతే ఈ పారిశ్రామికులు మాకు గౌరవం ఇస్తున్నారు. మన ఈ ప్రభుత్వం మాత్రం గౌరవం ఇవ్వడం లేదు. ఉద్యోగస్తులు మమ్ములను చాల అనాదరణగా చూస్తున్నారని ఫిర్యాదులు ఉన్నాయి. అవన్నీ కూడ మంత్రిగారు విచారించి పెట్టుబడి పెట్టేవారు ముందుకు వస్తూఉంటే వారికి వెంటనే ఇంకా ప్రోత్సాహం ఇచ్చేబదులు వారిని నిరుత్సాహ పరచడం అంత బాగుండదని నేను భావిస్తున్నాను. అందులో ముఖ్యంగా అధ్యక్షా, మేము మొదటిమంచి కోరుతున్నాము. పరిశ్రమలు అన్నీ హైదరాబాదు చుట్టూ దాదాపు 20 మైళ్ళ వరకు అన్నీ పెద్దపెద్ద పరిశ్రమలు ఏవో కడుతూ ఉన్నారు, చాల సంతోషమే. అయితే ఈ వికేంద్రీకరణ విధానంలో పూర్వం గాంధీగారు చెప్పినట్లు ఆ పల్లెలుకూడ కొన్ని ఉన్నాయి. ఎందుకంటె ఇప్పుడు నా ప్రాంతంలో అక్కడ తగినటువంటి ముడి సరుకు దొరుకుతుంది. అక్కడకూడా కొన్ని పరిశ్రమలు స్థాపిస్తే బాగుంటుందని చెప్పి మేము మొదటినుంచికూడ విన్నవించుకుంటున్నాము. అయితే మంత్రిగారు ఒకటి చెప్పినారు. మరిఎవరైనా పెట్టుబడి పెడితే మేము దానికి తైసెన్సులు ఇస్తామని చెప్పి. ఈ పెద్ద పరిశ్రమలు పెట్టేదానికి, అక్కడ ముడిసరుకులు అంతా ఉన్నాయి. ఈ పెద్ద పరిశ్రమలను పెట్టుబడి పెట్టేదానికి అక్కడ స్తోమత ఉండే ... ... అంత పెట్టుబడిదారులు గాని ... వారికి మేము విన్నవించుకొంటున్నాము ... ఈనాడు 5 ... కార్పొరేషను అన్నీ ఉన్నాయి. ఆ కార్పొరేషన్ క్రింద ... తీసుకొని

ఇప్పుడు ఆ ప్రాంతాలలో కూడ ఒక పెద్ద ప్రాజక్టు పెడితే ఈ పనులు లేనటువంటి వారికి పనులు ఇప్పించినట్లు అందులో ముఖ్యంగా క్షామంతో బాధపడేవారికి కొంచం సహాయం చేసినట్లుగా ఉంటుందని నేను ప్రార్థిస్తున్నాను. ముఖ్యంగా ఇంతకుముందు మా తాలూకాలో అనుకుంటూ లిథోఫోన్ అని ఏదో ఒకటి పెడతామని చెప్పి పోయిన బడ్జెటులో ఉన్నది. ఇప్పుడు చూస్తే అటువంటిది ఈ బడ్జెటులో ఏమీ లేదు. అలిథోఫోన్ ఇండస్ట్రీ ఏమైనదో నాకు అర్థంకావడంలేదు. అది మళ్ళీ పునః ప్రారంభం ఏమైనా అక్కడ పెడితే కొంతమందికి సదుపాయం చేసినట్లుగా ఉంటుందేమో నని నేను ప్రార్థిస్తున్నాను. ముఖ్యంగా ఈ పరిశ్రమలు పెట్టేచోట అంతా అన్ని సౌకర్యాలు కూడ చేస్తూఉన్నారు. ముఖ్యంగా ఈ పరిశ్రమలు పెట్టేచోట్ల అన్ని సౌకర్యాలు చేస్తామని అంటున్నారు. ఈమధ్య నాకు తెలిసివచ్చింది. పాణ్యం సిమెంట్సులో అన్ని సదుపాయాలు, నీటి సదుపాయాలు, విద్యుచ్ఛక్తి సదుపాయాలు, చేకూర్చినామని చెప్పుతున్నారు: అయితే అది మంత్రిగారికి తెలుసునోలేదో, అక్కడ ఇదివరకు ఉన్నటువంటి ఉద్యోగస్తులకు. పెద్ద ఉద్యోగస్తులకు ఏమైనా ఉన్నదేమోగాని, చిన్న ఉద్యోగస్తులకు నీటి సరఫరా ఏమాత్రం లేదని చెప్పుతున్నారు. అక్కడ సరఫరా అయ్యేటటువంటి నీరుకూడా సరిగా లేక చాలా వ్యాధులుకూడా వ్యాపించినటువంటి వార్తలు కూడా ఉన్నాయి. ఇవన్నీకూడా విచారించి, అందరికి తగినన్ని ఇళ్ళు, నీటి సదుపాయాలని కూడా కలుగజేయాలని విన్నవించుకొంటున్నాను.

తరువాత సిమెంటు ఫ్యాక్టరీలో మనకు ఏదో 60 లక్షల టన్నులు కావలసి వస్తే, రెండు లక్షల టన్నుల వరకే కేంద్ర ప్రభుత్వము వారు అనుమతిని ఇచ్చారని ఉన్నది. మా ప్రాంతములో యెర్రగుంట్ల దగ్గర cement factory ఉన్నది. లైసెన్సు ఇచ్చినామని ఇక్కడ చెప్పారు. లైసెన్సు ఇవ్వడం అయింది, ప్రారంభిస్తామని చెప్పడం ఇప్పటికి దాదాపు 5,6 సంవత్సరాల నుంచి జరుగుతూ ఉంది. కాని ఇంతవరకు అది ప్రారంభం కాలేదు. అందులో ఇప్పుడు సిమెంటు కొరత ఉన్నది. Black market లో అమ్ముతున్నారు. అందులో రాయలసీమలో ఈ రాయి బాగా దొరుకుతూ ఉన్నది. కనుక ఇంకా కొంత సిమెంటు factories ఏర్పాటు చేసి licence ఇవ్వడమే కాకుండా త్వరలోనే వాటిని పూర్తి చేయాలని నేను మనవిచేస్తున్నాను.

తరువాత, చేనేత పరిశ్రమ, వ్యవసాయం తరువాత, మన ఆంధ్ర రాష్ట్రములో ముఖ్యమైన దన్నారు. ఈ చేనేత గురించి చాలా ఘోరమైన ఉదంతాలు ఉన్నాయి. దీనికి rebate 40 లక్షలు ఇస్తామని చెప్పుతూ ఉన్నారు. కాని ఈ 40 లక్షల మొత్తము పల్లెలకు, జిల్లాలకు పోతూ ఉన్నదా? ఇది ఎవరికైనా nature weavery కు పోతున్నదా లేకపోతే, ఏదో ఇన్ని వస్త్రాలు మేము నేసినాము. ఇన్ని కొన్నాము అని లెక్కలలోనె ఉన్నదా! అంతేకాకుండా వేరే, వాళ్ళకు సహాయం చేసే దానికి ఇళ్లు కట్టించో లేక ఉచితంగా నూలు supply చేసో, అటువంటివి ఏర్పాటు

చేస్తే బాగుంటుంది. ఈ డబ్బు వృథా కాకుండా చూడాలని విన్నవించుకొంటున్నాను. తరువాత గ్రామీణ పరిశ్రమలు చూస్తే, ఈ 16 ఏళ్ళ క్రితం ప్రభుత్వంలో ఇంతకు ముందు పల్లెటూళ్ళలో రైతుకు కావలసినటువంటి ఇరుసు, బండి కమ్ములు గాని, పారలుగాని, వాటికి అక్కడ కమ్మరి, కుమ్మరి ఉండేవాళ్లు. మనవారు వచ్చిన తరువాత, వారికి ఉన్నటువంటి ఈ మాన్యాలన్నీ పోయినాయి. మాన్యాలకేమో పన్నులు ఎక్కించిరి. పన్నులు ఎక్కించిన తరువాత, ఇవి శూన్యం అయిపోయినాయి కాబట్టి అక్కడ ఉన్నటువంటి కమ్మరి, కుమ్మరికి ఎలాంటి రక్షణ లేకుండా పోతున్నది. సరె, అవిపోయినాయి. వారు గ్రామాలలో ఉన్నారా అంటె, ఈరోజు అక్కడ కూడా చదువుకొన్నవాళ్ళు ఎక్కువ అయిపోయి, ఈ పనులు చేసేవాళ్లు లేకుండా పోయినారు. ఇప్పుడు industrial training నేర్చుకుంటున్నారు గాని ఈ రోజు గ్రామాలలో రైతుకు కావలసినటువంటి అధికాహారోత్పత్తికి సదుపాయాలుగా ఉండే టటువంటి పనులు చేసేటటువంటి వాళ్ళు అక్కడకూడా తక్కువై పోతూ ఉన్నారు. అటువంటప్పుడు నేను చెప్పేది, గ్రామాలలో ఈ పనులు చేసేటటువంటి వాళ్ళు లేకుండా పోతున్నారు. సరే, B. A. చదివి ఒక training అయి వచ్చినా వాళ్ళు ఏమి చేసే స్థితిలో లేరు. అటువంటప్పుడు, నేను కోరేది, ఒక ఫిర్కాకు గాని, ఒక తాలూకాకు గాని ఈ వస్తువులు, పనిముట్లు ఉండేటటువంటి ఒక డిపోను ఏర్పాటు చేసి, అక్కడ పోతూనే రైతుకు కావలసింది దొరుకుతుంది అనేవిధంగా ఇటువంటి ఏర్పాటు చేయాలని మంత్రిగారికి విన్నవించుకొంటున్నాను. ఇదేదో ఖాదీ బోర్డు చేస్తామని అంటున్నారు. నేను ఒకటి అనుకొంటున్నాను. నేను మా పులివెందల నుంచి ఒక దరఖాస్తు పంపించి ఒక D. O. letter కూడా వ్రాసి మూడు మాసా లయింది. ఇదివరకు దానికి ఏమీ బదులులేదు. ఒక ఖాదీ బోర్డు అతకెట్టకుండా, ఆ ఇచ్చే డబ్బు సమితులకే ఇస్తే, ఆ quota వాళ్ళు అక్కడనే ఏర్పాటు చేసుకొనే దానికి వీలుగా ఉంటుందేమో. ప్రధానంగా ఈ expenditure అంతా ఆ board కో దేనికో పెట్టే దానికంటె, అక్కడి వాళ్ళకు direct గా అందజేస్తే వాళ్ళే అదంతా ఏర్పాటు చేసుకొంటారు. ఆవిధంగా చేయవలసిందని, ప్రతి తాలూకాకు ఒక డిపో పెట్టి అన్నీకూడా అక్కడ సరఫరా అయేటట్లు ఏర్పాటు చేయవలెనని మంత్రిగారిని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలుపుకొంటూ విరమిస్తున్నాను.

శ్రీ ఎన్. సుబ్బారెడ్డి ; (బద్వేల్) : అధ్యక్షా, నేను ప్రతిరోజు మాట్లాడాలని కోరుతూనే ఉన్నప్పటికి, whip సెలవుఇవ్వలేదు. ఆఖరుకు ఈరోజు ఇచ్చిన 15 నిముషాలకు లేచి పోదామనగా, మూడు నిముషాలు time ఇస్తున్నారు. ఈ భారీ పరిశ్రమలను గురించి, బాగోగులను గురించి ఇతరులందరు తెలియ పరచినారు, అందులో విమర్శచేయడానికి నా కేమీలేదు. అందులో నాకు అనుభవములేదు.

చిన్న పరిశ్రమలు అంటె, ఏదో బియ్యము, ఇటుకలు, గానుగలు, వీటికి సంబంధించిన సొసైటీలు, ఇవి కాగితాలపైనే ఉంటున్నాయిగాని ప్రజలకు ఇవి తెలియడం లేదు. ఇవి ప్రజలలో రైతులలో తెలియజేసేటట్లు చేస్తే బాగుంటుందని విన్నవిస్తున్నాను. సరే ఇక పరిశ్రమలు వాస్తవంగా ఎక్కడ అవసరమో అక్కడపెట్టితే బాగుంటుంది. కడపజిల్లాలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు ఏమీలేవు. ఆజిల్లాలో అంతట చెరకు బాగా పండుతుంది. K. C. Canal కొనా మొదలు ప్రతిచోట కూడ చెరకు పండుతుంది. వ్యవసాయములో పండించే రైతులకు పూర్తిగా పంటపండితె, 12 అణాలు కూలికంటె ఎక్కువ గిట్టడంలేదు. కనుక కొంతభాగము పైనైన వారు వాణిజ్య పంటలేసుకొంటె బాగుంటుంది. పైఖర్చులకు దానికి వ్యవసాయఖర్చులకు, ఇతర ఖర్చులకు వినియోగించుకొనేదానికి రెండు విధాలుగా బాగుంటుంది. పారిశ్రామిక కూలీలకు పని కల్పించినట్లు, వ్యవసాయదార్లకు ఉత్పత్తి చేసినట్లు, అనేక విధములుగా చాలబాగుంటుంది. దాన్నిగురించి మా జిల్లాశాసనసభ్యులందరు ఇంకా జిల్లా పరిషత్తు, సమితి అధ్యక్షులతో సహా ఒక వినతి పత్రమును ముఖ్యమంత్రిగారికి, పరిశ్రమలమంత్రిగారికి, కేంద్రానికి పంపించి ఉన్నాము. అది దయచేసి కార్య రూపానికి తెచ్చేదానిని మంత్రిగారు ప్రయత్నంచేస్తారని ఆశిస్తున్నాను, తరువాత ముఖ్యంగా ఒకవిషయం ఉన్నది, మాజిల్లాలో సిద్దవటంఅనేది పూర్వం మహారాజులు పరిపాలించినటువంటి పట్టణం. అదిసరిగా 7 మైళ్ళ దూరముంది, సరే ఈనవీన పద్ధతులు వచ్చిన తరువాత, పల్లెలు పట్టణాలు ఈనవీన పద్ధతులలో అభివృద్ధి అయ్యే ఈకాలములో. ఆగ్రామంయొక్క అభివృద్ధి మాత్రం కొంత తగ్గిపోతున్నది అక్కడచరిత్ర కలిగినటువంటి బ్రహ్మాండమైనకోట గోడ ఉన్నది. నలుమూలల్లో కొండలుఉన్నాయి. పెన్నానది, చెయ్యేరు, ఒకటేచోట కలుస్తాయి. అక్కడ ఒక చిన్నకాగితం పరిశ్రమ నెలకొల్పడానికిచాలా అనుకూలమైన పరిస్థితులుకలిగిఉన్నవి. దీనికికావలసిన ముడిపదార్థాలు, బోధ, ఎదురు, నీళ్ళు మంచివిశాలమైన స్థలము ఉన్నది. అంతేకాకుండా అక్కడ 1500 కూలీలు, వారికి ఏమీ పని దొరకక, పస్తులు ఉంటూ తక్కువ కూలికి వచ్చేటటువంటి వారుకల పట్టణముఅది ఒక్కటే నేనుచూశాను. కాబట్టి అక్కడ కష్టంచేసే ప్రజలు దండిగా ఉన్నారు. అదికూడా దృష్టిలో పెట్టుకొనవలెనని నేను మనవిచేస్తూ ఈ విషయాలన్నీ మంత్రిగారు దృష్టిలో పెట్టుకొనవలెనని విన్నవిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : అధ్యక్షా, మొట్టమొదట్లో ఇదివరకు వచ్చిన statement లో కానివ్వండి, లేకపోతే policy విషయాలు గురించి కాని వివిధ మంత్రులు కొన్ని పుస్తకాలు మనకు ప్రసాదించారు అందులో ఉన్నవాటి కంటే కొత్త artistic గా ఉన్నటువంటిది ఈపుస్తకము. ఇటువంటి దాన్ని మిగతావాటికి

కూడా అన్వయింపజేస్తే చక్కగా ఉంటుందని ఒక సలహాచెప్పుతూ, దానికి మాత్రం ఆ press వారిని మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఇకకొంతమందికి తెలుసును. కొంతమందికి తెలియక పోవచ్చును. కాని పాతకాల ములో చలామందికి చదువురాదు గనుక కాశీపెట్టి అనికొందరు తీసుకువచ్చి చూపిస్తూ ఉండేవారు. ఆరోజులలో కల్లా దేశచరిత్ర అంటె నదులు చూచి తెలుసుకోవడం పట్టణాలను చూచి తెలుసుకోవడం ఉంటూ ఉండేది. అందుకోసం అందరికి తెలియ జేయటానికోసం, ఈకాశీపెట్టిచూడర బాబూ కాశీపట్నం చూడరబాబూ, కళింగపట్నం చూడరబాబు, అని అన్నిబొమ్మలు చూపిస్తూ ఉండేవారు.

అదే విధంగా ఇవాళ మన పరిశ్రమల మంత్రిగారు తమ పరిశ్రమల పెట్టెనుతెరచి మనముందుంచారు, ఇందులో

"ఫైనాన్సు కార్పొరేషన్ చూడరబాబూ"

"లెదరుబోర్డునూ చూడరబాబూ"

"పేపరుమిల్లును చూడరబాబూ"

అని ఒక్కొక్కటీ చూపిస్తూ మనముందు పెట్టారు.

ఇవిచూసిన తరువాత మనకు ఆనందమైనా కలగాలి; ప్రోత్సాహమైనా కలగాలి, ఆంధ్రప్రదేశ్ ఇంత అభివృద్ధి చెందుతోందనే సంతోషమైనా కలగాలి. కాని ఈచర్చలుచూస్తే ఆలక్షణాలేమీ కనబడుటలేదు. పెద్ద పెద్ద పరిశ్రమలు స్థాపించి లాభలు సంపాదించడానికి దీర్ఘకాలంపట్టవచ్చును. కాని చిన్నపరిశ్రమలు పెట్టి ప్రజల ఆర్థికాభివృద్ధికి తోడ్పడవచ్చునుగదా? కాని ఇవికూడ ప్రోత్సాహకరంగాలేక నిరాశా జనకరంగాఉన్నాయి. ఈగ్రంథం "mid-appraisal of the Plan" చూచినప్పుడు, స్వర్ణకారుల విషయం చూస్తే ఏమీ చేశారువారు? వారి తిండిగడవక వృత్తిలేక బాధ పడుతుంటే ఎంతమందికి దారిచూపించారు? ఇందులో ఆఖరుపేజీలోచూస్తే ఈరెండు జిల్లాల్లో ఉన్నవారికి 2.5 లక్షలు కేటాయించామని చెప్పారు. 5 జిల్లాలలో 5 స్కీమ్సు శాంక్షన్ అయినవని చెప్పారు. కాని అవి ఏ స్టేజిలో ఉన్నవీ, ఆచరణలో ఉన్నవా, లేవా, $2\frac{1}{2}$ లక్షలు ఖర్చుపెట్టారాలేదా, ఆ వివరాలేమీ ఈ పుస్తకంలో లేవు. ఇవాళ Cabinet decision, పేపర్చులో వచ్చింది. I.T.I. లో చేరేవారికి 5 % సీట్సు రిజర్వుచేస్తున్నామని, polytechnic లో 3 % out of 25 % reservation for the backward classes దీనిలోనుంచి రిజర్వు చేస్తున్నామని చెప్పారు. Individual loans రు. 500/-లు ఇచ్చేది 3000 లు ఇస్తామన్నారు. ఈ కన్సెషన్స్ ఆఖరిక్షణాలలో చేశారు. కాని ఇది ఇంప్లి మెంట్ చేసేటప్పటికి మూడవప్లాను పూర్తి అవుతుంది. కాగితాలమీద స్కీమ్సుమాత్రం paper works, tremendous గా ఉన్నది. ఆచరణలో ఏమీ కనబడుటలేదు. తోళ్ళ కార్మికుల సంగతివున్నది. అనేకసార్లు [illegible] 1 కోటి [illegible] వారి

అభివృద్ధికొరకు ఏర్పాటుచేశామన్నారు. వెంటనేఅది 50 లక్షలకు దించామన్నారు. కోటి రూపాయలు ఖర్చుపెట్టడం మనతరం కాదన్నారు. 1961-62 లో 7 వేలు 62-63 లో 1.37 లక్షలు, 62-63 లో 11.28 లక్షలు. 64-65 లో 13.06 లక్షలు కేటాయింపు చేస్తుంటే అమాయకులు సంతోషపడుతున్నారు. ఇందులో ఎంతఖర్చు అయినది? ఏప్లాను work చేశాము, ఎంత execute చేశాము? అదేం కనబడుతుంది. 1963-64 సం॥ లో individual loans క్రింద industrial Cooperatives కు 2.86 లక్షలు ఇచ్చారని కనబడుతుంది. మనప్లానులో 57 లక్షలు పైనఉన్నది. ఇంతవరకు కేటాయింపులు 25 లక్షలు కనబడుతుంది. ఈ ఖర్చుపెట్టిందిచూస్తే చాలతక్కువ. Financial target గాని physical target గాని చేరుకునే అవకాశం ఉన్నదా అంటే కనుపించదు. తోళ్ళపరిశ్రమకు సంబంధించి 30 లక్షలమంది జనాభా ఆంధ్రలో బ్రతుకుతున్నారు. ఈపరిశ్రమవల్ల కేంద్రానికికూడ ఉపయోగం ఉన్నది. Foreign exchange సంపాయించి పెట్టే పరిశ్రమఇది. మొత్తం 35 కోట్లు Foreign exchange వస్తుందని లెక్కవేశారు; దానిలో మనంకూడ భాగస్వాములము అవుతాము ఇండియా గవర్నమెంటుకు foreign exchange సంపాదించి పెట్టుటలో సహాయపడినవారం అవుతాము. ఇప్పుడు Ad hoc Leather Board ఉన్నదని తరువాత constituted Board వస్తుందని అన్నారు. 1963-64 లోఏమీకనుపించదు. కొన్ని టానరీస్ బాగుచేశామని, కొన్నిఅమలు చేస్తాము, ఆలోచనలో ఉన్నది, అవి తప్ప స్పష్టముగా తోళ్ళ కార్మికులకు ఇన్నివేలమందికీ ఈ పనిచేశాము అనేది ఏమికనబడదు. అక్షరాలలో paper work తప్ప ఇంకేమి కనబడుటలేదు. వేలాదిమంది బాధపడుతున్నారు. స్పష్టమైనప్లాను వేసిచేయాలి. లెదర్ బోర్డు చేస్తుందిఅంటే ప్రయోజనంలేదు. వారి భవిష్యత్తు అంధకారంగా కనబడుతుంది.

చేనేత కార్మికులగురించి అనేకసార్లు చర్చించాము. వ్యవసాయం అయిన తరువాత ప్రధానవృత్తి చేనేత, ఆంధ్రరాష్ట్రంలో. ఈచేనేత పరిశ్రామికులు 25, 30 లక్షలు ఉంటారన్నారు. మగ్గాలు 5 లక్షలఉంటాయి. వారిని ఏవిధంగా బాగుచేయాలి? సహాయంచేయాలి? సెంట్రల్ హాండ్‌లూమ్ బోర్డుఎంతఇస్తుంది! భారతప్రభుత్వం ఎంత ఇస్తుంది? ఇవన్ని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధిచేయువారికి ప్రధానంగా ఉన్నది నూలుసమస్య. నూలుదొరికితే వారిభుక్తి జరుగుతుంది. చేనేతకోఆపరేటివ్ సొసైటీస్‌లో చేరంతంటున్నారు. ఈ సొసైటీస్‌లో చేరినవారు $2\frac{1}{2}$ లక్షలుదాటి 3 లక్షలలోపు ఉంటారు. 1 లక్షమందికి పనిదొరుకుతుంది. మిగతావారు master weavers దగ్గర స్వంతంగా పని చేసుకోవాలి. సొసైటీలలో చేరిన వారు గాక 2 లక్షల మంది బయట ఉన్నారు. వారు నూలుకు ఇబ్బంది పడుతున్నారు. నూలు ధర బ్లాక్ మార్కెటు రేటు విపరీతంగా ఉన్నది. దానిని అరికట్టే

నాధుడు లేడు. 40 నెం. 60 నెం. నూలు కావాలంటే బ్లాక్ మార్కెటు రేటు రు. 6 నుంచి 25 దాకా ఇవ్వాలి. వారి ఆదాయం ఎంత ? చేనేత కార్మికునకు రు. 30 నుంచి 40 వరకు వస్తుందని చెప్పారు. ఈ ఆదాయంలో ఇంకా బ్లాక్ మార్కెటులో నూలు తెచ్చుకొని ఎలా బ్రతుకుతాడు ? ఈ బ్లాక్ మార్కెటు వ్యాపారం ఆపలేరా ? ఈ నూలుకు మద్రాసు మీద, ఇతరులమీద ఆధారపడవలసి వస్తోంది. ఇది తగ్గించాలని ఇప్పటికి సత్సంకల్పం కలిగింది. కో-ఆపరేటివ్ సెక్టరులో 3 మిల్లులు స్థాపించారు; 19 మిల్లులకు లైసెన్సులు ఇచ్చారు; అవి ఏ స్టేజిలో ఉన్నవో తెలియదు; ఆ మిల్లు త్వరలో కో-ఆపరేటివ్ సెక్టర్‌లో వస్తాయని చెప్పడం జరిగింది. నూలుకు మద్రాసు మీద ఆధారపడటం వారు సేల్సు టాక్సు పెంచడం, జరుగుతోంది. సెంట్రల్ బడ్జెటు ఒక ప్రమాదం తెచ్చింది. Nf 22 నెం. to 34 వరకు పన్నులు కొత్తగా ప్రవేశపెట్టారు. Fine, super fine హేండ్‌లూమ్ వారు ఉపయోగించే దానిమీద ఎక్కువ చేశారు. మిల్లులలో super fine లకు డ్యూటీ తగ్గించారు. Composite mills లో ఏ రకమైన నూలుకు పన్ను లేకుండ చేశారు. ఇది కేంద్రం చేసింది అనవచ్చును. మద్రాసు రాష్ట్రం చేనేత కార్మికులు ఆంధ్రలో ఉన్నవారు నూటికి 50 మంది ఇక్కడే ఉన్నారు. వీరి భవిష్యత్తు కోసం ఏమి చేశాము ? ఈ పన్ను విషయంలోనైనా జోక్యం చేసుకొనకపోతే వారు ఇబ్బంది పడతారు. టి. టి. కృష్ణమాచారిగారు చెబుతూ మిల్లువారు ఎక్కువ లాభాలు సంపాదిస్తున్నారు గనుక పన్ను ఎక్కువ వేస్తున్నా మన్నారు. ఇది ఎంత చక్కని వాదం ! ఆపన్ను దీనిలో చేర్చి బ్లాక్ మార్కెట్ ధర పెరిగితే ఈ చేనేత కార్మికుని గతి ఏమికావాలి ? ఈ పద్ధతి సూపర్ ఎకనమిస్టుకే అర్థం కావడం లేదు! ప్రభుత్వం అనేక సదుపాయాలు చేశామన్నారు. ఇళ్ళ విషయం చెప్పారు. 679 ఇళ్లు కట్టిస్తామన్నారు, ఇవాళ ఖర్చు పెట్టింది 15.98 లక్షలు, ఎన్ని ఇళ్ళకు ఖర్చుపెట్టినారో ఇందులో లేదు. 64-65లో 4.29 లక్షల రు. లు కేటాయించారు. ఆ డబ్బుతో ఎన్ని ఇండ్లు వస్తాయో ఎవరికి అర్థంకాదు. టార్గెట్స్ చేరే లక్ష్యం ఇందులో కనబడటంలేదు. ఎపెక్సు సొసైటీలకు షేర్ కేపిటల్‌లో పార్టిసిపేషన్ చేయటానికి సహాయం చేస్తామన్నారు. 3 సం. లలో 30వేల రు. ఖర్చుపెట్టి ధన్‌మాని ఆ స్కీముకాస్త ఆపుచేశారు. మేనేజ్‌మెంట్, ఎకౌంటెన్సి మొదలైనవాటిలో ట్రెయినింగ్ ఇప్పిస్తామని దానిక్రింద 19వేల రు. లు ఖర్చుపెట్టి అది కూడ ఆపుచేశారు. సాంకేతిక స్కీమును, రకరకాల మిషినరీ-మిల్లులలో రిఫారమ్సు తీసుకువస్తామని-దానికి 5.38 లక్షలు ఖర్చుపెట్టారు. ఆస్కీము కూడ ఎగిరిపోయింది. ఇట్లా ఒక్కొక్కస్కీము ఎగరగొడితే ఏమి ఫలితం కలుగుతుంది. ఇది ప్రజల డబ్బును దుర్వినియోగం చేయటంకాదా అని అడుగుతున్నాను. రిబేట్ ఇస్తున్నట్లు పుస్తకంలో వ్రాశారు. గత 20 నెలలో ఇవ్వవలసిన 60 లక్షల రు. రిబేట్ యూనిటీవరకు ఎందుకు ఇవ్వలేదని అడుగుతున్నాను.

ఇదివరకు రూపాయికి రెండు అణాలు రిబేట్ ఇచ్చేది. ఇప్పుడు 5న. పైసలకు తగ్గించారు. అక్కడ 60 లక్షల రు. రిబేట్ డబ్బు ప్రభుత్వం ఇవ్వకపోతే అచేనేత పారిశ్రామికుల షేర్ కేపిటల్ ఏమి కావాలి? ఆసంస్థ ఏమికావాలి? అది దివాళాతీయటానికి ప్రభుత్వమై ఖరి కారణం అవుతుంది. పైగా, రిబేట్ ఇస్తామని గొప్ప కబుర్లు ఎందుకు చెప్పాలి. ప్రభుత్వం ఆడబ్బు వెంటనే పేచేయాలి. సూలుమిల్స్ తీసుకు వస్తున్నారు. అది సంతోషించవలసిన విషయము. అయితే ఒకమిల్‌కు టెక్నికల్ పర్సొనల్ 500మంది కావలసివస్తుంది. 21మిల్స్ యీప్లానుకాలంలో కడతామన్నారు. అటువంటప్పుడు ఇందుకు 12వేల మంది స్కిల్డ్, అన్‌స్కిల్డ్ పర్సొనల్ కావలసి ఉంటుంది. దానికి ఏమైనాప్లాను ఉందా? లేక మద్రాసునుండి టెక్నిషియన్స్‌ను దిగుమతి చేస్తామా? It is a plan with no plan: It is a policy with no policy - అని చెప్పాను. అది అక్షరాలా కరెక్ట్ అవుతున్నది. 12వేల మంది టెక్నిషియన్స్ కావాలంటే, ప్రభుత్వం ఎంతమందిని తయారుచేస్తారు? అందుకు ఏ చర్యలు ఏ పథకము అమలుజరుపుతున్నారని చూసినపుడు అది ఒక అమావాస్య లాగా కనపడుతున్నది. సొసైటీలకు ఉన్న షేర్ కేపిటల్ బలపరుస్తున్నాము; అవి చక్కగా నడుస్తున్నవి అన్నారు. లాన్ పీరియడ్‌లో 20వేల సభ్యులయొక్క షేర్ కేపిటల్ బలపరుస్తామని చెప్పారు. కాని, యీ మూడు సంవత్సరాలలో 6,500 మంది షేర్ కేపిటల్ మాత్రమే బలపర్చారు. మూడవప్రణాళిక అంతానికి 12,500 మందిని కో-ఆపరేటివ్ ఫీల్డ్‌లోకి తెస్తామన్నారు. ఈమూడు సంవత్సరాలలో మిడ్ ఎప్రయిజల్‌లో సూచించిన ప్రకారం 2,500 మందిని, ఇప్పుడు ఇక్కడ ప్రసాదింపబడిన ఈ సుందరమైన గ్రంథంలో సూచించిన ప్రకారం 3,000 మందిని కో-ఆపరేటివ్ ఫీల్డ్‌లోకి తీసుకురావటం జరిగింది. తేడా 500 ఉన్నదనుకోండి. మన టార్గెట్ 17,500 అయితే మొదటి మూడు సంవత్సరాలలో కేవలం 3000 మందినే తీసుకురావటం జరిగింది. మిగతా 2సంవత్సరాలలో మిగిలినపని అంతా చేయగలమా? మూడవప్రణాళికలో మనం సాధించాలనుకొన్న లక్ష్యానికి దరిదాపులలో లేకుండా. ఒక అగమ్యగోచరమైన [illegible] పోతున్నట్లుగా ఉన్నది. ఇట్లాపోతే మనంఖర్చుపెట్టే డబ్బుకు సరైన ఫలితాలురావు. ప్రజలకు సరైన మేలు జరగదు. ప్రభుత్వం మరొకసారి యీ విషయాలన్నీ ఆలోచించి, పెద్దవారంతా కూర్చొని ఇక్కడ చేయబడిన సూచనలన్నీ సమసంలోకి తీసుకొని యీ విషయంలో తగుమార్పులు చేయాలని, యీ చిన్న చిన్న సెక్టార్‌లో ఉన్నవారికి సహాయం చేయటానికి ఇంకాదీక్షతో పూనుకోవాలని కోరుతూ, కొత్త ముఖ్యమంత్రిగారు దీనిమీద ఎక్కువ శ్రద్ధ యీ బడుగువారి ఎడల చూపిస్తారని, యీ [illegible] చేస్తారనే అభిప్రాయంతో . మీ వద్ద సెలవు తీసుకొంటున్నాను.

رجسٹری بھی نہیں ہوی۔ وہ دو لاکھ روپے اس طرح ضائع ہو گئے۔

عورتوں کیلئے وومن ویلفیر سنٹر وغیرہ قائم کئے گئے۔ یہ ایک عجیب غیر معمولی ادارہ ہے۔ میں سمجھتا ہوں کہ کسی طرف کی بھی رقم اس کو کافی نہیں ہوتی۔ حالانکہ بیروزگاری کے تعلق سے جو امداد دیجارہی ہے میں سمجھتا ہوں کہ اس ادارے کو دینے کی ضرورت نہیں ہے۔ کارپوریشن میں سوال آتا ہے تو ان کو ٹکس سے مستثنیٰ کرنے کیلئے آتا ہے۔ یہاں سوال آتا ہے تو ان کی امداد کے لئے آتا ہے۔ اگر اس طرح امداد دیجائیں گی تو حقیقت میں امداد بیروزگاروں کو نہیں پہونچ سکے گی۔ اس لئے خاص طور پر سٹی حیدرآباد کے تعلق سے امداد زیادہ سے زیادہ وسیع پیمانہ پر کیجائے اور ان رقومات کو خرچ کیا جائے جو حکومت اس رقم کو خرچ نہیں کر سکتی تو میں سمجھتا ہوں کہ اس کا وجود اور عدم وجود بیکار ہو کر رہ گیا ہے کہ دس لاکھ روپے آپ شہر حیدرآباد میں خرچ نہیں سکتے۔ اگر حکومت دو دو سو روپیے پانچ پانچ سو روپیے ان غریبوں میں تقسیم کر دیتی تو میں سمجھتا ہوں کہ ان کی زندگیوں میں کافی انقلاب آسکتا تھا۔ خاص طور پر شہر حیدرآباد میں اس بات کی ضرورت ہے کہ حلقہ واری طور پر رقم مختص کر کے خرچ کی جائے۔ بالخصوص پرانے شہر میں جو کہ بیروزگاروں کا شہر بنا ہوا ہے زیادہ سے زیادہ امداد دینے کی ضرورت ہے تا کہ وہاں کے بیروزگار زیادہ استفادہ کر سکیں۔ جو کچھ بھی امداد اب تک دیگئی اس سے کسی قسم کی بھی صنعتیں نہیں کھولی گئیں۔ جہاں جہاں بھی یہ امداد دیگئی اگر وہاں کا سروے کیا جائے تو معلوم ہوگا کہ نہ تو کارخانے کھولے گئے نہ بیروزگاری دور کیگئی۔ خود میرے حلقہ میں جہاں امداد دیگئی وہاں کوئی کارخانہ نہیں کھولا گیا۔ اسمبلی میں تو رپورٹ آتی ہے کہ فلاں جگہ کارخانہ کھولا گیا۔ فلاں مقام پر تربیتی مرکز کھولا گیا لیکن وہاں جا کر دیکھیں تو معلوم ہوگا کہ وہ کارخانہ برائے نام ایک خانگی مکان میں ایک بورڈ لگا ہوا رہتا ہے نہ تو وہاں پر مشنری رہتی ہے اور نہ کام کرنے والے نہ کوئی ٹریننگ سنٹر ہے اور نہ فیکٹری۔ جو رقم دیگئی وہ لوگ سب کی سب بیکار کر دیئے۔ آخر میں میں جناب والا کا شکریہ ادا کر کے اپنی تقریر ختم کرتا ہوں۔

ظاہر ہے کہ حیدرآباد میں جو کارخانے قائم ہو رہے ہیں ان میں حیدرآباد کے پورے مزدور کام کر سکتے ہیں۔ اگر اسطرح کی اسکیم سے ان کو ٹریننگ دلائی جائے لیکن ایسا نہیں کیا گیا اور ان کو اس طرح سے امداد دیجاتی ہے اور وہ بھی پوری طرح سے خرچ نہیں کیجاتی اور پوری طرح سے جس طرح سے امداد کی سکتے ہیں نہیں کیجاسکتی۔ اسطرح کیا گیا تو ظاہر ہے کہ بیروزگاری برابر قائم رہے گی اور حکومت کا پروپگنڈہ برابر قائم رہے گا کہ ہم اس طرح ہر سال ۱۱ لاکھ روپے بیروزگاری کے دور کرنے کیلئے خرچ کر رہے ہیں۔ حالانکہ اس سے ایک دو فیصد بھی فائدہ نہیں حاصل ہو رہا ہے بلکہ دیکھیں تو یہ امداد ایسے لوگوں کے ہاتھوں میں جا رہی ہے جس کا ناجائز طور پر استعمال ہو رہا ہے کیونکہ یہ امداد ایسے لوگوں کے ہاتھ میں پہنچ رہی ہے جو اس کے مستحق نہیں ہیں۔

(The bell was rung) (گھنٹی)

میں آپ سے چاہوں گا کہ تھوڑا وقت میرے لئے اضافہ کیا جائے کیونکہ شہر حیدرآباد کی بیروز[گاری] کے تعلق سے اور خاص طور پر پرانے شہر کے تعلق سے میں کہوں گا کہ وہ بیروزگاروں کا شہر بن گیا ہے۔ اگر مجھے اور وقت دیا جائے تو میں اس پر تفصیل سے روشنی ڈالوں گا۔ اور بتاؤں گا کہ کسطرح اس امداد کو خرچ کیا جانا چاہئے۔ دوسری طرف سوشلسٹک پیٹرن آف سوسائٹی کا، کانگریس خود نعرہ لگاتی ہے۔ بھونیشور کے اجلاس میں سوشلزم کی راہ ہموار ہوگئی۔ لیکن ایسا معلوم ہوتا ہے کہ یہ سوشلزم ذرا شرمیلے قسم کا سوشلیزم ہے اور جس وقت چاہے اسکی تعبیر اپنے وقت کے ساتھ کر لیجاتی ہے۔ سوشلیزم کی تعبیر ہوئی اور آندھرا ائیر لائن خانگی شعبہ کے حوالے ہوئی۔ پھر آج یہ دھواں دھار تقریریں ہو رہی ہیں۔ شہر میں سوشلیزم کو بچھایا جا رہا ہے۔ پھر [illegible] طرح کو خانگی شعبہ کے حوالے کیا جا رہا ہے۔ [illegible] قسم کا سوشلزم [illegible] ہے اور وقت پر کچھ کہہ دیا جاتا ہے۔ بہرحال اپنے [illegible] جس طرح چاہے [illegible] لئے۔ اسی طرح یہ [illegible] سوالی ہیں [illegible] اس پر دوبارہ غور کریں تو بہتر ہوگا۔ [illegible] زیادہ پسماندہ اقوام کے تعلق سے مختص کئے گئے ہیں ابھی تک [illegible]

جو جواب آیا ہے اس کو دیکھیں تو معلوم ہوگا کہ جو امداد وقف بورڈ کو دیگئی ہے اس سے صرف ساڑھے سات سو (۷۵۰) آدمیوں کو ٹریننگ دیجارہی ہے وہ بھی ایسے شعبوں میں ٹریننگ دیجارہی ہے کہ وہ ٹریننگ حاصل کرنیکے بعد بھی کہیں نوکری حاصل نہیں کرسکتے۔ ان کو نوکری نہیں مل سکتی۔ وقف بورڈ کو جو امداد دیجارہی ہے وہ وقف بورڈ خود چلانے کے بجائے دوسرے خانگی لوگوں کو امداد تقسیم کی ہے۔ وہاں پر بھی کارخانے کھولے جارہے ہیں۔ اگر ان سب امور کی تحقیقات کریں تو معلوم ہوگا کہ یہ امداد کسی طرح رائیگاں جاری ہے۔ دس لاکھ روپیے گورنمنٹ خرچ نہیں کرسکی رکشا والوں کی امداد کے طور پر سوسائٹیاں بناکر کیجاسکتی تھی۔ اور اس طرح یہ روپیہ خرچ کیا جاسکتا تھا اور اس طرح ان کے ذاتی رکھشا ہوسکتے تھے۔ یا یہہ کہ جو چھوٹا موٹا کام وہ کرتے ہیں ان کو دیں تو اس طرح ان کی زندگی میں تھوڑی سی تبدیلی پیدا ہوسکتی تھی لیکن افسوس کی بات ہے کہ تین برس سے دس لاکھ روپیوں کو پورا پورا خرچ نہیں کیا جاسکا شہر میں بیروزگاری پھیلی ہوئی ہے۔ اپنی تقریر میں منسٹر صاحب نے اسبات کا انکشاف کیا کہ حیدرآباد میں دو تین کارخانے قائم کئے جائیں گے۔ زیکوسلواکیہ اور رشیا کی امداد سے ہیوی الکٹریکل ورڈ یفنس الکٹرانکلس یہ ایسے کارخانے قائم ہو رہے ہیں۔ لیکن میں یہہ واضح کردینا چاہتا ہوں کہ ان کارخانوں میں حیدرآباد کا ایک بھی مزدور نہیں آسکے گا۔ کیونکہ ان میں ٹرینڈ مزدوروں کی ضرورت ہوگی۔ ظاہر ہے کہ ہمارے پاس ایسے ٹریننگ اسکولس اور مدارسے قائم نہیں ہیں جن میں ٹریننگ حاصل کرکے ایسے قابل لوگ نکل سکیں جو ان کارخانوں میں کام کریں۔ میں نے اس سے پہلے بارہا اس بات کی طرف توجہ دلائی ہے کہ اگر آپ یہہ دس لاکھ روپیے کی امداد جو عجیب طریقے سے خرچ کیجاتی ہے اس کو بند کردیں [illegible] ہے اور اس کی بجائے [illegible] جائے۔ ایسے جتنے بیروزگار نوجوان [illegible] دیا جائے۔ اور [illegible] امداد دیجائے تو

شری سلطان صلاح الدین اویسی (پتھر گٹی) مسٹر اسپیکر سر- آج جو ڈیمانڈ ہمارے سامنے ہے اسکے بارے میں مجھے خاص طور پر حیدرآباد سٹی کے تعلق سے کہنا ہے۔ افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ ہر سال ۱۰ لاکھ روپیہ بیروزگاری کو دور کرنے کے لئے رکھے جاتے ہیں۔ لیکن انتہائی افسوس کی بات ہے کہ آج تین برس سے وہ دس لاکھ روپے پورے کے پورے کسی وقت بھی خرچ نہیں کئے جا سکے۔ حکومت تین برس سے دس لاکھ روپے خرچ نہیں کر سکی ہے۔ جبکہ وہ جانتی ہے کہ شہر حیدرآباد میں لوگ لاکھوں کی تعداد میں بیروزگار ہو چکے ہیں۔ خود حیدرآباد سٹی میں پرسوں ہی رکشا والوں کے لائیسنس کی تعداد سے جو معلومات حاصل ہوئے وہ یہ ہیں کہ یہاں بیس ہزار آدمی صرف رکشا چلاتے ہیں۔ انتہائی افسوس ہوتا ہے کہ یہ دس لاکھ روپے ان بیروزگاروں پر خرچ نہیں کئے جا سکے اور جن لوگوں پر وہ خرچ کئے جاتے ہیں۔ ایسا معلوم ہوتا ہے کہ وہ کانگریس کا باقاعدہ پارٹی فنڈ بن گیا ہے۔ ان ہی لوگوں کو اس فنڈ سے امداد دی جاتی ہے جو ان کی پارٹی سے وابستہ ہیں۔ سلائی کی مشینیں لوگوں کو دیگئی ہیں۔ تو وہ بھی ایسے لوگوں کو دیگئی ہیں۔ اس کی تحقیقات کی جائے تو معلوم ہوگا کہ وہ ان ہی لوگوں کے گھروں میں ہیں جو عوام کا دکھ درد بیان کرتے ہوئے انکی نمائندگی کرتے ہوئے یہ کہتے ہیں کہ ان کو مشین دیجائے۔ دیکھیں تو معلوم ہوگا کہ خود ایسے ہی لوگوں کے گھروں میں وہ مشین خود ان کے کپڑے سلنے کیلئے موجود ہے۔ تحقیق کریں تو معلوم ہوگا کہ کتنے ایسے لوگ ہیں جنکو بیروزگاری کو دور کرنے کیلئے پیسے دیئے گئے۔ چنانچہ وقف بورڈ کو دو لاکھ روپیہ سے زائد دیئے گئے ہیں۔ پرسوں ۱۹ تاریخ کو ایک ان اسٹارڈ کوسچن کے سلسلہ میں

శ్రీ కె. రంగదాస్ : (కొల్లాపూర్) అధ్యక్షా, పరిశ్రమల శాఖ మంత్రి గారు పరిశ్రమలకు, పారిశ్రామికాభివృద్ధికి రు. 5,83,00,300 లు demand పెట్టినారు. దానిని బలపరుస్తూ కొన్ని సూచనలు మీద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. మన రాష్ట్రంలో పరిశ్రమలు చాల తక్కువ ఉన్న సంగతి మనం అందరము ఎరిగిన విషయమే. మనం ఎప్పుడు పోల్చుకున్నప్పటికి - మనకంటే తక్కువ పరిశ్రమలు ఉన్న ప్రాంతాలతో పోల్చుకుని వాటికంటె మనం చాల అభివృద్ధి పొందినాము అని అనుకుంటాము. మొత్తంపైన తృప్తిపడేదానికొరకు ఆ విధంగా అనుకోవచ్చు గాని అభివృద్ధి సాధించాలి అన్నప్పుడు మనకంటే అభివృద్ధి దశలో ఉన్న రాష్ట్రాలతో పోల్చుకొని వాటిని అధిగమించడానికి ప్రయత్నం చేయడంవల్ల రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు ఎక్కువ ఉపయుక్తంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. పెద్ద పరిశ్రమలు ఒకటి రెండు స్థాపింపబడుతూ ఉన్నాయి. అవికూడ ఎక్కువగా Central Government యొక్క దయాదాక్షిణ్యాల పైన ఆధారపడి ఉన్నవి. వాటికి తరచు ఏవో చిక్కులు వచ్చినా మన ప్రభుత్వం గట్టి శ్రద్ధ తీసుకొని ఆ చిక్కులను దూరం చేసి ముందడుగు వేయడానికి ప్రయత్నం చేస్తూ ఉన్నది. అయితే రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉండే మధ్య తరగతి, చిన్న తరగతి పరిశ్రమలకు ఎక్కువ పాటుపడాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాము. హైదరాబాద్ చుట్టుపట్ల పెద్ద పరిశ్రమలు స్థాపిస్తున్నారు. 20 జిల్లాలు ఉన్న మన రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడ పెద్ద పరిశ్రమలు గానీ మధ్య తరగతి పరిశ్రమలు గాని పెట్టినట్లులేదు. పూర్వంనుంచీ ఉంటున్న Sugar mills, paper mills తప్ప మిగతా పరిశ్రమలు ఏవీ యితర జిల్లాలలో పెడుతున్నట్లు లేదు. కనీసం మధ్యతరగతి పరిశ్రమలైనా జిల్లాలలో పెట్టడం మంచిది. Industrial Estates కొన్ని జిల్లాలలో స్థాపిస్తున్నారు. వాటి ద్వారా ప్రజలకు కొంత నిరుద్యోగం సమసిపోవడం వాస్తవమే. అయినా తగినంతగా అది బీద ప్రజలకు లాభసాటి కావని మనవి చేస్తున్నాను. గ్రామాలలో, తాలూకా స్థాయిలో చిన్న పరిశ్రమలు స్థాపించడం ద్వారా గ్రామ ప్రజలకు ఎక్కువ చేయూత యివ్వాలని కోరుతున్నాము. మనం వ్యవసాయికంగా చాల వృద్ధికి రావాలని కోరుతున్నాము. వ్యవసాయానికి కావలసిన సామాన్యపు వస్తువులు అంటే - యినుము, యినుముతో తయారు చేయబడిన వస్తువులు, వ్యవసాయానికి సంబంధించినవి మనకు అందుబాటులో లేకుండా పోతున్నాయి. చాల హెచ్చు ధర పెట్టి ఖరీదు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాస్థాయిలో జరిగే మేళాలో గానీ, అప్పుడప్పుడు exhibition లో గాని, బ్లాక్సు జిల్లా పరిషత్ వాళ్ళు, ఇనుప నాగళ్ళు, pow:r tillers యిటువంటివి చూపిస్తూ ఉంటారు. అవి చూపడం వరకే మన రాష్ట్ర ప్రభుత్వం తృప్తి పడేటట్లయితే మరి ఆర్థం తరువాత ప్రజలకు గాని రైతులకు కాని అందుబాటులోకి తెస్తారా అని భావింప

వలసి వస్తుంది. కనీసం చిన్నచిన్న యినుప నాగళ్లు అయినా మన రాష్ట్రంలో విరివిగా తయారు చేసి జిల్లా స్థాయిలో ఎక్కువగా రైతులకు అందుబాటులో యిచ్చే పరిస్థితికి మనం రాకపోతే ఎక్కడ నుంచియో దిగుమతి చేసుకోవడమో, ఏ ప్రైవేటు వ్యక్తో తయారుచేసి వాటిని మార్కెట్ లోకి తీసుకరావడమో. అవి వచ్చినప్పుడు మనం అభివృద్ధి పొందినాము, ప్రజలకు అందజేసినాము అనుకుంటే అదంత భావ్యమైన పనికాదు. కట్టె నాగళ్ళకన్న యినుప నాగళ్లు చాల ఉత్తమమైనవని మనం అనుకుంటున్నప్పుడు వాటినైనా, ప్రభుత్వం జిల్లా స్థాయిలో చిన్నచిన్న పరిశ్రమలు స్థాపించి వాటిద్వారా ప్రభుత్వమే తయారు చేయించి రైతులకు అందుబాటు చేయించడం భావ్యం అని నేను మనవి చేస్తున్నాను. రైతు బండి పట్టాలు కొనవలెనన్నా, కట్టులు కొనవలెనన్నా గవర్నమెంటు నిర్ణయించిన ధరకు మాత్రం లభించడంలేదు. బ్లాక్ మార్కెట్లో కొనాలి. City లో buildings కట్టాలంటే control rates మీద ఏవైనా దొరుకుతాయి. జిల్లా స్థాయిలో గాని తాలూకా స్థాయిలో గాని control rate కు దొరకడం కష్టం. control రాకముందు ఏ ధరలు ఉండెనో అవి control వచ్చిన తరువాత అధికం అయినాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. చక్కెర ధర control కాక ముందు తక్కువగా ఉండి control అయిన తరువాత ఎక్కువ అయి గ్రామాలకు అందుబాటులో లేకుండా పోయిందో, అదే రీతిగా ఈ రోజు యినుము పరిస్థితి కూడ ఉన్నది. సిమెంటు చూస్తామా, సామాన్య పౌరునికి అది బంగారం అయిపోయింది. సిమెంటు దొరకడం చాల కష్టం. జిల్లాలకు కోటాలు కేటాయిస్తారు. జిల్లా వాళ్లు తాలుకాకు కోటాలు యిస్తామని అంటున్నారు, కాని ఏ తాలూకాకు కూడ ముట్టని కోటా యిది. సిమెంటు అయితే contractors ద్వయా దాక్షిణ్యాల మూలంగా వాళ్లు ఏదైనా contract తీసికొని సిమెంటు యినుము తెప్పించుకున్నట్లు ఉంటే దానిలో కొంత వాటా రైతులకు, ప్రజలకు బ్లాక్ మార్కెట్లో విక్రయించడం జరుగుతోంది. ఆ రూపకంగా అందుబాటు అవుతోంది తప్ప వేరే రూపకంగా అందుబాటు కావడం లేదు. ఇవి యధార్థంగా జరుగుతున్నటువంటి విషయాలు. ఈ విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం అవసరం కాబట్టి జరుగు లోపాలను గురించి ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. గాని షికాయత్ రూపకంగా కాదు అని మనవి చేస్తున్నాను. ఇప్పుడు మన రాష్ట్రంలో Technical Colleges చాల తక్కువ ఏర్పడ్డాయి. దానిలో చదువుకొని ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు కూడ మనం రాష్ట్రంలో ఉద్యోగాలు కల్పించలేని దుస్థితిలో ఉన్నాము. L. M. E., L. E. pass అయినవాళ్ళు ఎవరైన ఉంటే ఒక సంవత్సరం జీతం లేకుండా ప్రైవేట్ కంపెనీలో పని చేసి certificate పొంది వచ్చిన తరువాత కూడ ఉద్యోగాలు దొరకడం లేదు. 100, 150 రూపాయలకు పొట్ట గడుపుకోవడానికి అస్తున్నాము. బీహార్ రాష్ట్రా

లకు వెళ్ళవలసిన పరిస్థితి వస్తున్నది. చాల తక్కువ Technical Colleges ఉండి, చాల తక్కువ మంది ఉత్తీర్ణులై వచ్చిన ఈ పరిస్థితిలోనే వాళ్ళకు ఉద్యోగాలు కల్పించ లేక పోతున్నాము అంటే - మన industrial development ఎంత ఉన్నదో దీని వల్ల మనకు బోధ పడుతున్నది. మన రాష్ట్రంలో యికమీదట నైనా industrial development ఎక్కువ చేస్తారని, అది ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చేస్తారని నేను విశ్వసిస్తున్నాను. నిజాం పంచదార ఫ్యాక్టరీలో 1960-61 లో 43.76 లక్షలు లాభం చూపించారు. 61-62 కు వచ్చేటప్పటికి 19.72 లక్షలు చూపించారు. అమ్మకం - 60-61లో 547.17 లక్షలు ఉంటే - 61-62లో 628.89 లక్షలు ఉన్నది. ఎక్కువ అమ్మకం అయినప్పుడు తక్కువ లాభం, తక్కువ అమ్మకం అయినప్పుడు ఎక్కువ లాభం. ఈ విధంగా ఎందుకు జరుగుతోందో అది ఒకసారి చూడాలి. అదే రకంగా కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ విషయం కూడా వుంది. 1960-61 లో 71.17 లక్షలు వుంటే అప్పుడు మనకు వచ్చిన లాభం రు. 42,713 రూపాయలు 61-62 లో 52,23 లక్షలు వుంటే దానిలో నష్టం 20 వేల 90 రూపాయలు మాత్రమే ఫెర్టిలైజర్స్ పై 1961-62 లో ప్రభుత్వం రేట్లు తగ్గించి సబ్సిడీ యిచ్చినట్లు మాత్రం నాకు జ్ఞాపకం లేదు. నిర్ణయించిన ధరకు విక్రయించి నప్పుడు లాభం కాస్తో కూస్తో వుండడానికి బదులు నష్టం వచ్చిందని అనుకోవడానికి గల కారణమేమిటో నాకు బోధపడడం లేదు.

ఇంక ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు గూర్చి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. రెండు కోట్ల పై చిల్లర దీనిలో చూపించారు. ఖాదీ యిండస్ట్రీస్ బోర్డు పేరుమీద ఎందుకింత అపకీర్తి పడవలసి వచ్చిందో కనీసం ఒక కమీషన్‌ను వేసి విచారించి ఆ లోపాలను సవరించడానికి ప్రభుత్వం పూనుకొంటుందని నేను ఆశిస్తున్నాను. అప్పుడే అటు ప్రభుత్వానికి, యిటు ప్రజల డబ్బుకు కాస్త విలువ యిచ్చినట్లు అవుతుందని మనవి చేస్తూ, యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. రామగోపాలరెడ్డి: అధ్యక్షా, గత రెండున్నర సంవత్సరాలుగా మన ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక వంతంచేయాలనే ప్రయత్నాలు కొన్ని జరుగుతున్నాయి. దానికి మంచి పునాది పడిందనికూడా చెప్పవచ్చు. ఆ పునాదిపై మరి భవన నిర్మాణం జరగ వలసి వున్నది. ఆ భవన నిర్మాణ సమయంలో మనం కొన్ని ముఖ్యమైన విషయాలు దృష్టిలో వుంచుకోనవలసి వుంటుంది. అయితే, మనవద్ద ప్రతిచోట ఒక అనుమానాస్పదమైన వాతావరణం వ్యాపిస్తున్నది. ఒక మంత్రిగారి [illegible] ప్రభుత్వమో వుండే ఒక పెద్ద ఉద్యోగి కాని, ఏ పారిశ్రామిక వేత్త అయినా [illegible]

వేత్త అయినా కలుసుకుంటే ప్రతివారూ అనుమానిస్తున్నారు. ఈ పరిస్థితి మన ప్రక్క రాష్ట్రం అయిన మద్రాసులో గాని, యితర చోట్ల ఎక్కడా లేదు. ఒక మనిషివద్ద 12½ రూపాయలు వున్నయని తెలిస్తే, తక్కిన 87½ రూపాయలు నేను యిస్తాను నీవు ఆ పరిశ్రమ ప్రారంభించు అని మంత్రి గాని, యితర పెద్ద ఉద్యోగులు గాని వెళ్లి ఆ మనిషి యింటి చుట్టూ తిరిగే పరిస్థితి యితర చోట్ల వున్నది. మన దురదృష్టమేమో గాని ఆ మనిషి ఎవరి వద్దకు వెళ్ళినా ప్రతివారూ అనుమానంగా చూస్తున్నారు. ఇటువంటి మనస్తత్వ ప్రభుత్వంలో లేకుండా పోవాలి. ఎవరయినా ముందుకు వచ్చినపుడు వారికి ప్రోత్సాహం ఇచ్చినప్పుడే మన దేశంలో పారిశ్రామికాభివృద్ధి జరుగుతుందని మీ ద్వారా మనవి జేస్తున్నాను. మన రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి వెనక పడడానికి మరో కారణం ఉన్నది. గత రెండు పంచవర్ష ప్రణాళికలలో మా కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక స్థాపనకు సంబంధించి 2,500 కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్‌లో ఖర్చుపెట్టవలసినది 40 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. మూడవ పంచవర్ష ప్రణాళిక వచ్చేటప్పటికి – హెవీ ఎలెక్ట్రికల్స్, సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీ, యింకా యితర చిన్నచిన్న ఫ్యాక్టరీలకు కలిపి 48.6 కోట్లు మాత్రమే ఖర్చు పెడుతున్నారు. ఈ విధంగా ఎంతో తక్కువ మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమ నిమిత్తం ఖర్చు చేయడం జరుగుతున్నది. మంత్రిగారు తమ పుస్తకంలో కొన్ని సూచనలు వ్రాశారు. మూడవ ప్రణాళిక పూర్తి అయ్యేలోపల తలసరి 385 ఆలిండియా యావరేజ్ అయితే ఆంధ్రప్రదేశ్ లో 322 మాత్రమే అవుతుంది. కనుక పరిశ్రమల విషయంలో మనం కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుక రావలసిన అవసరమున్నదని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో ఎక్కువ పరిశ్రమలు రావాలని మనమెందుకు కాంక్షిస్తున్నాం? మరేమీ లేదు, ఇక్కడ ఎక్కువ మందికి ఉద్యోగాలు దొరుకుతాయని, వేరే వుద్దేశమేమీ లేదు. అయితే ఆచరణలో జరుగుతున్నదేమిటి? హెవీ ఎలెక్ట్రికల్స్ ఫ్యాక్టరీ వున్నది. ఇక్కడ qualified hands వున్నప్పటికీ, యితర ప్రదేశాలలోని తక్కువ qualifications వున్న వారికి వుద్యోగాలు దొరుకుతున్నట్లుగా వింటున్నాము. నాకు ఒకటి, రెండు అనుభవాలు కూడా వున్నాయి. మంత్రిగారు ఆ లిస్టు తెప్పించి చూడడం మంచిది. ఈ విధంగా జరుగుతూ వుంటే, యింక మన రాష్ట్రంలో ఎన్ని విధములు వచ్చినా లాభం వుండదని మనవి జేస్తున్నాను. ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ ఆఫ్ సిమెంటు 12 లక్షల టన్నులకు పైచిల్లర వున్నదని చెబుతున్నారు. 'ఇన్‌స్టాల్డ్ కెపాసిటీలు యింత' అని సంతోషించవలసిన విషయం కాదు. ప్రొడక్షన్ ఎంత వున్నదో మంత్రిగారు ఈ పుస్తకంలో వ్రాస్తే బాగుండేది. ఆ విధంగా చేయాలి. బొగ్గు కొరతవల్ల కొన్ని ఫ్యాక్టరీలు ఆగిపోయాయని చెప్పారు. సింగరేణి కాలరీస్ ఇక్కడనే వున్నాయి. అయినా బొగ్గు

కొరతతో ఆగిపోయినాయని చెప్పడం చాలా విచారకరం. తగు కట్టుదిట్టాలు సరఫరా విషయంలో చేయమని కోరుతున్నాను.

షుగర్ ఫ్యాక్టరీలున్నాయి. రెండు, మూడు విషయాలు వీటికి సంబంధించి యీ సందర్భంలో నేను చెప్పదలచుకున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి అయ్యే షుగర్ కేన్ మహారాష్ట్రకేమీ తీసి పోదు. మహారాష్ట్రలో షుగర్ రికవరీ 13%, 14%-ఏ పరిస్థితిలోనూ 21.5% కంటే తగ్గడం లేదు. ఆంధ్రప్రదేశ్ లో షుగర్ రికవరీ 10.5% కంటే మించడంలేదు. ఇది చాలా పెద్ద లోపం. ఈ లోపం ఎక్కడ వున్నదో ఎంక్వయిరీ చేయించాలి. మనం ఈ విషయంలో మహారాష్ట్రకు ఏ విధంగానైనా తీసిపోమని మరొకసారి మనవి జేస్తున్నాను. ఒక చిన్న విషయం. నిజాం షుగర్ ఫ్యాక్టరీలో 1% ప్రొడక్షన్ పెరిగితే వెంటనే ఆరు లక్షల రూపాయిల లాభం పెరుగుతుంది. 10.5% నుండి 11% కు రికవరీ పెడితే 30 లక్షలు రూపాయలు లాభం అదనంగా వస్తుంది. కనుక, దీనిపై Experts Committee నొకదానిని నియమించి, యీ పరిస్థితిని బాగు చేసుకోవడం అవసరం. వచ్చే సంవత్సరంలో నైనా పరిస్థితి మెరుగయ్యేట్లు చూడాలి. ఫ్యాక్టరీల సంఖ్య యింత వున్నదని మురిసిపోవడం కాదు. ఎంత ప్రొడక్షన్ మనం చేస్తున్నాం, అనేది ముఖ్యం. అన్నీ మంత్రిగారు యిందులో వ్రాశారు. లోకల్‌గా కాటన్ గ్రో కావడంలేదు. అమెరికానుండి యింపోర్టు చేసుకుంటున్నాం అన్నారు. ఇది సంతోషించవలసిన విషయం కాదు, వ్యవసాయ శాఖా మంత్రిగారు శ్రద్ధ తీసుకొని చేయాలి. మన ఫ్యాక్టరీలకు ప్రత్తి మనం వుత్పత్తి చేసుకోలేకపోతే, యిన్ని అవకతవకలుండి యింకేమి చేయడమని అడుగుతున్నాను. అప్పుడే మన దేశానికి ప్రతిష్ఠ వస్తుంది. దాదాపు 10 కోట్ల రూపాయల ప్రత్తి import చేసుకుంటున్నాం. Foreign Exchange విషయం కూడా యిందులో వున్నది. మనకు మంచి అవకాశాలూ, వాతావరణం వున్నాయి. మంత్రిగారు తగుశ్రద్ధ వెంటనే తీసుకుని యీ లోపాన్ని పూర్తి చేయటానికి ప్రయత్నించాలి.

Hyderabad Construction Company వున్నది. అది పెద్దది. ఎన్నో పనులు చేసినటువంటిది. అది యీనాడు చాలా హీన పరిస్థితిలో వున్నది. దానిలో గవర్నమెంటువి 40% షేర్సు వున్నవి. అది యీనాడు లిక్విడేషన్‌కు వెళ్ళినట్లుగా వున్నది. నిత్యం కొన్ని వస్తువులను అమ్ముకుంటూ అందులోని వారు జీతాలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే దానిని తన చేతిలోకి తీసుకుని నడిపించాలి. లేకపోతే లిక్విడేషన్‌కు పంపించాలి. అలా చేయకపోతే ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడతాయి. అందులో 10,55 లక్షలు గవర్నమెంటు డబ్బు వున్నది. అలాగే

కె. సి. క్. ప్లాంటు ఉన్నది, అది సక్రమంగా నడవడం లేదని మంత్రిగారికి మనవి జేస్తున్నాను. ఆంధ్రలోను, మద్రాసులోను చేనేత పారిశ్రామికులు ఒకే దామాషాలో ఉన్నారు. కేంద్రం మూడో ప్రణాళికలో 8 కోట్ల రూపాయలు మద్రాసుకు, 5 కోట్ల రూపాయలు ఆంధ్రకు కేటాయించారు. మాకు అన్యాయం జరిగింది, వారికి మూడు కోట్ల రూపాయలు ఏవిధంగా ఎక్కువ యిచ్చారంటే మీకు కూడ 40 లక్షలు ఎక్కువ యిస్తాము అన్నారు. ఈ పరిస్థితి మంచిదికాదు. ఇదివరకు ఎన్నెన్నో లోటుపాట్లు జరిగాయి. 4 వ ప్లానులోనైనా వాటిని సరిదిద్దుకోవాలని కోరుతూ, యీ అవకాశ మిచ్చినందుకు అభినందిస్తున్నాను.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు : అధ్యక్షా, 8 మంది ప్రభుత్వ ఇండస్ట్రియల్ పాలసీమీద మాట్లాడారు. ఆ 8 మందిలో 6 మంది ఆజంజాహి మిల్సు విషయం ఎత్తుకున్నారు. నేను ఆజంజాహి మిల్సు విషయం చెప్పి ముగించదలచు కున్నాను. ఆ ఇండస్ట్రీ మన రాష్ట్రంలో ఏవిధంగా ఫ్లరిష్ అయిందీ, మన ప్రభుత్వం దానినంతం చేయాడానికి ఎట్లా పూనుకున్నదీ కేసు మీ ముందు పెట్టుతున్నాను. ఆ మిల్లు 1933 లో స్టార్ట్ అయింది. దాని షేరు కాపిటల్ 18 లక్షల రూపాయలు. 30 సంవత్సరాలలో అది 72 లక్షల రు. ల షేరు కాపిటల్ చేసుకుంది. ఈ అదనపు షేరు కాపిటల్ షేరుహోల్డర్సు పెట్టినది కాదు, దానిమీద వచ్చిన లాభంతో బోనసు షేర్సుగా యిచ్చి 72 లక్షల షేరు కాపిటల్ తయారు చేశారు. ఈ మిల్లు ప్రతి సంవత్సరం తక్కువలో తక్కువ 5 లక్షల రూపాయల లాభం యిస్తోంది. ఒక కోటి 50 లక్షల రూపాయలు షేరుహోల్డర్సుకు ఇంటరెస్ట్ యివ్వగా 2 కోట్ల 50 లక్షల రూపాయల లాభం తీసింది. మొన్న ఒక సుప్రీం కోర్టులో బోనస్ కేసులో పోట్లాడే అప్పుడు లెక్కలు తీయించి దాఖలు చేశాము. 72 లక్షల రు. లు షేరు కాపిటలు అయినా మార్కెటు వాల్యూ 3 కోట్లు అన్నమాట. భూమి ఖరీదు తీసుకుంటే 50 లక్షల రూపాయలు. అటువంటి మిల్లులో మన ప్రభుత్వం 36.6 పర్సంటు షేర్సు కలిగి వున్నది, విలువ 30 లక్షల రూపాయలు. మార్కెటు విలువ దాదాపు ఒక కోటి రూపాయలు వుంటుంది. అటువంటి షేర్లు ఈనాడు మన ప్రభుత్వం అమ్మజూపు తోంది. ఎందుకు ఈవిధంగా జరుగుతోంది? ప్రభుత్వం సోషలిస్ట్ పాట్రన్‌లో ప్రభుత్వం చేతిలో వున్న ఫ్యాక్టరీలను అమ్మడమా అనే ప్రశ్న వస్తోంది. ఎవరైనా డెమొక్రసీని, సోషలిజాన్ని సెబొటేజ్ చేస్తున్నారా అనే అనుమానం ప్రజలకు రాక తప్పదు. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ విషయంలో 8 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 8 ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ పెట్టాలని చేస్తున్నారు. 8 కోట్లు ఖర్చు చేస్తే ఎంప్లాయి మెంట్ పొటెన్షియల్ 2,400. 18 లక్షల రూపాయలతో స్టార్ట్ చేసిన ఫ్యాక్టరీలో 5 వేల మంది పని చేస్తున్నారు. అటువంటి మిల్లును ధనవంతులకు అమ్మి యీ

ప్రభుత్వం సోషలిస్టు పాత్రనులో నడవడం లేదనే అపకీర్తి తెచ్చుకోవడం కంటే ఎందుకు అమ్ముకోవలసి వస్తున్నదో ఆలోచన చేసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఆ మిల్లు మన ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తోంది. మానేజింగ్ డైరెక్టరు ప్రభుత్వ మనిషి. రన్నింగ్ కాపిటల్ ప్రభుత్వం సెక్యూరిటీ యివ్వడంవల్ల, కార్పొరేషన్స్ నుంచి గాని, బాంక్స్ నుంచిగాని కోటీ 40 వేల రూపాయలు తీసుకొని యీ మిల్లు చక్కగా నడుస్తోంది. ఇది చక్కగా నడుస్తున్నా, గత సంవత్సరం అమ్మజూపే టప్పటికి యీ సంవత్సరం 18 లక్షల రూపాయల నష్టం వచ్చిందని చూపించారు బాలన్స్ షీటులో. రాజమండ్రి పేపరుమిల్స్ వారి కంటె ఈ డైరెక్టరులు యింకా రెండాకులు ఎక్కువగా చదివినట్లు కనుపిస్తోంది. రాజమండ్రి పేపరు మిల్లు వారు ఒక సంవత్సరం 2 లక్షలు, యింకొక సంవత్సరం 6 లక్షలు నష్టం చూపిస్తే ఆజంజాహి మిల్స్ వారు ఎట్లాగూ అమ్ముతున్నారు కదా, మనమెందుకు కాజేయకూడదని. 18 లక్షల రు. ల నష్టం చూపించారు. ఉత్పత్తి 2 కోట్ల 50 లక్షలు అని వుంది. అదే లేబర్, అదే వేజెస్ - అంతా ఒకేవిధంగా వుండగా ఈ సంవత్సరం 18 లక్షల రు. ల నష్టం చూపిస్తున్నారు. ప్రభుత్వం అమ్మజూపుతోంది కాబట్టి యీ బాలన్స్ షీట్ ఇట్లా తయారు చేశారనిపిస్తోంది. సోషలిజం స్థాపించాలని చెబుతూ ఇండస్ట్రియల్ పాలసీలో యిటువంటి ఘోర పరిస్థితి వుంటే సోషలిజం స్థాపించాలనే - డెమొక్రసీ. యీ ప్రభుత్వం నిలబడడం కూడ కష్టం అవుతుంది. ప్రజలంతా కన్ను తెరవవలసి వస్తుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఈ పాలసీ మార్చుకోకపోతే మొదటి మిల్లు రాజమండ్రి, తరువాత ఆజంజాహి మిల్స్ - ఆతరువాత యిట్లాగే అన్ని మిల్లులు యివ్వడం అవుతుందేమో ! ఈ పుస్తకంలో యిచ్చిన వాటిలో యిక 4-5 మిగిలాయి, అవికూడ యిచ్చేస్తే ప్రభుత్వం చేతిలో ఒక industry కూడ వుండదు. అన్నీ ప్రయివేటు సంస్థలకిచ్చేసి చేతులు కాళీగా వుంచుకోవడం జరుగుతుంది. కాబట్టి ప్రిస్టేజి సమస్య తీసుకోకుండా మంచి డైరెక్టరులను వేసి మానేజిమెంటు మార్చి, కొత్త పంథాలలో నడిపితే యీ industry develop అవుతుందని మనవి చేస్తున్నాను. 50 లక్షల రూపాయలు అప్పు కావాలని వారు అప్లికేషను పెట్టుకున్నారు. అందులో 50 లక్షల రూపాయల మిషినరీ అమ్మితే 4 లక్షల రూపాయలు మాత్రం వస్తుందని అదే letter లో వ్రాశారు. అది పాత మెషీనరీ అని వారు చెబుతున్నారు. కాని దాని మీద 85 % production వున్నది. అది పాత మెషినరీ అవుతుందా ? ఇది ప్రభుత్వానికి ప్రజలకు ధోకా యిచ్చేది తప్ప మరొకటికాదు. ప్రతి సంవత్సరం ఆ machinery మీద 3 లక్షల రు. లు repairs కు ఖర్చు చేస్తారు. 10 లక్షల రు. లు spare parts కు ఖర్చు చేస్తారు. ఎప్పటికప్పుడు renovate చేస్తారు. ఇంత efficient గా నడుస్తున్నప్పటికీ యిది పాత మిల్లు, అమ్మాలి అని కాన్వాసింగ్ జరుగుతోంది. ఇది అమ్మితే

ప్రజలు, కార్మికులు, ప్రభుత్వం కూడ నష్టపడతాయి. ఇదెలా వుందంటే 10 శేర్ల పాలిచ్చే బర్రెను అమ్మకుని శేరు పాలిచ్చే బర్రెను కొనేటట్లు కనిపిస్తోంది కాని, అంతకంటే ఏమీలేదు. ఈ మిల్లు 30 సం॥ ల నుంచీ తెలంగాణాలో వున్నది. మొత్తం దక్షిణ రాష్ట్రంలోని textile mills లో యిది చాల పెద్దది. ఆంధ్ర ప్రదేశ్‌లో, మద్రాసులో కూడా యింతకంటె పెద్ద మిల్లు లేదు. దీనిని యితరులపాలు చేయకుండా సరైన management కు యిచ్చి, ఉద్ధరించి, సరిగా నడుపుకుంటే ప్రభుత్వం మంచి కీర్తిని సంపాదించుకుంటుంది. వరంగల్లులోని industrial estate ఏమాత్రం పని చేయడం లేదని మనవి చేస్తున్నాను. 30 units లో ఒక్క unit కూడ పని చేయదు. మంత్రిగారికి ప్రశ్న కూడ వేశారు. అవి సరిచేసేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను. Small Scale Industries programme క్రింద ఒక కార్పెట్ సొసైటీ వుంది. Carpets foreign exchange సంపాదిస్తాయి. ప్రభుత్వం కొన్ని లక్షలు ఖర్చు చేసింది. దాదాపు 250 మంది కార్మికు లున్నారు. అసిస్టెంటు డైరెక్టరు దానికి president గా వున్నారు. వారి ఆధ్వర్యంలో నడుస్తున్న యీ సొసైటీకి 2½ సం॥ ల నుంచీ election లేకుండా మూసివున్నది. లెక్కలు audit లేవు. ఎన్నోసార్లు Assistant Director కు చెప్పాము. ప్రభుత్వానికి letter వ్రాశాము. ఎవరూకూడ విచారణ చేయకుండా మొత్తం industry ని చెడగొట్టుతున్నారు. Foreign exchange కావాలంటాము. Machinery తెప్పించుకోవడానికి డబ్బు లేదంటాము. Foreign exchange తెచ్చే సంస్థను దెబ్బతీస్తే industry ని ఏ విధంగా అభివృద్ధి చేస్తామో అర్థంకావటంలేదు. కాబట్టి వెంటనే విచారణచేసి ఆ సొసైటీ నడిచేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker : The House is adjourned till 8-30 A. M. on Monday.

The House then adjourned till Half past Eight of the Clock on Monday, the 23rd March, 1964.